05-03Pg1exHMNWJQEV.qxd:05-03Pg1exHMNWJQEV.qxd 1/1/02 7:26 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
5-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 32 పేజీలు: 16 వెల: 6.50

వంతారా వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో జంతువుల మధ్య ప్రధాని మోడీ

వన్యప్రాణుల మధ్య ప్రధాని 'షికారు'

పులి పిల్లలకు పాలు పట్టించి.. వానరాలను అక్కున చేర్చుకుని!

అహ్మదాబాద్, మార్చి 4: గిరి అభయారణ్యంలో సఫారీ నిర్వహించిన ప్రధానిమోడీ తన గుజరాత్ పర్యటనలో మంగళవారం గాయపడి ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రిలయన్స్ వంతారాను సందర్శించారు. ప్రధానిమోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఏర్పాటుచేసిన ఈ వంతారాలో అనేక జంతు సంరక్షణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొసళ్లు, సింహాలు, పులులు, ఏనుగులు, జీబ్రాలు, వివిధ జాతుల వానరాలను అక్కున చేర్చు కున్నారు. ఒక పులి, సింహం పిల్లల సంరక్షణ కేంద్రంలో వాటికి పాలు పట్టించారు. ఖడ్గమృగానికి కూడా పానీయాన్ని అందించారు. జామ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన వంతారాను రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబాని ప్రారంభించారు. ఈ వంతారాను సందర్శించాలన్న మోడీ అభిమతంతో అంబాని కుటుంబం మొత్తం ఎదురేగి మోడీకి >>2

మూడేళ్లలో భూముల రీసర్వే పూర్తి

శాసనసభలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

గత ప్రభుత్వంలో బొమ్మలు వేసుకోవాలనే పిచ్చితో తప్పుల తడకగా రీసర్వే

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: గత ప్రభుత్వంలో తప్పుల తడకగా సాగిన భూముల రీ సర్వేను సరిదిద్దుతున్నామని, తమ ప్రభుత్వం తిరిగి ప్రారంభించిన రీ సర్వేలో ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా చాలా పకడ్బందీగా కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎలాంటి హడావిడి లేకుండా భూయజమానులందర్నీ ఒప్పించి ప్రతిష్టాత్మకంగా రీ సర్వే ప్రాజెక్ట్‌ను మూడేళ్ల సమయంలో పూర్తి చేస్తామని చెప్పారు. జనవరి 20వ తేదీన తమ ప్రభుత్వం భూముల రీ సర్వేను తిరిగి ప్రారంభించిందని, అయితే ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్‌గా ఎన్నుకొని రీ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి, ప్రతి బ్లాక్‌కు అధికారులను కేటాయించి రోజుకు 20 ఎకరాల మేరకే రీసర్వే చేయిస్తున్నామని చెప్పారు. రీ సర్వే చేసే ముందు ఆ భూమికి సరిహద్దులో ఉన్న భూ యజమానులందరికీ నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే రీసర్వే చేస్తున్నారని చెప్పారు. ఒక బ్లాక్‌లో ఉన్న భూ యజమానులందరికీ వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి అందరికీ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తున్నామని చెప్పారు.

శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో భాగంగా రీసర్వే అంశంపై టిడిపి సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కూన రవికుమార్, బోనెల విజయచంద్ర, రాజగోపాల్ అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ కాలంలో 6688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశారని, కానీ ఆ రీ సర్వే అంతా తప్పుల తడకగా మారిందన్నారు. రీ సర్వేకు సంబంధించి భూ యజమానులకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని, రీసర్వే పూర్తయిన తర్వాత భూ యాజమానులు అభ్యంతరాలు తెలిపేందుకు 60 రోజులగా ఉన్న గడువును 21 రోజులకు కుదించారన్నారు. నిబంధనల ప్రకారం కాకుండా సరిహద్దు రాళ్లపైన తమ బొమ్మలు వేసుకోవా >>2

మంగళవారం అసెంబ్లీలో ఆర్థిక కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర శాసన సభా స్పీకర్ అయ్యన్న పాత్రుడు

యేటా 60 రోజులు అసెంబ్లీ!

నెలలో కనీసం రెండుసార్లు ఆర్థిక కమిటీల సమావేశం జరగాలి: స్పీకర్ అయ్యన్న పాత్రుడు

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: శాసన సభా ఆర్థిక కమిటీలు నెలలో కనీసం రెండు సార్లు సమావేశం కావాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. మంగళవారం రాష్ట్ర శాసన సభా భవనంలో శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ), శాసనసభ అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ) మరియు ప్రభుత్వ సంస్థల కమిటీ (పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ)ల ప్రాథమిక సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేయడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైంది అన్నారు. కమిటీ మెంబర్లు చాలా చురుగ్గా ఉండాలని, తద్వారా అసెంబ్లీ ప్రొసీడింగ్స్ లో కానీ, అసెంబ్లీని నడిపించడం ఎంతో సులభమవుతుందన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో బడ్జెట్ సమావేశాలు 60 రోజులు పాటు జరిగేవని, అవి అర్ధరాత్రి 12 గంటల వరకు కూడా జరిగేవన్నారు. అలాంటివి నేడు 15 రోజులకు తగ్గిందన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన అన్నిరాష్ట్రాల స్పీకర్ల సమావేశంలో పాల్గొన్నప్పుడు ఏ రాష్ట్రమైనా సరే అసెంబ్లీ సమావేశాలను సంవత్సరానికి కనీసం 60 రోజులపాటు జరపాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు.

ఇందుకు అన్ని రాష్ట్రాల సభాపతులు ఆమోదం తెలిపారన్నారు. కాబట్టి ఈ కమిటీలు నెలలో కనీసం రెండు సార్లు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. ఏ ఉద్దేశంతో ఈ కమిటీలు ఏర్పాటు చేశారో ఆ లక్ష్యాల సాధనకు అనుగుణంగా సభ్యులందరూ సహకరించి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి పబ్లిక్ ఆడిట్ జనరల్ వారి సలహాలు, సూచనలను కమిటీ సభ్యులు తప్పక పరిగణలోకి తీసుకోవాలన్నారు. తాము కూడా ఈ కమిటీలకు సంపూర్ణ సహకారాలను అందిస్తామన్నారు.

డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు మాట్లాడుతూ ఈమూడు కమిటీలు ఎంతో ముఖ్యమైనవని, సంబంధించిన చైర్మన్లు, సభ్యులందరూ అర్థవంతంగా చర్చల్లో పాల్గొనాలని అన్నారు. అలాగే క్షేత్ర స్థాయి పర్యటనలు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కమిటీలు తరచూ సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కమిటీల సమావేశాలను మినీఅసెంబ్లీలుగా భావించి పాల్గొనాలన్నారు. ఈ సమావేశాలు శాసనసభ సమావేశాలు అంత ముఖ్యమైనవిగా భావించాలన్నారు. ఈ సమావేశాలను గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించి మంచి పేరును తీసుకురావా లన్నారు.పబ్లిక్ అకౌంట్స్ కమిటీ >>2

మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

'దిశ' స్థానంలో ఇక 'శక్తి'

- రాష్ట్ర హోం మంత్రి అనిత

విజయవాడ, మార్చి4, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించేందుకు దిశ యాప్ స్థానంలో కొత్తగా శక్తి యాప్ తీసుకొస్తున్నట్లు హోం మంత్రి అనిత ప్రకటించారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున దీనిని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపులు, దిశ చట్టంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పలు ఆరోపణలు చేశారు. దిశ యాప్‌ను కొనసాగించకపోవడం వల్ల స్త్రీలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఈ యాప్‌ను కొనసాగించాలని కోరారు. దీనిపై >>2

విద్యుత్ ఛార్జీలు పెరగవు..

గత ప్రభుత్వం ఐదేళ్లలో 9 సార్లు పెంచింది..

ఛార్జీల పెంపుపై మాట్లాడే అర్హత వారికి లేదు: మంత్రి గొట్టిపాటి

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలను ఇప్పటి వరకు పెంచలేదు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పెంపు ఉండబోదని శాసన మండలి సాక్షిగా ప్రకటించారు. శాసన మండలిలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు శివరామిరెడ్డి, అరుణ్ కుమార్, రవిబాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేసిన తీరును సభకు వివరించారు. తద్వారా వైఎస్సార్సీ నేతలు చేస్తున్న సత్యదూరమైన ఆరోపణలను తిప్పి కొట్టారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైఎస్సార్సీ పార్టీనాయకులకు కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని మండిపడ్డారు. వైఎస్సార్సీ ప్రభుత్వం చివరి రెండేళ్ల పాలనలో ప్రజలపై రూ.15,000 కోట్ల విద్యుత్ భారం మోపిందని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.8,113 కోట్లకుపైగా విద్యుత్ ఛార్జీలను పెంచి ఇఆర్సీకి పంపిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కూడా మరో రూ.11,000 కోట్లు పెంపుపై ఇఆర్సీకి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తి కావాల్సి ఉండగా, దానిని దాదాపు 20 నెలల కాలానికి సాగదీసిందని తెలిపారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ ప్రతిపాదనలతో పెరిగిన రూ.15,000 కోట్ల విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వంపై మోపేలా ప్రజలను మభ్య పెడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఛార్జీలు పెంచిన వాళ్లే రోడ్లెక్కి ధర్నాలు చేయడం, ప్రశ్నలు వేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

తెలుగు దేశం ప్రభుత్వంలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఎపి

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి పరంగా అనేక అవాంతరాలు ఎదుర్కొందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 2014 లో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. 2014-2019 మధ్య కాలంలో ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని వివరించారు. 2019 ఎన్నికల సమయానికి ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. టిడిపి హయాంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం అధికారం చేపట్టిన వైఎస్సార్సీ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. కృష్ణపట్నం రెండో ఫేజ్, ఇబ్రహీంపట్నం వీటీపీఎస్ ఐదో ఫేజ్ ప్లాంట్లను షట్ డౌన్ చేయించి ఉత్పత్తిని నిలిపి వేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థం ఉన్న పోలవరం ప్రాజెక్ట్ 2019 సమయానికి 70 శాతం పూర్తయినా... వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో మిగిలిన 30 శాతం పూర్తి చేయలేదని చెప్పారు. అంతే కాకుండా కొత్త పవర్ ప్లాంట్ల నిర్మాణాలు లేకుండా చేశారని ఆరోపించారు. పునరుత్పాదక విద్యుత్ రంగానికి సంబంధించి గత ప్రభుత్వం సోలార్, విండ్ ఉత్పత్తిని కూడా ఆపేశారన్నారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ ల పేరుతో సుమారు రూ.10,000 కోట్లతో విద్యుత్ కొనుగోళ్ల చేసి ఆ భారం ప్రజలపై వేశారని మంత్రి వెల్లడించారు. విద్యుత్ సంస్థల నిధుల్ని కూడా బేవరేజెస్ కార్పొరేషన్‌కు మళ్లించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఎద్దేవా చేశారు.జగన్ లేఖతో రాష్ట్రానికి అపార నష్టం....అడ్డగోలు విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ఖజానాపై భారం మోపడమే కాకుండా పిఎం కుసుమ్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌కు వద్దంటూ వైఎస్సార్సీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు అద్దం పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. పిపిఎలను రద్దు చేయడమే కాకుండా... ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని తెలిపారు. పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి తరిమేశారని వాపోయారు. అంతే కాకుండా విదేశీ ప్రతినిధులతో తిట్లు కూడా తిన్నారని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు.

మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల

రేషన్ కార్డు కాదు.. రైస్ కార్డు జారీ

-మంత్రి నాదెండ్ల

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: రేషన్ కార్డు బదులు రైస్ కార్డుగా జారీ చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శాసనసభకు వివరించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డును సర్టిఫికెట్ మాదిరిగా ప్రజలు భావిస్తున్నారని, అందుకే ఎపిలో ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను కేంద్రానికి తెలియచేశామని మనోహర్ స్పష్టం చేశారు. అర్హత ఆధారంగానే రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామని మంత్రి శాసనసభకు వివరించారు. శాసనసభలో తెల్ల రేషన్ కార్డులపై బిజెపి శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు, టిడిపి సభ్యుడు బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందించారు.

ఈ కెవైసి నిర్వహణ కారణంగా బియ్యం కార్డులకు సంబంధించిన సేవలు నిలిపివేశామని అన్నారు. రేషన్ కార్డుల ఈ కెవైసి వివరాల కోసమే ఆదాయపుపన్ను చెల్లిస్తున్న వారి వివరాలను కేంద్రానికి సమర్పించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1.94కోట్ల రేషన్‌కార్డులు ఉంటే >>2

ప్రభుత్వ ఉద్యోగాల అర్హత

42 యేళ్లకు పెంపు

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: ఎపిపిఎస్సీ సహా అన్ని నియామక ఏజెన్సీలు నిర్వహించే యూనిఫాం సర్వీసు ప్రత్యక్ష నియామకాలకు అర్హత వయస్సును 2 ఏళ్లకు సడలిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 సెప్టెంబర్ 30 తేదీ వరకూ ఈ సడలింపు వర్తిస్తుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. యూనిఫాం సర్వీసు కానీ ఇతర ప్రత్యక్ష నియామకాలకు అర్హత వయస్సును 34 నుంచి 42 ఏళ్లకు సడలిస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. ఎపిపిఎస్సీ సహా ఇతర నియామక ఏజెన్సీలు చేపట్టే ప్రత్యక్ష నియామకాలకు ఈ సడలింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ సడలింపు 2025 సెప్టెంబర్ 30 వరకూ వర్తించేలా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ అంశంపై గత కొన్నేళ్లుగా అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

కూటమి హవా

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి హవా కొనసాగింది. గత 8 నెలల చంద్రబాబు పాలనకు ఈ ఫలితాలు అద్దం పడుతోన్నాయి. అంతేకాదు.. గత అసెంబ్లీ ఎన్నికల వేళ నమోదైన ఓట్ల షేర్ కంటే.. ఈ ఎన్నికల ఫలితాల్లో వచ్చిన ఓట్ల షేర్ భారీగా పెరిగింది. టిడిపి అభ్యర్థులు పోటీ చేసిన రెండు స్థానాల్లో వారు తిరుగులేని మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 67 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో 8 నెలల పాలనను దీవించేలా తీర్పు వచ్చిందనే ఓ చర్చ సైతం సాగుతోంది. 2024లో జరిగిన ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేర్ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. నేడు అంతకు మించి అంటే.. 65 శాతంపైగా ఓట్ షేర్‌తో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం లభించింది. ఉమ్మడి కృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు1,45,057 ఓట్లు పోలవడం ద్వారా మొత్తం ఓట్లలో 67.51 శాతానికి పైగా సాధించారు. ఇంకా చెప్పాలంటే.. 82,320 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన ఘన విజయం సాధించారు. ఇక ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి కూటమి తరఫున బరిలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖర్ 1,24,702 ఓట్లు >>2

తప్పు చేసిన ఎవరినీ వదలం

రెడ్‌బుక్ తనపని తాను చేసుకుపోతోంది: విజయోత్సవ సభలో మంత్రి లోకేష్

మంగళవారం మంగళగిరిలో జరిగిన వియోత్సవ సభలో మంత్రి లోకేష్

మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: రెడ్ బుక్ దాని పని అది చేసుకుంటూ పోతోందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీల విజయోత్సవ సభ గుంటూరు జిల్లా మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సభకు సిఎం చంద్రబాబు, కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాతూ ఇచ్చిన మాట ప్రకారం తప్పు చేసిన ఎవ్వరినీ వదిలేది లేదని తేల్చిచెప్పారు. ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రతీ ఎన్నికలో విజయం కూటమిదేనని మంత్రి ఉద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో కనీవిని ఎరుగని సంక్షేమం అందించిన ఘనత మనదేనని వెల్లడించారు. ప్రజలు కొట్టిన దెబ్బకి పులివెందుల ఎమ్మెల్యే ఇంకా కోలుకోలేదని ఎద్దేవా చేశారు. ఒకరోజు ఎమ్మెల్యేగా జగన్ ముద్ర వేసుకున్నాడని అన్నారు.

ప్రజలు ఇవ్వని ప్రతిపక్షహోదా కోసం ఒకరోజు అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడిగి బెంగుళూరు వెళ్లిపోతాడని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో మనం ఎదుర్కొన్న పట్టభద్రుల ఎన్నికలు గేమ్ చేంజర్‌గా మారాయని మంత్రి లోకేశ్ అన్నారు. 2023 పట్టభద్రుల ఎన్నికల్లోనే వైఎస్సార్సీకి దిమ్మ తిరిగి సీన్ రివర్స్ అయిందని లోకేశ్ గుర్తు చేశారు. దేశానికి సంక్షేమం పరిచయం చేసింది ఎన్టీఆర్ అని కొనియడారు. పింఛన్ పెంచినా, అన్న క్యాంటీన్లు ప్రారంభించినా, తల్లికి వందనం ప్రారంభించినా, రైతులకు అన్నదాతా సుఖీభవ కింద నిధులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అన్నీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వెల్లడించారు. యువత గెలిపించిన గెలుపు ఇది అని స్పష్టం చేశారు. మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు.

5-3pg2exHMNWJQE.qxd:5-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1

మంగళవారం న్యూఢిల్లీలో పలువురు ఐఆర్ఎస్ ట్రైనీలు రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న దృశ్యం

ప్రధాని 'షికారు'

>> స్వాగతం పలికింది. వన్యప్రాణుల ఆసుపత్రి, జంతువులకోసం ఏర్పాటుచేసిన ఎమ్మారై, సిటిస్కాన్‌లు, ఐసియులు తదితరవాటితో ఉన్న పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ తదితర విభాగాలను కూడా పరిశీలించారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు జిరాఫీలకు ఆహారం అందించారు. మోడీ వంతారా పర్యటనలోని ఫోటోలు, విడియోలు తన సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. దేశ విదేశాల్లో గాయపడిన ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి చికిత్సచేసి సంరక్షించి పునావాసం కల్పించడం వంతారా లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి, గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో మూడువేల ఎకరాల్లో ఉంది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగులకోసం ప్రత్యేక దవాఖానా ఉంది. ఇది ప్రపంచంలోనే పెద్దది. సుమారు రెండువేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేలసంఖ్యలో ఉద్యోగులు కూడాపనిచేస్తున్నారు.

మంగళవారం న్యూఢిల్లీలోని డిఆర్‌డిఒ భవన్‌లో టెక్నాలజీ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

తొలి సెమీఫైనల్ భారత్‌దే!

కంగారూలపై టీమిండియా విజయం

దుబాయి, మార్చి 4: ఛాంపియన్స్‌ట్రోఫీ 2025లో టీమిండియా ఫైనల్‌కు చేరింది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన మొదటిసెమీఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ టార్గెట్‌ను టీమ్ ఇండియా 48.1 ఓవర్లలో నాలుగు వికెట్లు తేడాతో ఛేదించింది.దీనితో 2023 వన్డేప్రపంచకప్ ఫైనల్ ఓటమికి ఆసీస్‌పై భారత్ తనప్రతీకారం తీర్చుకున్నట్లయింది. విరాట్‌కోహ్లీ 98 బంతుల్లో ఐదుఫోర్లతో 84 రుగులుచేసి జట్టు విజయంలో కీలకంగాకొనసాగాడు. శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో మూడు ఫోర్లు 45 పరుగులుచేస్తే కెఎల్‌రాహుల్ 34 బంతుల్లో రెండుఫోర్లు రెండు సిక్స్‌లతో 42 పరుగులు, హార్థిక్ పాండ్య 24 బంతుల్లో ఫోర్, మూడు సిక్స్‌లతో 28 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 29 బంతుల్లో మూడుఫోర్లు ఒక సిక్స్‌తో 28 పరుగులుచేస్తే అక్షర్‌పటేల్ 30 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 30 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 27 పరుగులతో పర్వాలేదనిపించాడు. శుభ్‌మన్‌గిల్ 8 పరుగులకే వెనక్కితిరిగాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా రెండు, బెన్ డ్వార్షుయిస్,నాథన్ ఎల్లిస్, కూపర్ కనోలి ఒక్కో వికెటతీసారు. 9వ తేదీ ఫైనల్‌మ్యాచ్ దుబాయిలో జరుగుతుంది. బుధవారం దక్షిణాఫ్రికా,న్యూజిలాండ్‌మధ్య జరిగే సెమీఫైనల్2లో విజేతగా నిలిచినజట్టు తుదిపోరులో భారతతో తలపడుతుంది. కోహ్లీని ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇక ఆసీస్ బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 96 బంతుల్లో నాలుగుఫోర్లుఒక సిక్స్‌తో 73 పరుగులుచేసాడు. అలెక్స్ కేరీ 57 బంతుల్లో 8ఫోర్లు ఒకసిక్స్‌తో 61 పరుగులుచేసి అర్థసెంచరీలుచేసారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 33 బంతుల్లో ఐదుఫోర్లు, రెండుసిక్స్‌లతో 39, మార్నస్ లబుషేన్ 29, బెన్ డ్వార్షుయిస్ 19, జోష్ ఇంగ్లీస్ 11, నాథన్ ఎల్లిస్ 10, మ్యాక్స్‌వెల్ ఏడు పరుగులుచేసాడు. భారత బౌలర్లలో మహ్మద్‌షమీ మూడు, రవీంద్ర జడేజా రెండు వరుణ్‌చక్రవరినత రెండు, లక్షర్‌పటేల్ హార్దిక్ పాండ్య ఒక్కో వికెట్ తీసారు.

కూటమి హవా

>> పొందారు. అంటే మొత్తం ఓట్లలో 62.59 పైగా ఆయన సాధించారు. ఇంకా చెప్పాలంటే.. 77,4610 ఓట్లపైగా పోలై.. భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాల్లో 59.28 శాతం ఓట్ షేర్‌కాగా.. నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరింత పెరిగి 62.59 శాతం ఓట్ షేర్‌కు చేరింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణా గుంటూరు జిల్లాల్లో 58.19 శాతం ఓట్ షేర్ రాగా.. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అది భారీగా పెరిగి 67.51 శాతం ఓట్ షేర్‌కు చేరింది. గత ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సాధారణ ఎన్నికల్లో 58 శాతం ఓట్ షేర్ రాగా...నేడు 65 శాతం ఓట్ షేర్‌ను కూటమి సాధించింది. తాజా గెలుపుతో మొత్తం 5 పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో 5 గురూ కూటమి అభ్యర్థులే ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 3 పట్టభద్రుల స్థానాలు గెలిచిన కూటమి...నేడు మరో రెండు స్థానాలను గెలుచుకొని.. 5 స్థానాలకు చేరుకుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో వైకాంగ్రెస్‌పార్టీ మద్దతు ఇచ్చిన వారికి మూడవ స్థానం దక్కింది.

'దిశ' స్థానంలో ఇక 'శక్తి'

>> స్పందించిన హోం మంత్రి ధీటుగా సమాధానం ఇచ్చారు.మహిళల భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అనిత పేర్కొన్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంగీకరించారని తెలిపారు. గంజాయి నివారణకు ఈగల్ అనే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి అమల్లోకి తెచ్చామని చెప్పారు. దిశ యాప్ డౌన్‌లోడ్ కోసం గత ప్రభుత్వం టార్గెట్లు పెట్టి మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని అనిత ఆరోపించారు. ఈ క్రమంలోనే హోంమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ మండలిలో వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో శాసన మండలిలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఛైర్మన్ మోషేను రాజు సభను కాసేపు వాయిదా వేశారు. గత ప్రభుత్వం దిశ చట్టాన్ని తెచ్చినట్లు ప్రచారం చేసుకుందే తప్ప ఎక్కడా చట్టబద్ధత కల్పించలేదని హోం మంత్రి అనిత విమర్శించారు. ఈ చట్టం అనుగుణంగా ఎన్ని కేసులు పెట్టారో చర్చించేందుకు సిద్ధమన్నారు. దీన్ని గురించి గొప్పగా చెబుతోన్న వైఎస్సార్సీ సభ్యులు ఈ చట్టానికి చట్టబద్ధత కల్పించారో లేదో గుండెలపై చేయి వేసుకుని చెప్పాలని నిలదీశారు. దిశ యాప్ ద్వారా గత ప్రభుత్వం ఎంత మంది మహిళలను రక్షించారో వైఎస్సార్సీ సభ్యులే చూడాలన్నారు.

రేషన్ కార్డు కాదు.. రైస్ కార్డు జారీ

>> 4.26 కోట్ల మందికి ఇందులో లబ్ది కలుగుతోందని మంత్రి వివరించారు. సొంతవాహనం కాకుండా టాక్సీ కలిగిన వారికి కూడా రేషన్ కార్డు పొందేందుకు అర్హత ఉందని మంత్రి వెల్లడించారు. ఏదైనా కారణాల వలన రేషన్ కార్డులో సభ్యుల పేర్లు తొలగింపు విషయం ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ వారి అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎవరైనా రేషన్ కార్డులలో పేర్ల తొలగించాలి అనుకుంటే జాయింట్ కలెక్టర్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చని శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానంగా చెప్పారు.

తమిళనాడుతో పోలిస్తే ఎపి ఐఐసీ కేటాయిస్తున్న భూమి విలువలు తక్కువ

తమిళనాడుతో పోలిస్తే ఎపి ఐఐసి కేటాయిస్తున్న భూమి విలువలు ఎపిలో చాలా తక్కువ ఉన్నాయని పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ శాసనసభకు వివరించారు. వెయ్యి కోట్లకు పైబడిన పెట్టుబడులు ఉంటే అతి తక్కువ రేటుకే భూములు కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. కృష్ణా జిల్లా మల్లవెల్లిలోనూ అతి తక్కువ ధరకు మాత్రమే భూములు కేటాయిస్తున్నామని వెల్లడించారు. అయితే దీనిపై స్పందించిన సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలకు కేటాయిస్తున్న భూముల ధరలు చాలా తక్కువ ఉంటున్నాయని రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి ఓ పారిశ్రామిక వాడ పెట్టాలని నిర్ణయించిన తరుణంలో భూముల ధరల్ని మరోమారు సమీక్షించుకోవాల్సి ఉందని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

ప్రపంచ స్థాయి పెట్టుబడుల హబ్‌గా ఎపి

- మంత్రి జనార్దన్ రెడ్డి

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు హబ్‌గా తీర్చిదిద్దనున్నా మని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేసారు.వినూత్నమైన ఆలోచన విధానంతో, ప్రణాళికలతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతుందన్నారు.ఏ రంగంలోనైనా రాష్ట్రాన్ని అంతర్జాతీయ,జాతీయస్థాయిలో ఉన్నతంగా ఉంచాలన్నదే ప్రభుత్వం ఆలోచన విధానం అన్నారు. విజయవాడలోని నోవా టెల్ హోటల్ లో మారిటైం, లాజిస్టిక్స్ ఇన్ ప్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ పై ఆంధ్ర ప్రదేశ్ స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్ తో నిర్వహించిన సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగాల్లో రాష్ట్రం యొక్క సామర్థం మరింత మెరుగుపడేలా భాగస్వామ్య పక్షాలతో చర్చలు ఉపయోగ కరమన్నారు.పోర్టుల అభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం చాలా కీలకమైనది. 2030 నాటికి లాజిస్టిక్స్ వ్యయం జీడీపీలో సింగిల్ డిజిట్ కూ తీసుకురావాలనేది 2022 నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ లక్ష్యాల్లో ఒకటన్నారు.ఆ దృక్పథంతోనే అత్యంత వేగవంతంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.పోర్టులకు జాతీయ రహదారుల అనుసంధానంతో పాటు, విస్తృత స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కీలకమైనభాగస్వాముల సంప్రదింపుల సదస్సు ముగిసే సందర్భంగా మీ అందరితో మాట్లాడటం నాకు ఎంతో గౌరవం, ఆనందం కలిగిస్తోందన్నారు.. నేడు ఈ సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు, ఎంతో విలువైనవి... ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు హబ్‌గా మరియు మారిటైమ్ లాజిస్టిక్స్ రంగాల్లో రాష్ట్రం యొక్క నాయకత్వ స్థాయి పటిమ, సంకల్పానికి మరింత బలం చేకూర్చే విధంగా ఈ చర్చలు ఉన్నాయన్నారు..2022 లో మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్రమోదీగారికి జన్మదినం పురస్కరించుకుని 2022 సెప్టెంబర్ 17 నేషనల్ లాజిస్టిక్స్ పాలసీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2030 నాటికి లాజిస్టిక్స్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (లిశి)లో భారత్ టాప్ 25 లో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోంది.. ఇందుకనుగుణంగా తాజాగా ప్రపంచ బ్యాంకు లాజిస్టిక్స్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (లిశి) 2023 ప్రకారం భారత్ 38 వ స్థానానికి చేరుకోవడం సంతోషించదగ్గ అంశం.. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో పోర్టులు టర్న్ అరౌండ్ టైమ్ 0.9 రోజులుగా గుర్తించింది.. ఇది అభివృద్ధి చెందిన దేశాలు అమెరికా, ఆస్ట్రేలియా, బెల్జియం, జర్మనీ, సింగపూర్, రష్యా, న్యూజిలాండ్ వంటి దేశాలతో పోలిస్తే చాలా మెరుగ్గా ఉంది.పోర్టుల అభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం చాలా కీలకమైనది.. ఏదైనా ఒక ఉత్పత్తిని మన దేశం నుంచి దిగుమతి, ఎగుమతులు చేసుకోవడానికి ప్రస్తుతం దాదాపుగా 14 శాతం మేర జీడీపీలో లాజిస్టిక్స్ కే ఖర్చయ్యే పరిస్థితి ఉంది.. 2030 నాటికి దీనిని సింగిల్ డిజిట్ కూ తీసుకురావాలనేది 2022 లాజిస్టిక్స్ పాలసీ లక్ష్యాల్లో ఒకటి.. అంటే 6 - 8 శాతం కూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించాలనే ఆలోచనతో భారత్ పనిచేస్తోంది.ఇక మన రాష్ట్రం విషయానికి వస్తే... 1053 కి.మీ సుధీర్ఘ సముద్రతీరంతో కూడిన అపారమైన వనరులను వినియోగించుకునే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన మారిటైమ్ పాలసీ 2024-29ను కూడా ప్రకటించింది.. ఈ పాలసీ ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకంగా, ప్రపంచస్థాయి పోర్టులతో మరియు దృఢమైన మౌలిక సదుపాయాల కల్పనతో అద్వితీయ అభివృద్ధి దిశలో పయనించే విధంగా ఎంతోగానో తోడ్పాటునివ్వనుంది.

2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు వీలుగాఈ పాలసీ కార్యాచరణ రూపొందింది. ఈ పాలసీ ప్రకారం ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్ లో ఉండే విధంగా సామర్థం పెంచుకోనుంది. 2047 నాటికి దేశంలోని పోర్టుల్లో నిర్వహిస్తున్న మొత్తం కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది. నౌకల టర్న్ అరౌండ్ సమయాన్ని 15 గంటల కంటే తక్కువకు తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. పోర్టు సంబంధిత వ్యవహారాల్లో 5 వేల మంది నిపుణులను 2028 సంవత్సరం నాటికల్లా తయారు చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. రాష్ట్రంలో మారిటైమ్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయనుంది.

నేటి నుంచి రెండురోజుల పాటు సిఎం ఢిల్లీ పర్యటన

విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి: సిఎం చంద్రబాబు 5, 6 తేదీల్లో మరో సారి ఢిల్లీ వెళ్లనున్నారు. 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనమవు తారు. ఆ రోజు ఢిల్లీలో ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు చేరుకుంటారు. 6వ తారీఖున ఉదయం తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి వెళతారు. అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని 7వ తేదీన అమరావతికి చేరుకుంటారు.

యేటా 60 రోజులు అసెంబ్లీ!

>> ఛైర్మన్ బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఈ పదవి తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని, తనను ఛైర్మన్‌గా నియమించినందుకు సభాపతికి ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. పార్టీలకతీతంగా, పారదర్శకంగా, వివేకవంతంగా తమ కమిటీ పనిచేస్తుందన్నారు. ఎస్టిమేట్స్ కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావు మాట్లాడుతూ తనను ఛైర్మన్‌గా నియమించినందుకు శాసనసభాపతికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ తనకు అప్పగించిన కమిటీ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్ కూనా రవికుమార్ మాట్లాడుతూ ఈ కమిటీల ప్రారంభ సమావేశాన్ని ప్రారంభించాల్సిందిగా శాసనసభ స్పీకర్ను అభ్యర్థించినప్పుడు వారు అంగీకరించినందుకు, అలాగే ఈ కమిటీకి నన్ను అధ్యక్షునిగా నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎప్పటికప్పుడు కంట్రోల్ ఆడిటర్ జనరల్ వారు సూచనలు అనుసరించి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే సంస్థలు ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నాయ లేదా అనే అంశాలను పరిశీలిస్తామన్నారు. అకౌంటెంట్ జనరల్ వారు పంపే సమాచారాన్ని పరిశీలించి ఆడిట్ పేరాలలోని లోటు పాట్లపై తరచూ సమావేశాన్ని నిర్వహించి, సభ్యుల సహకారంతో అన్ని అంశాలను పూర్తి చేస్తామని తెలిపారు. అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్య దేవర, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ తల్లూరి భాస్కర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, శాసనసభ అంచనాల కమిటీ మరియు పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీల సభ్యులతో పాటు పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఎడిసి అధికారులతో వరల్డ్ బ్యాంకు బృందం భేటీ

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: అమరావతిలో ప్రపంచ బ్యాంకు రుణంతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలపై అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) అధికారులతో వరల్డ్ బ్యాంకు బృందం సమావేశమైంది. ఎడిసి సిఎండి డి. లక్ష్మీపార్థ సారథితో బ్యాంకు ప్రతినిధులు రుణం మంజూరు చేస్తున్న ప్రాజెక్టు నిర్మాణాలపై చర్చించారు. ముఖ్యంగా అమరావతి నగరానికి కావాల్సిన మంచినీటి సరఫరాపై చర్చ జరిగింది. మంచినీటి సరఫరా వ్యవస్థకు చేపడుతున్న ముఖ్యమైన మౌలిక సదుపాయాల రూపకల్పనపై అధికారుల నుంచి వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమరావతిలో నివసించే ప్రజలకు తాగునీటి లభ్యతకు గల అవకాశాలతో పాటు, నీటిని శుద్ధి చేసి పంపిణీ చేసే వ్యవస్థపై ఏడీసీ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు రూపొందించినట్టు సీఎండీ వారికి స్పష్టం చేశారు. రాజధాని నగరంలో ఐకానిక్ భవనాలు,ఇతరంశాలపై ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు.

గ్లోబల్ టూరిజం హబ్‌గా రాష్ట్రం

జర్మనీలో మంత్రి కందుల దుర్గేష్

ఐటిబి 2025 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం జర్మనీ రాజధాని బెర్లిన్ చేరుకున్న మంత్రి దుర్గేష్ కు ఎన్ఆర్ఐలు, జనసైనికులు, వీరమహిళలు ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం పలికారు. జర్మనీలోని బెర్లిన్ ఎక్స్ పో సెంటర్ సిటీలో 4 మార్చి నుండి 6 మార్చి వరకు జరుగనున్న ఐటీబీ బెర్లిన్2025 సదస్సు కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి దుర్గేష్ వెళ్లారు. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాటకు అక్కడి అధికార బృందం సాదర స్వాగతం పలికింది. అనంతరం బెర్లిన్ ఎక్స్‌పో సెంటర్ సిటీలో ఐటీబీ2025 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ జర్మనీలోని భారత రాయబారి హెచ్.ఈ అజిత్ గుప్తేతో కలిసి పాల్గొన్నారు. ఆ కార్యక్రమం తర్వాత బెర్లిన్ మేయర్ కయ్ వేగ్నర్ ని మంత్రి కందుల దుర్గేష్, ఏపీ టూరిజం ఎండీ ఆమ్రపాలి కాటా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు తామంతా తోడుంటామని అక్కడి బృందం చెప్పడం గర్వంగా ఉందన్నారు. ఏపీ అంతర్జాతీయ పర్యాటక క్షేత్రాలతో ఆహ్లాదకరమైన దిశలో ఉందన్నారు.

మూడేళ్లలో భూముల రీసర్వే పూర్తి

>> లనే పిచ్చితో హడావిడిగా రీ సర్వే చేశారన్నారు. పాస్ పుస్తకాలపైన తన బొమ్మలు వేసుకోవాలనే పిచ్చి తప్ప రీసర్వేను సక్రమంగా చేయాలనే ఆలోచన అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. దీంతో భూ విస్తీర్ణం, సరిహద్దు, పేర్లు దిద్దుబాటు, భూ వర్గీకరణ సమస్యలపైన భూ యజమానులు అసంతృప్తివ్యక్తం చేశారు.

వీటన్నింటినీ సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం రీసర్వే పూర్తయిన అన్ని గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించిందని చెప్పారు. వీటికి సంబంధించి దాదాపు 2,79,712 అర్జీలు రాగా 2,57,881 అర్జీలను పరిష్కరించామని, మిగిలిన 21,831 అర్జీలలను మార్చి 31లోగా పరిష్కరిస్తామని చెప్పారు. వచ్చిన అర్జీల్లో విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు సంబంధించి 99,216 అర్జీలు రాగా 89,473 అర్జీలను పరిష్కరించామని, జాయింట్ ఎల్పీఎమ్ (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సమస్యపై 64,441 అర్జీలు రాగా 57,527 అర్జీలను పరిష్కరించామని, పేర్లు మార్పు, వ్యక్తిగత వివ రాలు, భూమి వర్గీకరణ వంటి రెవెన్యూ అంశాలకు సంబంధించి 1,16,055 అర్జీలు రాగా 1,10,881 అర్జీలను పరిష్కరించామని తెలిపారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందని చెప్పారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు సబ్ డివిజన్ కోసం 71,337 దరఖాస్తులు రాగా 62,816 దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. 22 ఏ 1(సి)లో పెట్టిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉపసంఘం సిఫార్సులతో ఈ భూములపై తగిన నిర్ణయం త్వరలోనే తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

వారం - వర్జ్యం

తేది : 05-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల షష్ఠి మ.12.52
కృత్తిక రా.1.07
వర్జ్యం మ.1.52-3.22
దు.మ.12.04-12.51
శుభసమయం : ఉ.6.00-7.00, సా.4.30-5.30
రాహుకాలం - మ.12.00-1.30

వార్తాఫలం

మేషం : ఆర్థిక ఇబ్బందులు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఊహించని సంఘటనలు ఖరుగుతాయి.

వృషభం : అనుకోని ప్రయాణాలలో తొందరపాటు వచ్చు. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించు కొంటారు.

మిథునం: ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన నిదానంగా పూర్తి చేస్తారు దైవదర్శనాలు.

కర్కాటకం: బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

సింహం: దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. సేవ కార్యక్రమాలలో పాల్గుంటారు.

కన్య : సోదరుల నుండి ధన లాభం పొందుతారు. సంఘంలో గౌరవం పొందుతారు. తీర్థయాత్రలు.

తుల : దూరపు బంధువుల నుండి వచ్చిన వార్త చాలా సంతోషం కలుగుతుంది. వాహనసౌఖ్యం.

వృశ్చికం: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

ధనుస్సు: ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం, వృత్తి, వ్యాపారాలలో మార్పులు వుంటాయి.

మకరం: ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఇంటాబయటా అనుకూలం.

కుంభం: ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు. రుణాలు కొంత వరకు తీరుస్తారు.

మీనం : మీ కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు ఏర్పడిన సమీర్ధ వంతంగా పరిష్కరించుకుంటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

గోదావరిలో బోటు బోల్తా

పుష్కరఘాట్ వద్ద ఘటన, ఇద్దరి మృతదేహాలు లభ్యం

సురక్షితంగా బయటపడ్డ పది మంది

ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మార్చి 4 ప్రభాతవార్త: పుష్కర్ ఘాట్ వద్దనున్న హేవ్ లాక్ వంతెన వద్ద గోదావరిలో బోటు బోల్తా పడిన ఘటనలో ఇద్దరు మృతిచెందారు. ఈ ప్రమాదం నుంచి పది మంది సురక్షి తంగా బయటపడ్డారు. సోమవారం మధ్యాహ్నం గోదావరి మధ్యలో సేద తీరేందుకు 23 మంది పుష్కర ఘాట్ నుంచి బోట్లో బయలుదేరి బ్రిడ్జి లంకకు వెళ్లారు. తిరిగి రాత్రి ఏడు గంటల సమయంలో అక్కడి నుంచి 12 మందిని పుష్కరఘాటు తెచ్చి దించేశారు. మరలా బ్రిడ్జిలంక వెళ్లి మిగిలిన 11 మందిని బోట్పై తీసుకొస్తుండగా, హేవ్లాక్ వంతెన 8వ నంబర్ పిల్లర్ను బోటు ఢీకొంది. బోటు పాక్షి కంగా ధ్వంసమై, నీరు చేరడంతో నదిలో బోల్తాపడింది. మత్స్యకారులు బోటు నడిపే వ్యక్తితో పాటు, పది మందిని సురక్షి తంగా బయటకు తీసుకువచ్చారు. రాజమండ్రి సింహాచ

05-03Pg3exHMNWJQER.qxdo/p:05-03Pg3exHMNWJQER.qxd 1/1/02 6:28 AM Page 1

రంజాన్ మాసంలో ఉర్దూ పాఠశాలల పనివేళలు మార్పు

- మైనారిటీ మంత్రి ఫరూక్

- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు

విజయవాడ,మార్చి 4.ప్రభాతవార్తప్రతినిధి: రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పని వేళల మార్పు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు అమరావతిలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందు గానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గత నెలాఖరులోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 3 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉర్దూ విద్యాబోధన పాఠశాలల పని వేళలను మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠ శాలలు, ఉన్నత పాఠశాలలు,ఉర్దూ మీడియం సమాంతర విభాగం మరియు ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్ల మార్పు వర్తిస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మత పరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి ఒక గంట ముందుగా బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం మరియు ఉర్దూ పాఠ శాలల పని వేళల మార్పు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ముస్లిమ్ సమాజం మరియు తన తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

అమరావతి ఎలివేటెడ్ కారిడార్‌పై చంద్రబాబు దృష్టి

డిపిఆర్ సిద్ధం చేసేందుకు టెండర్లు పిలిచిన ఎడిసిఎల్

రాజంపేట అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త రాష్ట్ర రాజధాని అమరావతిలో ట్రాఫిక్ సమస్య భవిష్యత్తులో ఉండకుండా ముందు జాగ్రత్తగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎలివేటెడ్ కారిడార్ పై దృష్టి సారించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఔటర్ రింగ్ రోడ్డుకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో తాజాగా పనిలో పనిగా ఎలివేటెడ్ కారిడార్ కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 50 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ఏపీ సి ఆర్ డి ఏ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ డి సి ఎల్) టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. తాజాగా అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి నిర్ణయం తీసుకుని సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) రూపొందించేందుకు మంగళవారం టెండర్లు కూడా పిలిచింది. డిపిఆర్ టెండర్లు చివరి గడువు ఈనెల 26 గా పేర్కొన్నారు. ఇదే రోజున టెండర్లు ఓపెన్ చేయడంతో పాటు టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేస్తామని ఎడిసిఎల్ పేర్కొంది.

స్వచ్ఛాంధ్ర దిశగా ప్రభుత్వం ముందుకు

మంత్రి నారాయణ

2047 నాటికి జీరో వేస్ట్ వాతావరణంలో నివసించే లక్ష్యం

రాజస్థాన్‌లోని వేస్ట్‌మేనేజ్‌మెంట్ పద్ధతులను అక్కడి అధికారులు మంత్రి నారాయణకు వివరిస్తున్న దృశ్యం

విజయవాడ, మార్చి4, ప్రభాతవార్తప్రతినిధి: స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా ఏపీలో స్వచ్ఛతా కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళ్తున్నా మని పొంగూరు మంత్రి నారాయణ తెలిపారు. రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరుగుతున్న 12 వ ఆసియా పసిఫిక్ రీజినల్ త్రీ ఆర్ సర్కులర్ ఎకానమీ ఫోరం సదస్సులో మంత్రి నారాయణ పాల్గొన్నారు. సమీకృత వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సంస్కరణలపై మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సులో చర్చిస్తున్నారు...ఈ సదస్సుకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్,పలు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు...కేంద్ర మంత్రితో కలిసి వివిధ దేశాల పెవిలియన్ లను మంత్రి ఆనారాయణ పరిశీలించారు... ఆ తర్వాత వ్యర్థాల నిర్వ హణ, పర్యావరణ పరిరక్షణపైఏపీ విజన్ ను సదస్సులో వివరించారు మంత్రి... 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధించాలనేది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం అన్నారు మంత్రి... స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర టార్గెట్ గా ముందుకెళ్తున్నామన్నారు...సీఎం చంద్రబాబు విడుదల చేసిన 2047 విజన్ డాక్యుమెంట్ లో స్వచ్ఛాంధ్ర అనేది కీలక భూమిక పోషిస్తుం దన్నారు..పరిశుభ్రత, పర్యావరణ సమతుల్యత, సమగ్ర ఆర్థిక వ్యవస్థ స్వచ్ఛాంధ్ర లక్ష్యాలుగా పెట్టుకున్నామన్నారు.వేస్ట్ మేనేజ్ మెంట్, పొల్యూషన్ కంట్రోల్, వాతావరణ పరిస్థితులు సమతుల్యం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నా మన్నారు.. దీంట్లో భాగంగా వ్యర్థాల నిర్వహణ ద్వారా ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి,బయో సీఎన్జీ ప్లాంట్స్ ఏర్పాటు,ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ల ను నెలకొల్పుతున్నామన్నారు..2047 నాటికి జీరో వేస్ట్ క్లైమేట్ రెసిడెన్స్ సాధించేందుకు ఏపీ కట్టుబడి ఉందన్నారు మంత్రి నారాయణ. జాతీయ,అంతర్జాతీయ భాగస్వామ్యంతో వేస్ట్ వాల్యూ సొల్యూషన్స్,క్లైమేట్ అర్బన్ ప్లానింగ్ ద్వారా సమీకృత వృద్ధి సాధించేలా ముందు కెళ్తామన్నారు. అటు అమరావతి నిర్మాణంలో ఉత్తమ పద్ధతులతో ఆకట్టుకునేలా సర్కులర్ ఎకానమీ దిశగా సీఎం చంద్రబాబు ప్రయత్ని స్తున్నారని చెప్పారు.స్వచ్ఛాంధ్ర అనేది కేవలం పరిశుభ్రత మాత్రమే కాదని...భవిష్యత్తు తరాలకు నీరు,భూమిని పరిరక్షించాలనే ప్రతిజ్ఞ తో పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు... ఈ సదస్సులో వివిధ దేశాలలో వేస్ట్ మేనేజ్ మెంట్ కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి అధికారులు పరిశీలించారు..ఆ తర్వాత జైపూర్ సమీపంలోని సేవాపుర గ్రామంలోని లెగసీ వేస్ట్ రెమెడియేషన్ ప్లాంట్ ను మంత్రి బృందం పరిశీలించింది...ప్రస్తుతం ఏపీలో 55 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ ఉంది...దీన్ని వివిధ పద్ధతుల ద్వారా తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది...రాజస్థాన్ లో ఉపయోగిస్తున్న టెక్నాలజీని లెగసీ వేస్ట్ మేనేజ్ మెంట్ కోసం ఉపయోగించుకునేందుకు అక్కడి విధానాన్ని మంత్రి బృందం పరిశీలించింది. సదస్సులో వ్యర్థాల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణపై కేంద్రంతో కలిసి పనిచేసేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ తో మున్సిపల్ శాఖ,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు...

మంత్రి తో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్,మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,డైరెక్టర్ సంపత్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.

హంద్రీనీవా ద్వారా రాప్తాడులోని 38 చెరువులకు నీరందించాలి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరిటాల సునీత విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 4, ప్రభాతవార్త బ్యూరో రాప్తాడు నియోజకవర్గంలోని సాగు, త్రాగునీరు, రైతుల సమస్యల్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత మంగళవారం ముఖ్యమంత్రిని కలిశారు. నియోజకవర్గంలో ప్రధానంగా హంద్రీనీవా ద్వారా నీరందించే అంశం గురించి చర్చించారు. హంద్రీనీవా 2వదశలో కాల్వకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. లైనింగ్ పనులు చేస్తే రాప్తాడు నియోజకవర్గంలో 38చెరువులకు నీరందే అవకాశం లేదని, భూగర్భజలాలు తగ్గే ప్రమాదం ఉందని వివరించారు. కాలువ వెంబడి గల వివిధ చెరువులు, కుంటలకు హంద్రీనీవా నీరు అందేలా.. తూములను ఏర్పాటు చేయటం, కాలువ సమీపంలో వంకలపై గల చెక్ డ్యామ్ లకు నీరు అందించే విధంగా తూములు ఉండాలని, కాలువ ఉన్న ప్రాంతంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు కాలువను దాటే విధంగా వంతెనలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా రాప్తాడులో 70వేల ఎకరాలకు పైగా హంద్రీనీవా పరిధిలో ఆయకట్టు ఉందన్నారు. ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూటరి సిస్టమ్ లేనందున తాత్కాలికంగా హంద్రీ నీవా నీటిని కాలువ ద్వారా చెరువులకు సరఫరా

చేస్తున్నారు. ఆయకట్టును స్థిరీకరించి.. పంట కాలవల అభివృద్ధి చేస్తే భూగర్భ జలాలు సంవృద్ధిగా ఉంటాయన్నారు. దీని వలన పరోక్షంగా మరో 10వేల ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. కావున మా విన్నపాన్ని పరిగణలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. మరోవైపు జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇచ్చే అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

2018లో అప్పట్లో మీ మీద నమ్మకంతో భూములిచ్చిన రైతుల్లో చాలా మందికి ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. యూపీపీ కాలువకు సంబంధించి భూసేకరణకు మొత్తం రూ.50.00 కోట్లకు గాను రూ.4.86 కోట్లు గతంలో చెల్లించారన్నారు.

ఉద్యోగాల నోటిఫికేషన్లకు ముందే ఎస్సీ వర్గీకరణ చేయాలి

విజయవాడ మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి:ఎలాంటి వివాదాలు సమస్యలు లేకుండా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బాగాపొద్దు పోయిన తరువాత వారంతా సమావేశ మయ్యారు. ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల కంటే ముందే ఎస్సీ వర్గీకరణ చేసేలా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు.ముందు వర్గీకరణ పరిధిలో కీలకంగా ఎస్సీలు ఎవ్వరంతా అనే గణన అవసరమన్నారు.వర్గీకరణ డిమాండ్‌లను గుర్తించాలన్నారు. తెలంగాణలో జరిగిన ఎస్సీ వర్గీకరణపైనా చర్చించారు. తెదేపా ఎమ్మెల్యే రామాంజనేయులు, వర్ల కుమారరాజా, బండారు శ్రావణిశ్రీ ఎంఎస్ రాజుతో పాటు పలువురు మాదిగ సామాజికవర్గ ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

రైల్వే రిటైర్డ్ సిబ్బందికి కాంట్రాక్టు పద్ధతిలో పునర్నియామకాలకై ప్రతిపాదనలు

గుంతకల్లు రైల్వే,మార్చి 4.ప్రభాతవార్త రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన రిటైర్డ్ సిబ్బందిచే కాంట్రాక్టు పద్ధతిలో పునర్ నియామకాలు చేపట్టేందుకు సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. రైల్వే డివిజన్‌లోని మెడికల్,ఇంజనీరింగ్,డీజిల్ షెడ్‌లలో (గుంతకల్లు,గుత్తి),సి అండ్ డబ్ల్యూ, కమర్షియల్,విద్యుత్ రన్నింగ్,టిఆర్‌డి, జనరల్ సర్వీసులు,ఆపరేటింగ్ విభాగాలలో వేతన లెవెల్-1 నుంచి వేతన లెవెల్-07వరకు ప్రస్తుతం ఉన్న ఖాళీలను రిటైర్డ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో పునర్ నియామకాలు ద్వారా నియమించుకొని ఖాళీల సమస్యను కొంతవరకు నివారించనున్నారు.

తిరుమల సమాచారం

శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం ఉచితంగా స్థలాలు కేటాయించండి

- పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టిటిడి లేఖలు

తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి: హిందూ ధర్మాన్ని మరింతగా విశ్వవ్యాప్తిచేయడంలో భాగంగా దేశంలోని అన్నిరాష్ట్రాల రాజధానుల్లో దేవదేవుని ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు కోరారు. ఈ మేరకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన లేఖరాశారు. రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని దేశంలోని ప్రజలందరికీ చేరువచేయడంతోబాటు హిందూ సనాతన ధర్మాన్ని తెలియజేసేందుకు ఆలయాల నిర్మాణం అవసరం ఉందన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదని, దేవాలయాలు సమాజ అభివృద్ధికి దోహదపడుతాయని తెలిపారు. ప్రతిరాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని, దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా శ్రీవారి ఆలయాలు ఉండాలన్నారు. కోట్లాదిమంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారని, వాటిని విద్య, వైద్యం, సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చుచేస్తున్నామన్నారు.రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఉచితంగా స్థలం ఇస్తే శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని ఛైర్మన్ నాయుడు లేఖలో పేర్కొన్నారు.

అపహరణకు గురైన బాలిక క్షేమంగా తల్లివద్దకు

- నిందితురాలు ప్రైవేట్ ఉద్యోగిని

తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో ఆస్థానమండపం వద్ద పనిచేసే కార్మికురాలు కె.కరుణశ్రీ,కె.నరసింహులు కుమార్తె దీక్షిత(04)ఉన్నపళంగా సోమవారం సాయంత్రం అపహరణకు గురైంది. తల్లిదండ్రులు రాత్రి 7.30గంటల ప్రాంతంలో పాపను గమనించగా కనిపించకపోవడంతో హడావిడిగా ఆందోళనతో తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది అప్రమత్తమయ్యేలోపు ఆ మహిళ బాలికను తీసుకుని ఆర్టీసి బస్టాండు మీదుగా బస్సులో తిరుపతికి వెళ్ళినట్లు గుర్తించారు. సిసికెమెరా పుటేజీ సాయంతో బాలికను తీసుకెళ్ళిన మహిళ ఫోటోను కూడా పోలీసులు సామాజిక మాధ్యమాల్లో, టిటిడి వాట్సాప్‌గ్రూపుల్లో, పోలీసు వాట్సాప్‌గ్రూపుల్లో, మీడియా గ్రూపుల్లో ప్రసారం చేశారు. అప్పటికే సమాచారం అందుకున్న తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు,విజిలెన్స్ సిబ్బంది తిరుపతి పోలీసులను అప్రమత్తం చేశారు. బాలిక ఆ చూకీ కోసం పోలీసు బృందాలు నాలుగు విడిపోయి సిసికెమెరాల పుటేజీ ఆధారంగా గుర్తించారు. తిరుమలలో పారిశుధ్యవిభాగంలో శానిటరీ వర్కర్స్ సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ(50) విధులు ముగించుకుని బాలికను ఎత్తుకెళ్ళింది. సిసికెమెరా ఆధారంగా గుర్తించడంతోబాటు తోటి కార్మికుల సహాయంతో ఆమె సెల్‌ఫోన్‌నంబర్‌ను కనుగొన్నారు. ఆమె ఫోన్ కాల్స్ ట్రాక్‌లో ఆమె తిరుపతి బస్టాండుకు సమీపంలోని చిన్నకావువీధిలో నివాసముంటున్నట్లు రాత్రి 11గంటలకు కనుగొన్నారు. ఆమె వివరాలతో తిరుపతి పోలీసులు ఆమె ఇంటిని చుట్టుముట్టారు. అప్పటికే బాలికతో సహా ఉన్న వెంకటరమణమ్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలికను సురక్షితంగా రాత్రి 12గంటలకు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుమల,తిరుపతి పోలీసులు సకాలంలో స్పందించి టీమ్ వర్కుతో బాలిక ,నిందితురాలి కదలికలు కనిపెట్టడంతోబాటు కొన్నిగంటల వ్యవధిలోనే పట్టుకోవడంతో నెలకొన్న ఉత్కంఠ తెరపడింది. బాలికను తల్లిదండ్రులకు సురక్షితంగా చేర్చారు. మంగళవారం ఉదయం తిరుమల 1టౌన్ పోలీసుస్టేషన్‌లో తిరుపతి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, సిఐలు విజయకుమార్, రాముడు సిబ్బంది పనితీరును ఎస్పీ అభినందించారు. తిరుమలలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం సిసికెమెరాల నిఘా ఉండాలని ఆదేశించారు.

సమన్వయంతో విధులు, రోప్ పార్టీలతో భక్తులకు భద్రత

- తెప్పోత్సవాలపై తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తనిఖీలు

తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈనెల 9వతేదీ నుండి ఐదురోజులు జరిగే వార్షిక తెప్పోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. తెప్పోత్సవాలు జరిగే పుష్కరిణిలో ,చుట్టూ రోప్‌పార్టీలతో భద్రత చేపట్టాలని, భక్తులు తోపులాటకు అవకాశం లేకుండా వరుసక్రమంలో అనుమతించాలని సూచించారు. టిటిడి విజిలెన్స్, ఇంజనీరింగ్ విభాగంతో సమన్వయం చేసుకుని తిరుమల పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. తెప్పోత్సవాలకు ముందే మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని స్వామివారి పుష్కరిణిని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, సిఐలు విజయకుమార్,రాముడుతో కలసి తనిఖీ చేశారు. తెప్పోత్సవాల్లో స్వామివారి ఉత్సవర్లు ఊరేగింపు, తెప్పలకు భక్తులను అనుమతించే విషయం, తెప్ప ప్రదక్షణ సమయంలో భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి ముందుగానే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. సమన్వయంతో విధులు నిర్వహించి భక్తులకు ప్రశాంత సేవలందించాలన్నారు.

కాలినడకమార్గంలో మళ్లీ చిరుత

- గాలిగోపురం సమీపంలో మెట్లదారిలో హల్‌చల్

తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం సమీపంలోని మెట్లపై చిరుతపులి సంచరించడాన్ని స్థానిక దుకాణాదారులు కనుగొన్నారు. సోమవారం అర్ధరాత్రి దుకాణాలన్నీ కట్టేసిన తరువాత వ్యాపారులు సమీపంలోనే నిద్రించారు. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో ఓ చిరుత గాలిగోపురం అటవీప్రాంతం నుండి మెట్లమార్గంలో రావడాన్ని సిసికెమెరాల్లో గుర్తించారు. భక్తుల సంచారం లేని సమయంలో ఒక్కసారిగా చిరుతపులి సంచరించడంతో కలకలం రేపింది. అక్కడి దుకాణాల్లో సిసికెమెరాల్లో ఈ విషయం రికార్డుఅయ్యింది. నడకమార్గంలో పిల్లిని వెంబడిస్తూ చిరుత ఇలా వచ్చిందని దాన్ని పట్టుకుని అటవీప్రాంతంలోకి వెళ్ళినట్లు సిసికెమెరాల పుటేజీ ద్వారా కనుగొన్నారు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు, విజిలెన్స్ అధికారులకు తెలియజేయడంతో తెల్లవారు జామున 3గంటలకు భక్తులను అప్రమత్తం చేశారు.ఇప్పటికే నడకమార్గంలో చిరుతపులి సంచారంతో భక్తులు భయంతో నడకసా గిస్తున్నారు. 60మందివరకు భక్తులను గుంపుగా భద్రత సిబ్బంది నడుమ కొండకు అనుమతినిస్తున్నారు. ఇప్పటికే గతనెలలో చిరుతపులి నడకమార్గంలో సంచారంతో ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే 12ఏళ్ళలోపు పిల్లలను,వారి తల్లిదండ్రులతో అనుమతినిస్తున్న విషయం విదితమే. సాధారణ భక్తులను కూడా నడకదారిల్లో రాత్రి 9.30గంటల వరకు గుంపులుగా పంపుతున్నారు. రెండు వారాల క్రిందట కనిపించిన చిరుత మళ్ళీ మంగళవారం తెల్లవారుజామున మెట్లమార్గంలో రావడంతో అటు స్థానిక వ్యాపారులు భక్తులు హడలిపోతున్నారు. వేసవికి ముందే శేషాచలం అటవీప్రాంతంలో చిరుతల సంచారం మొదలైంది. ఎప్పుడో వస్తాయి పోతాయి అనుకుంటే అంతా పొరబడినట్లే. గత దశాబ్దకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో తరచూ చిరుతలు సంచరిస్తూ భక్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గత మూడునెలల క్రిందట చిరుతల సంచారంతోఏకంగా రాత్రి 9గంటల తరువాత

ఉదయం 6గంటల వరకు ఘాట్‌లో ద్విచక్రవాహనాల ప్రయాణాన్ని నిషేధించిన టిటిడి తాజాగా కాలినడకమార్గంలో చిరుతపులి సంచరించడంతో భక్తులు వణికిపోతున్నారు. చిరుత ఆనవాళ్ళను గుర్తించే పనిలో అటవీశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. అటవీప్రాంతాన్ని ఆనుకుని వున్న నడకమార్గాల్లో రక్షణగోడలచుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేస్తే ఇలాంటి ప్రమాదం ఉండదనేది భక్తుల అభిప్రాయం. తిరుమలకు కాలినడక మార్గాల్లో సాధారణ రోజుల్లో 20వేలమందివరకు ,వారాంతంలో 40వేలమంది వరకు భక్తులు వస్తుంటారు.

విశ్వవిద్యాలయ కులపతులను బెదిరించి రాజీనామా చేయించారు

విపక్ష నేత బొత్స సత్యనారాయణ

సచివాలయం,మార్చి 4,ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 17మంది ఉపకులపతులు రాజీనామాలు చేయడంపై మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం ప్రారంభమైన బడ్జెట్ చర్చ సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు.ప్రభుత్వంలోని కొందరు మంత్రులు టిడిపి నాయకులు ఉపకులపతులను బెదిరించి రాజీనామ చేయించినట్లు రాష్ట్ర ప్రజానీకంలో అనుమానాలు ఉన్నాయని తెలిపారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజీనామా అంశాలకు అధికార ప్రభుత్వానికి సంబంధం లేదని ఇది పూర్తిగా గవర్నర్ ఆధ్వర్యంలో నియమించబడతారని తెలిపారు.,దీనికి సంబంధించి పదిమంది కొన్ని కారణాలు చూపుతూ రాజీనామా లేఖలు రాసినట్లు మానవ వనరుల ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.అవసరమైతే ప్రివిలైజ్ కమిటీ వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సభ్యులకు తెలిపారు. వైకాపా సభ్యులు పని కట్టుకొని బెదిరించేదని ఆరోపణలు చేయడం సరికాదని ఇది సభా ఉల్లంఘన కింద వస్తుందని వివరణ ఇచ్చారు,ఈ విషయంపై మండల ఛైర్మన్ మోషన్‌రాజు మాట్లాడుతూ బడ్జెట్‌పై చర్చ అనంతరం ఈ విషయాలపై చర్చిద్దామని చర్చను కొనసాగించేలా సభ్యులు సహకరించాలని సూచించారు.గత ప్రభుత్వంలో అర్హతలు లేకుండా ఇషా ట్నురాజ్యంగా సొంత బంధువులను వ్యక్తులను ఉపకులపతులుగా నియమించాలని అందుకే కూటమి ప్రభుత్వం రాగానే వారే వ్యక్తిగతంగా వారి సమస్యలను వివరిస్తూ రాజీనామా లేఖలు రాసినట్లు మాత్రమే లోకేష్ సభ్యులకు తెలిపారు.

ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు, కైలాస నాధుడు,భోళాశంకరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి పల్లకి సేవతో ముగిసాయి.శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో అధికారుల పర్యవేక్షణలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై భక్తులు, స్థానికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అంతేకాక ఉత్సవాలు ప్రారంభానికి రెండు నెలలముందు ఇఒ బాధ్యతలు స్వీకరించారు. దాంతో నెల రోజుల నుంచి ఓ వైపు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మరో వైపు మంత్రులు, జిల్లా ఉన్నత అధికారులు నభూతో నభవిష్యత్తు ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటనలు చేశారు. బడ్జెట్‌ను పెంచు కుంటామని కాసులతో సంబంధం లేకుండా ఉత్సవాల్ని నిర్వహిస్తామని ప్రకటించటంతో భక్తులు ఎంతో సంబరపడ్డారు. అయితే ఆచరణలో అధికారుల మధ్య సమన్వయ లోపం శాపంగా మారింది. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన సుదర్శనం,సత్వర దర్శనం చేయిస్తామని ప్రకటించిన నాయకులు అధికారులు, సమన్వయంతో పని చేసి విజయం సాధించారు. చక్కటి ప్రణాళికలు రూపొం దించుకున్న అధికారులు, ఆచరణలో విజయం సాధించారు.సామాన్యుని ఉచిత దర్శనం లక్ష్యం విజయవంతం చేయగల్గినారు. మహాశివరాత్రి పర్వదినాన ఎవ్వరైనా సరే తమ ఇష్టదైవం ముల్లోకాల్ని మహేశ్వరుని సుదర్శనం చేసుకోవాలని భావిస్తారు. ఈ మేరకు విజయవంతం చేయగల్గినారు. రెండు వరుసల ఉచిత దర్శనం సత్ఫలితాలనిచ్చింది. పలుకుబడికి స్వస్తి చెప్పారు. సాధారణ భక్తునికి సైతం లింగోద్భవ అభిషేక దర్శనం సాధించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే 13రోజుల ఉత్సవాల్లో కేవలం ఒకే ఒక రోజు ఆలయంలో శివరాత్రి పర్వదినం వేకువ జామున లింగోద్భవ అభిషేకం.మిగిలిన కార్యక్రమాలన్ని ఉత్సవాలే. గ్రామోత్సవమే. అయితే ఆ ఒక్కరోజు ఉత్సవమే విమర్శలకు అవకాశం కల్పిస్తుంది.ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఈ విమర్శలకు స్వస్తి చెప్పారు. ఉచిత దర్శనంకు సంబంధించిన క్యూలైన్లు ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు, అలయాధికారి స్పష్టంగా భక్తులకు వివరించలేకపోయారు. ఇక వివిపిలకు మాత్రమ

05-03pg6exHMNWJQEP.qxd:05-03pg6exHMNWJQEP.qxd 1/1/02 6:53 AM Page 1

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల నిర్వహణ

రాష్ట్ర మహిళా విభాగం క్రీడా పోటీలు ప్రారంభించిన మంత్రి

ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం క్రీడపోటీలు ప్రారంభ సందర్భంగా బెలూన్స్ ఎగరేస్తున్న క్రీడ శాఖ మంత్రి

విజయ వాడ. మార్చి4, ప్రభా తవార్తప్రతినిధి: అంతర్జా తీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉద్యోగులతో నిర్వహించే ఆటల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలాపించారు. మహిళ మూర్తులు ఇటువంటి క్రీడలు ఏర్పాటు చేయడం ఆదర్శప్రాయంగా ఉందని, శారీరక దృఢత్వంతో మానసిక ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ ద్వారా క్రీడాకారులకు తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీజీవోస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిర్మల కుమారి, కన్వీనర్ మాధవి గారు, ఆల్ ఇండియా ఎన్ ఈసీ మెంబెర్ శాంతి శ్రీ, మహిళ ప్రతినిధులు శివ లీల, విజయశ్రీ, ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోన్2 అధ్యక్షుడు ఎం రాజబాబు, ఏపీ ఎన్జీజీవో నగర శాఖ అధ్యక్షులు సి వి.ఆర్ ప్రసాద్ ఉన్నారు. ఏపీ హంస (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోషియేషన్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో మహిళలకు సింగింగ్, వక్తృత్వం, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ శేషమ్మ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున విశిష్ట అతిథులచే బహుమతులు అందజేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా హంస అధ్యక్షుడు వినుకొల్లు రామకృష్ణ, ఉమ్మడి కృష్ణా జిల్లా హంస సహ ఉపాధ్యక్షులు కేబీసీ శేఖర్, ఆశాలత, సమత, వనిత ట్రెజరర్ సిద్ధంశెట్టి రమణ, విజయవాడ సిటీ అధ్యక్షులు శ్రీమతి జాలం సరోజినీ కార్యదర్శి బొమ్మగంటి రాంబాబు, భార్గవి ముఖ్య అతిథులుగా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ నాగ శేషమ్మ జిల్లా ట్రెజరర్ సిద్ధంశెట్టి రమణ, నర్సింగ్ సూపర్నెంట్ శ్రీమతి విజయలక్ష్మి, ఉమెన్స్ సెక్రటరీ వెంకటరమణ, పాల్గొన్నారు.

తప్పుడు కేసులతో అరాచకం

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇప్పుడు సెంటీమీటర్ చేస్తే వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే కిలోమీటరు చేస్తాం : మాజీ మంత్రి ఆర్‌కె రోజా

చిత్తూరు జైలులో వైకాపా నాయకులను పరామర్శించి వస్తున్న మాజీ మంత్రి ఆర్‌కె రోజా

చిత్తూరు, మార్చి 4 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి అరాచకం చేస్తోందని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ధ్వజమెత్తారు. నగరి నియోజకవర్గంలో ఐదు మంది వైకాపా నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసి చిత్తూరు జైలుకు తరలించడంతో మంగళవారం మాజీ మంత్రి ఆర్‌కె రోజా వారిని పరామర్శించడానికి వచ్చారు. ఈ సందర్భంగా జైలులో వైకాపా నాయకులు, కార్యకర్తలను పరామర్శించి వెలుపలికి వచ్చిన మాజీ మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అరాచకం సృష్టిస్తుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం పేరిట ఒక సెంటీమీటర్ చేస్తే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే దానిని ఒక కిలో మీటరు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రం గంజాయికి అడ్డాగా మారిందని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతుందని, ప్రతి గ్రామంలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తూ మద్యంను ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నానా చంద్రబాబునాయుడు నివాసం వుంటున్న గుంటూరు జిల్లాలో డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతుందన్నారు. తన నియోజకవర్గం పుత్తూరులో సైతం తెలుగు యువత నాయకులు డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారన్నారు. తన నియోజకవర్గం నగరిలో పాఠశాల విద్యార్థులు గంజాయిని సేవించి హెడ్మాస్టర్ కాలర్ పట్టుకున్న సంఘటన జరిగిందని ఆమె వివరించారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం గంజాయి సాగుకు అడ్డాగా మారిందన్నారు. రెడ్ బుక్ రాజ్యంగం అంటూ ప్రభుత్వం రాజ్యంగ విరుద్ధ పనులు చేసి వైకాపా నాయకులు, కార్యకర్తలను భయపెడుతుందని, దీనికి ఎవ్వరు వైకాపా నాయకులు భయపడరని ఆర్‌కె రోజా స్పష్టం చేశారు. వైకాపా నాయకులపై కేసులు పెట్టి బెయిల్ పొందేలోపు మరో కేసు నమోదు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అన్ని కేసులకు పిటీ వారెంటు ఇచ్చి ఒకే చోట విచారణ నిర్వహించాల్సి వుండగా అందుకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇటీవల అరెస్టు అయిన పోసాని మురళీకృష్ణపై సైతం ఇదే తరహా కేసులు నమోదు చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. పోసాని మురళీకృష్ణకు ఆరోగ్యం సరిగ్గా లేకపోయినప్పటికీ పోలీసులు ఆయనను టార్చర్ పెడుతున్నారని ధ్వజమెత్తారు.

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు తిలోదకాలు ఇచ్చి అధికార పార్టీ చెప్పినట్లు అధికారులు ప్రవర్తిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఏర్పడేది వైఎస్ఆర్ కాగ్రెస్

పార్టీ ప్రభుత్వమని ఇప్పుడు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు, కూటమి ప్రభుత్వ నేతలను ఎట్టి పరిస్థితుల్లోను వైకాపా ప్రభుత్వం వదలిపెట్టదని స్పష్టం చేశారు.

ప్రముఖ కవిప్రసాదమూర్తికి చిన్నినారాయణరావు సాహతీ ఫౌండేషన్ అవార్డు

విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త : సుప్రసిద్ధ కవి, రచయిత బి.ప్రసాదమూర్తి నెల్లూరు చిన్ని నారాయణరావు సాహతీఫౌండేషన్ అవార్డు కు ఎంపికయ్యారు. చిన్ని నారాయణరావు సాహతీఫౌండేషన్ ద్వితీయవార్షికోత్సవం సందర్భంగా సాహిత్యంలో విశేషకృషిచేసిన సాహతీవేత్తలకు అవార్డులు ప్రకటించారు. 'కలనేత' కవితీసంపుటితో అడుగులు ప్రారంభించి ఆసాధారణ వాక్యనిర్మాణం, నిత్యనూతన శైలీతో ఇప్పటివరకు 14 పుస్తకాలను తెలుగు పాఠకులకు అందించిన ప్రసాదమూర్తికి ఫౌండేషన్ ప్రధాన అవార్డును అందించనుంది. జ్ఞాపికతోపాటు రూ.10వేల నగదు పురస్కారాన్ని ప్రసాదమూర్తికి అందించనున్నారు. సత్యవేటి శ్రీకాంత్, తుంగా రాజగోపాల్‌రెడ్డి, నాగభైరవ కోటేశ్వరావు స్మారక సాహతీ పురస్కారాలను పి.శ్రీనివాస్‌గౌడ్, కొమ్మవరపు విల్సన్‌రావు, అవధానుల మణిబాబులకు అందించనున్నారు. ఈమేరకు ఏప్రిల్‌లో నెల్లూరులో జరిగే ఫౌండేషన్ ద్వితీయవార్షికోత్సవ వేడుకల్లో అవార్డులను అందించనున్నట్లు చిన్ని నారాయణరావు తెలిపారు. అవార్డులకు ఎంపికయిన సాహతీవేత్తలను పలువురు అభినందించారు.

దుర్గమ్మ హుండీలో రూ.4కోట్ల విలువైన కానుకలు

ఇంద్ర కీ లా ద్రి, మార్చి 4, ప్రభాత' వార్త' : అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారిని దర్శించుకున్న భక్తులు హుండీల ద్వారా సమర్పించిన సొమ్మును మంగళవారం లెక్కించగా రు.4కోట్ల 7లక్షల, 39 వేల 829ల నగదు, 700 గ్రాముల బంగారం, 6550 గ్రాముల వెండి లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రు.2,81,386లను భక్తులు కానుకలుగా దుర్గమ్మవారికి సమర్పించారన్నారు. ఈలెక్కింపుల కార్యక్రమంలో ఇఓ కె రామచంద్రమోహన్, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజులు పర్యవేక్షణ చేయగా వన్‌టౌన్ పోలీసులు, ఎస్‌పిఎఫ్ పోలీసులు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతిపై స్పష్టత ఇవ్వాలి: వైఎస్సార్సీ సభ్యుల డిమాండ్

సచివాలయం,మార్చి 4,ప్రభాతవార్త : శాసనమండలి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం స్పష్టత ఇవా ్వలని వైకాపా శాసనమండలి సభ్యులు డిమాం డ్ చేశారు.శాసనమండలి చైర్మన్ మోషన్‌రాజు నిరుద్యోగ భృతిపై వైకాపా సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడంతో సభ్యులు ప్లకార్డులతో చైర్మన్‌కు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బిజినెస్‌లో లేని అంశాలపై చర్చకు ఎలా అనుమతి ఇస్తామంటూ సభ్ యులనుద్దేశించి తెలిపారు.ప్రశ్నోత్తరంలో భాగంగా నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారని నిధులు ఎంత కేటాయించారని అనకాపల్లి అంశంపై బడ్జెట్లో లేకపోవడం బాధాకరమని దీనిపై వివరణ ఇవ్వాల్సిన అవసరంఉందని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి కోరారు.కేవలం సామాజిక ఫించన్లు కు సంబంధించిన వివరాలు మాత్రమే ఉన్నాయని నేతన్న ఫించన్ అమలు కూడా సక్రమ ంగా జరగటం లేదని తెలిపారు.దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వివరిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలోని ఎసీ ్స,ఎస్టీ,బిసి,మైనార్టీల అభివృద్ధికి వేలకోట్ల నిధులు కేటాయించిందని గత ప్రభుత్వం కేవలం మా ఎస్సీ నా ఎస్టీ నా బిసి అంటూ ప్రచారం చేసుకోవడం తప్పవారికి మేలు చేసిందేమీ లేదని తెలిపారు.ఎమ్మెల్సీ జగన్మోహనరావు మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఎప్పటినుండి అమలుచేస్తారో చెపా ్పలంటూ పట్టుబటా ్టరు.వైకాపా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పోలవరం అంచనాలు తగ్గించే విషయంలో స్పష్టత ఇవా ్వలని కోరారు.దీనికి సంబందించి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బదులిస్తూ ఎటి ్ట పరిస్థితుల్లోనూ 2014-19 మధ్యలో టిడిపి ప్రభుత్వం తలపెట్టిన అంచనాల ప్రకారమే నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

పోలవరం విషయంలో గత ప్రభుత్వం కేవలం రెండుశాతం పనులు మాత్రమే చేసి ఈ విషయాలపై ప్రశ్నించడం సరికాదని చెపా ్పరు.దీంతో వివక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రారంభించింది దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలిపారు.ఈ విషయంపై శాసనమండలి సభ్యుల మధ్య వాదోపవాదాలు జరగడంతో చైర్మన్ మోషన్‌రాజు మండలిని బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

ఎగువ సభకు కూడా సీనియర్లకు చోటు లేనట్లే

ఒంగోలు, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఆలోచన పూర్తిగా మారింది. పార్టీ పది కాలాల పాటు అధికారంలోకి రావాలంటే యువతకు అవకాశాలు ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. చట్ట సభల్లో ఏ పోస్టు ఖాళీ అయినప్పటికి దానికి యువకులను ఎంపిక చేయాలన్న ఉద్దేశంతో ఉంది. టీడీపీలో కష్టపడితే పదవులు వస్తాయన్న సంకేతాలను బలంగా పంపడానికే ఈ రకమైన నిర్ణయం పార్టీ హైకమాండ్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సీనియర్ నేతల సేవలను ఇప్పటి వరకు వినియోగించుకున్నా వారిని పార్టీ సేవలకే ఉపయోగించుకోవాలని డిసైట్ అయినట్లు సమాచారం. ఎలాంటి మొహమాటాలు లేకుండా సీనియర్లను నిరార్థక్షిణ్యంగా పక్కన పెట్టాలని భావిస్తున్నారు. పార్టీ ఏర్పడి దాదాపు యాభై ఏళ్లు కావస్తుండటంతో సీనియర్ నేతలు టీడీపీలో పాతుకుపోయి ఉన్నారు. వారు మర్రిచెట్టులాగా తయారయ్యారన్న విమర్శలు క్యాడర్ నుంచి ఎదురవుతున్నాయి. వారు తప్పించి నియోజకవర్గాల్లోనూ, మరే పదవుల్లోనూ మరొకరికి స్థానం దక్కదన్న బలమైన అభిప్రాయం ద్వితీయ శ్రేణి నేతల్లో ఉంది. 2019 నుంచి 2024 వరకు యువనేతలే ఎక్కువగా పార్టీకి కష్టపడ్డారు. చంద్రబాబు నిర్వహించిన అనేక సభలకు జనసమీకరణను కూడా వారే దగ్గరుండి చూశారు. సీనియర్ నేతలు పెద్దగా ఆ ఐదేళ్లు పార్టీని పట్టించుకోలేదన్న అభిప్రాయం బలంగా ఉంది. సీనియర్ నేతలకు ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికి అందులోనూ యువతకే ప్రాధాన్యత ఇవ్వాలని దాదాపుగా డిసైడ్ అయినట్లు తెలిసింది. కొందరు ఇప్పటికే తప్పుకోగా.. ఇప్పటికే కొందరు తమంతట తామే రాజకీయాల నుంచి తప్పుకోగా, మరికొందరు పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు. వారు పార్టీకి భారంగా మారారన్న వాదన బలంగా వినిపిస్తుంది. నియోజకవర్గాల్లో క్యాడర్‌ను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, అలాగే తమ రాజకీయాల కోసం పార్టీని బలి చేస్తున్నారన్న వాదన మాత్రం అధినాయకత్వం జరిపిన సర్వేల్లోనూ వెల్లడి కావడంతో ఇక సీనియర్లకు చెక్ పెట్టాలన్న నిర్ణయానికి పార్టీ అధినాయకత్వం వచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అవుతున్న నాలుగు ఎమ్మెల్సీ స్థానాలను కూడా యువలకే ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. పార్టీ క్యాడర్ మనోభిప్రాయాలను గౌరవిస్తూ భవిష్యత్ నేతలను తయారు చేసుకునే పనిలో సైకిల్ పార్టీ ఉందనే చెప్పాలి. ఇక నారా లోకేష్ యువగళం కావడంతో యువతకే ప్రాధాన్యం ఇస్తారు. అందులో ఎలాంటి సందేహం లేదు. మంత్రి వర్గం కూర్పులోనే ఈ విషయం స్పష్టమైంది. యువత అయితే పార్టీని నమ్ముకుని పని చేయడమే కాకుండా తమకు వచ్చిన పదవితో సంతృప్తి పడతారని, అదే సీనియర్ నేతలయితే ఎమ్మెల్సీ పదవి వచ్చినా తమకు మంత్రి పదవి దక్కలేదన్న అసంతృప్తిలో నిత్యం ఉంటారన్న భావన అధినాయకత్వంలోనే ఉంది. అందుకే ఈ నాలుగు సీట్లలోనూ తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు భర్తీ చేస్తారంటున్నారు. సీనియర్ నేతలకు పొలిట్ బ్యూరో లో స్థానం కల్పించకుండా, పార్టీ సలహాలు, సూచనలకు మాత్రమే పరిమితం చేయాలని హైకమాండ్ డిసైడ్ అయింది.

మద్యం, బీర్ ద్వారా రూ.3113 కోట్లు దోచుకున్న గత ప్రభుత్వం

- రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:గత ప్రభుత్వంలో మద్యం, బీర్ ద్వారా రూ.3113 కోట్లు దోచుకున్నారనే ఆధారాలున్నాయని ఏపీ ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేసారు.మద్యం పేరిట గత అయిదేళ్ళలో జరిగిన అక్రమాలు అన్ని,ఇన్ని కావాన్నారు.శాసనసభలో మంగళవారం కొల్లు రవీంద్ర ప్రశ్నోత్తరాల సమయంలోను,బడ్జెట్ అంశాలపైన మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో మద్యం ఆర్డర్లన్నీ నచ్చిన వారికి ఇచ్చుకున్నారు. కొత్తగా 7 కంపెనీలను ఏర్పాటు చేసి, దాదాపు 63 శాతానికి పైగా ఆర్డర్లు ఆ ఏడు కంపెనీలకు కట్టబెట్టారు. ప్రతి కేసుకు సగటున రూ.200 వరకు అనధికారికంగా వసూల్ చేసినట్లు ఆరోపణలున్నాయి. మద్యం, బీర్ ద్వారా రూ.3113 కోట్లు దోచుకున్నారనే ఆధారాలున్నాయి. గతంలో ఐఎంఎఫ్ఎల్ మద్యం అన్ని రాష్ట్రాల్లో కూడా దొరికేవే ఇక్కడా దొరికేవి. కానీ గత ఐదేళ్ల స్థానిక బ్రాండ్లను తీసుకొచ్చి మిగిలిన బ్రాండ్లను తొక్కిపెట్టారు. గతంలో జాతీయ, అంతర్జాతీయ మద్యం కంపెనీలు మద్యం సరఫరా చేస్తే, గత ఐదేళ్లు వాటిని బెదిరించి, భయపెట్టి వాటిని కంపెనీలను లాక్కున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా వినని పేర్లతో కంపెనీలను స్థాపించి ఆయా కంపెనీలకే 60 శాతానికీ పైగా ఆర్డర్లు ఇచ్చారు. కమిషన్లు ఇవ్వని కంపెనీలను ఎంత దారుణంగా తొక్కిపెట్టారంటే.. 2018లో ఆఫీసర్స్ ఛాయిస్ 35 లక్షల కేసులు సరఫరా చేస్తే.. గత ప్రభుత్వంలో సరఫరా చేసింది కేవలం 5 లక్షల కేసుల ఆర్డర్లు మాత్రమే ఇచ్చారు. మెక్ డోవల్స్ అయితే 22 లక్షల కేసుల నుండి 5 కేసులకు కుదించారు. 201819లో తెలంగాణతో పోలిస్తే రెవెన్యూ వ్యత్యాసం రూ.4186 కోట్లు మాత్రమే, కానీ 202324 నాటికి ఏకంగా రూ.42,762 కోట్లకు చేరింది. ఇందుకు కారణం నాణ్యమైన బ్రాండ్లను దూరం చేసి కల్తీ, నాసిరకమైన జే బ్రాండ్లను తీసుకురావడమే. కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దడంతో జంగారెడ్డిగూడెంలో ఏకంగా 42 మంది ప్రాణాలు కోల్పోయారు. మద్యం నాణ్యతను గాలికి వదిలేయడంతో మద్యం ఆధారిత నేరాలు, ఆత్మహత్యలు, కిడ్నీ, లివర్ సమస్యలు భారీగా పెరిగాయి. గుంటూరు జీజీహెచ్ డీఅడిక్షన్ కేంద్రంలో 2018లో 343 కేసులుంటే.. 2023 నాటికి ఏకంగా 4913 మందికి చేరారు. కూటమి అధికారంలోకి రాగానే నాణ్యమైన మద్యం అందించడమే లక్ష్యంగా పరీక్షలకు ప్రాధాన్యత ఇచ్చాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాలుగా, విస్కీ, బ్రాందీ, జిన్, వోడ్కాను 9 రకాలుగా, రమ్ 9 రకాల పరీక్షలు, బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఏ స్థాయిలో కూడా కల్తీ అవ్వడానికి వీల్లేకుండా ప్రొడక్షన్ నుండి మద్యం షాపుల వరకు శాంపిల్స్ తెప్పించి పరీక్షిస్తున్నాం. గత ఐదు సంవత్సరాల పాటు ఎక్కడా డిజిటల్ పేమెంట్స్ లేకుండా క్యాష్ అండ్ క్యారీతో ప్రజల్ని దోచుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక 3396 షాపుల్ని అత్యంత పారదర్శకంగా కేటాయించాం. దరఖాస్తుల ఫీజు రూపంలో రూ.1797 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. తొలిసారిగా ఏపీలో కల్లుగీత కార్మికులకు 350 షాపులు కేటాయించాం. లైసెన్సు ఫీజులో రూ.103 కోట్ల సబ్సిడీ భరిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక 150కి పైగా బ్రాండ్లు అందుబాటులోకి తెచ్చి వినియోగదారులు కావాల్సిన బ్రాండ్ తీసుకునే వెసులుబాటు కల్పించాం. అదే సమయంలో రూ.99కే క్వార్టర్ మద్యాన్ని తీసుకొచ్చి పేదలు కల్తీ మద్యం వైపు, నాటు సారా వైపు మళ్లకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

సీఐడీ విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాలన్నీ బయట పెడతాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. మద్యం అక్రమాల విచారణకు సెట్ ఏర్పాటు చేసిన రోజునే తాడేపల్లి ప్యాలెస్ వద్ద డాక్యుమెంట్లు తగులబెట్టారు. ప్రజల జేబులు కొల్లగొట్టిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మరింత సేవాభావంతో విధులు

- టిటిడి ఛైర్మన్ నాయుడు

తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:: తిరుమలకు శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత బాధ్యతగా సేవాభావంతో సేవలందించేందుకు సత్యసాయిసేవాసంస్థకు చెందిన నలుగురు సభ్యుల బృందం సమగ్రనివేదిక రూపొందించింది. ఈ బృందం మంగళవారం టిటిడి పరిపాలన భవనంలోని ఇఒ శ్యామలరావు ఛాంబర్‌లో నివేదికను అందించారు. శ్రీవారి భక్తులకు మరింత మెరుగైనసేవలందించేందుకు దేశంలో పేరొందిన ఆధ్యాత్మిక సంస్థల నిర్వహణా పరమైన సూచనలను, సలహాలను అమలు చేయాలని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటనలో ఆదేశించారు. ఇందులో బాగంగా సత్యసాయి సేవాసంస్థలకు చెందిన నలుగురు బృందం రాష్ట్రఅధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు చుండూరి కొమరగిరి శ్యామ్‌ప్రసాద్, చుండూరి సురేంద్ర, విశ్వనాథరెడ్డి, ఐదురోజులపాటు తిరుమలలో క్షేత్రస్థాయిలో శాఖలవారీగా పరిశీలించి నివేదికలు తయారుచేశారు. దీన్ని ఇఒకు అందజేశారు. నివేదికలో సేవకులకు మాస్టర్ ట్రైనర్స్‌ద్వారా శిక్షణ, సులభంగా రిజిస్ట్రేషన్, క్షేత్రస్థాయిలో శిక్షణ, గ్రామస్థాయిలో ధర్మప్రచారానికి సేవకులతో సమన్వయం వీటితోబాటు శాఖలవారీగా చేపట్టాల్సిన అంశాలను ,

సౌకర్యాలను నివేదికలో పేర్కొన్నారు. 7పేజీల నివేదిక ఇచ్చిన ప్రతినిధులను ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు అభినందించారు.

తదుపరి నివేదిక ఆధారంగా అమలుతీరు ఉండాలని సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి ఇఒ సూచించారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ సభ

ఒంగోలు, ప్రభాతవార్త: ఆవిర్భావ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో మంచి ఫలితం దక్కింది. అందుకే పార్టీ అవిర్భావ సభను ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. అధినేత పవన్ ప్రాతినిద్యం వహిస్తున్న పిఠాపురంలోనే ఏర్పాటు చేస్తున్నారు. జనసేన ఏర్పాటు చేసి పది సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో, ప్రతిష్ఠాత్మకంగా వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు గాను పక్కా ప్రనాళికలను సిద్ధం చేశారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి రెండు కీలక కమిటీలను కూడా ఏర్పాటు చేశారు.

ఈనెల 14న పిఠాపురంలో ఆవిర్భావ సభ జరగనుంది. ఆవిర్భావ దినోత్సవ సభ ఏర్పాటులో కీలక నేతలకు కమిటీల్లో స్థానం కల్పిస్తున్నారు. ఇప్పటికే అనేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఇప్పుడు మంత్రి కందుల దుర్గేష్ తో కూడిన పదిమంది సభ్యులతో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి సుబ్బారాయుడు, పడాల అరుణా లాంటి నేతలకు ఆ కమిటీలో ఛాన్స్ ఇచ్చారు. జన సమీకరణ కోసం జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల్లో కీలక నేతలకు ఆ బాధ్యతలు అప్పగించారు. జనసేనకు గుడ్ న్యూస్.. తెలంగాణలో సైతం గుర్తింపు. సరిగ్గా 10 ఏళ్ల కిందట 2014 మార్చి 14న జనసేన ఆవిర్భవించింది. అయితే ఆ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. ఏపీలో టీడీపీకి, జాతీయ స్థాయిలో బీజేపీకి మద్దతు తెలిపింది జనసేన. రెండు చోట్ల మద్దతు తెలిపిన పార్టీలే అధికారంలోకి వచ్చాయి.

2019 ఎన్నికల్లో తొలిసారిగా రంగంలోకి దిగింది జనసేన. ఆ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. రెండు చోట్ల పోటీ చేసిన పవన్ కళ్యాణ్ సైతం ఓటమి చవిచూశారు. అయితే ఐదేళ్ల తిరగకముందే పడిలేచిన కెరటంలా మారింది జనసేన. సూపర్ విక్టరీని అందుకుంది.

జనసేనను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్నది పవన్ కళ్యాణన ప్రణాళిక. ఒక ప్రాంతానికో.. ఓ కులానికో పరిమితం చేయకూడదని భావిస్తున్నారు ఆయన. అందుకే ఈసారి జనసేన ఆవిర్భావ దినోత్సవ వేదిక నుంచి కీలక నిర్ణయాలు వెల్లడించనున్నారు.

పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు. ఇంకో వైపు రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో నేతలు జనసేనలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి.

ఇద్దరు అంతర్జాతీయ గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

45 వేల రూపాయల విలువైన 15 కేజీల గంజాయి స్వాధీనం

రేణిగుంట మార్చి 4 ప్రభాతవార్త రేణిగుంట రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మంగళవారం రేణిగుంట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నంబర్ 3 పై ఇద్దరు అంతర్జాతీయ గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద సుమారు 45 వేల రూపాయల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డిఎస్పి హర్షిత దేశాల మేరకు పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై నిఘా పెట్టారు. ఈక్రమంలో రేణిగుంట మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ పై ఇద్దరు వ్యక్తులు బ్యాగులు ధరించి అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో రైల్వే ఆర్పిఎఫ్, జీఆర్పి పోలీసులు సంయుక్తంగా ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు పశ్చిమ బెంగాల్ కు చెందిన మిల్టన్ (28), మదన్ మండల్(39) గా గుర్తించారు. వీరి వద్ద బ్యాగుల్లో ఉన్న 15 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ సుమారు 45 వేల రూపాయలు ఉంటుంది. ముద్దాయిలను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రైల్వే కోర్టుకు తరలించారు. దాడుల్లో పాల్గొన్న జిఆర్పి సిఐ యతేంద్ర, ఆర్పిఎఫ్ సి ఐ సందీప్, జి

5-3Pg5.qxd:5-3Pg5.qxd 1/1/02 6:00 AM Page 1

ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామి భారత్!

బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధానిమోడీ

న్యూఢిల్లీ, మార్చి 4: ప్రపంచంమొత్తం ఇపుడు భారత్‌ను నమ్మకమైన భాగస్వామిగా చూస్తోందని, ఈతరుణంలో భారత పారిశ్రామికవేత్తలందరూ భారీ ప్రణాళికలకు ఉపక్రమించాల్సిన అవసరం వచ్చిందని ప్రధానిమోడీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలని ప్రపంచం మొత్తం ఇపుడు భారత్‌ను అత్యంత ఆప్తమిత్రునిగా చూస్తోందని దీనికితోడు భారత్ నాణ్యతాపరంగా ఉత్పత్తులు తయారుచేస్తుందన్న నమ్మకం ప్రపంచదేశాల్లో నెలకొన్నదని ఈతరుణంలో భారత పారిశ్రామికరంగం భారీ ప్రణాళికలు అమలుచేయాని మోడీ సూచించారు. బడ్జెట్ అనంతర వెబినార్‌లో మాట్లాడుతూ చట్టాలు, పెట్టుబడులు, సులభతర వాణిజ్యసంస్కరణలపై ఆయన సమగ్రంగా మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అస్థిరతలు నెలకొని సరఫరా చైన్‌కు కొంత ఆటంకాలు కలిగించినప్పటికీ భారత్ నాణ్యతా ఉత్పత్తులు తయారుచేసిందని, అందువల్లనే విశ్వసనీయమైన సరఫరాచైన్‌ను కలిగి ఉందన్నారు. భారత్ ఒక్కటే ఈతరహా ఉత్పత్తి చేయగలిగిన సామర్థ్యం ఉందన్నారు. ఇపుడు లభించిన అవకాశం అత్యంత అరుదైనదని, మౌనంగా చూస్తు ఉండకుండా ప్రపంచ విశ్వసనీయతకు అనుగుణంగా ప్రణాళికలు అమలుచేయాలని సూచించారు. తమ ప్రభుత్వం పారిశ్రామిక రంగంతో కలిసి పదేళ్లుగా సమిష్టి కృషిచేస్తున్నదని, సంస్కరణలు తెచ్చామని, ఆర్థిక క్రమశిక్షణ తీసుకువచ్చామని, పారదర్శకత, సమ్మిళిత వృద్ధిని చూపించామని అన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు ఇపుడు భారత్ గ్రోత్ ఇంజిన్ వంటిదన్నారు. క్లిష్టసమయాల్లోకూడా భారత్ తన సత్తానుచూపించగలిగిందని, ప్రతి దేశం కూడా ఇపుడు భారత్‌తో భాగస్వామ్యానికి సిద్ధపడుతోందన్నారు. మన ఉత్పత్తిరంగం ఈ భాగస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్కరణలు, ప్రభుత్వ ప్రోత్సాహంతోనే భారత్ పారిశ్రామికరంగం కొత్త ఆత్మనిర్భరతను సాధించిందని, ఉత్పత్తి, ఎగుమతులరంగాల్లో రానున్న కాలంలో ఇదేతీరు కొనసాగాలని ప్రధాని ఆకాక్షించారు. పారిశ్రామికవృద్ధికి ఉత్పత్తిరంగమే కీలకమని కొత్త ఉత్పత్తులను ప్రపంచదేశాల్లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులు తయారికి సిద్ధం కావాలని, దీనితో మన ఎగుమతులు కూడా పెరుగుతాయన్నారు. ఉత్పత్తి రంగంలోకూడా కొత్త ఒరవడిని సృష్టించా లని, విలువలతో కూడిన ఉత్పత్తులు రావాలని హితవుపలికారు. అందుకు ఆర్‌అండ్‌డిని మరింత అభివృద్ధిచేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భౌగోళిక ఉద్రిక్తతల్లో భారత్‌ను గ్రోత్‌సెంటర్‌గా చూస్తున్నాయని అన్నారు. ఇందుకు రాష్ట్రాలు కూడా కలిసిరావాలని, ప్రగతికారక విధానాలు రూపొందించాలని, కంపెనీలకు ఆకర్షణీయ హబ్‌గా మారేవిధంగా ప్రోత్సాహం ఉండాలని, పెట్టుబడులకు కేంద్రంగా ఉండేవిధంగా రాష్ట్రాలు కూడా పోటీపడాలని ప్రధానిసూచించారు.

హింసాత్మక సూడాన్‌లో 200మందిపై అత్యాచారం

మిలిటరీ, ప్రత్యర్థులు కూడా లైంగిక దురాగతాలు

కైరో, మార్చి 4: హింసప్రజ్వరిల్లుతున్న సూడాన్‌లో ఈఏడాదిప్రారంభంనుంచి ఇప్పటివరకూ 200 మందికిపైగా చిన్నారులు అత్యాచారానికి గురయ్యారని ఐక్యరాజ్యసమితి బాలల విభాగం వెల్లడించింది. మొత్తం 61,800 మంది చిన్న పిల్లలు ఇక్కడ యుద్ధం ప్రారంభం అయినప్పటి నుంచి అదృశ్యం అయ్యారని యునిసెఫ్ వెల్లడించింది. యుద్ధంలో ఇదొక జిమ్మిక్కుకింద చిన్నారులపై విచ్చలవిడిగా విజృంభించి అత్యాచారాలు చేసారని వెల్లడించింది. 221 మందిచిన్న పిల్లలు వీరిలో బాలురిని కూడా ఆర్మీ సిబ్బంది అత్యాచారాలుచేసారని ఉత్తర ఆఫ్రికా దేశంలో లింగవివక్ష ఆధారంగా హింస జరుగుతోందని యునిసెఫ్ వివరించింది. గత ఏడాది ఏప్రిల్ నుంచే సూడాన్‌లో యుద్ధం మొదలయింది. మిలిటరీ, ప్రత్యర్థి పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య హింస ప్రజ్వరిల్లింది. ఖర్టూన్‌తో పాటు దేశం చుట్టూకూడా హింస ప్రజ్వరిల్లింది. 20వేలమంది చనిపోయారని ఈ సంఖ్య మరింతగా పెరిగి ఉండవచ్చని యునిసెఫ్ వెల్లడించింది. సుమారు 14 మిలియన్ల ప్రజలు నిరాశ్రయులయ్యారని, దేశం దుర్భిక్షంలోకి నెట్టివేయబడిందని ప్రపంచ సంస్థ వెల్లడించింది. లైంగిక హింస, బలవంతపు బాల్యవివాహాలు, అత్యాచారాలుహింస దౌర్జన్యం పెరిగినట్లు తెలిపారు. యునిసెఫ్ నివేదికల ప్రకారం 61,800 మంది చిన్నారులు నిరాశ్రయులయ్యారని యునిసెఫ్ తన నివేదికలో వివరించింది. చిన్నారులపై లైంగిక హింస కేసుల్లో 30శాతం మంది బాలురిపైనే జరిగాయి. ఐదేళ్లలోపు, నాలుగేళ్లలోపు పసికందులనుకూడా విడిచిపెట్టలేదన్నారు. గెడారెఫ్, కస్సాలా, గెజీరా, ఖర్టూన్, రివర్‌నైల్; నార్తరన్ స్టేట్; సౌత్ కోర్డోఫాన్, నార్త్ దార్‌ఫర్, వెస్ట్ దర్‌ఫర్‌ప్రాంతాల్లోనే ఎక్కువ చోటుచేసుకున్నాయి. 221 మంది చిన్నారులను రేప్‌చేసారని, 73 కేసులు ఈ ప్రభుత్వ హింసలో ఉంటే 71 కేసులు అత్యాచారాలుగానే నమోదయ్యాయి. పండ్లు కోసుకోడానికి వెళ్లిన చిన్నారులే లక్ష్యంగా మిలిటరీ సిబ్బంది ఈ అకృత్యాలకు పాల్పడినట్లు యునిసెఫ్ గుర్తించింది.

మరింతగా ఆయుధ పరీక్షలు

హెచ్చరించిన ఉత్తర కొరియా

ప్యాంగ్యాంగ్, మార్చి 4: అమెరికా, దాని మిత్ర దేశాలకు ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ హెచ్చరికలు చేశారు. తామూ రెచ్చగొట్టే చర్యలు చేపడతామని బెదిరించారు. ఆయుధ పరీక్ష కార్యకలాపాలను మరింత తీవ్రతరం చేస్తామంటూ వ్యాఖ్యలు చేశారు. దక్షిణ కొరియా, అమెరికా సైనిక విన్యాసాలు, ఉత్తరకొరియా క్షిపణి ప్రయోగాలతో కొరియా ద్వీపకల్పంలో నిత్యం ఉద్రిక్త వాతావరణమే ఉంటుంది. దక్షిణకొరియా యూఎస్ సైనిక విన్యాసాలను తమపై దాడికి సన్నాహంగా కిమ్ ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా దక్షిణకొరియా లోని బుసాన్ పోర్ట్‌లో అమెరికాకు చెందిన విమాన వాహక నౌకను మోహరించారు. ఇది కిమ్ ప్రభుత్వ ఆగ్రహానికి కారణమైంది. అమెరికాలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరకొరియాపై రాజకీయంగా, సైనికంగా రెచ్చగొట్టే చర్యలను ముమ్మరం చేసింది. గత ప్రభుత్వ శత్రుత్వ వైఖరినే ఇది ముందుకు తీసుకెళుతోంది అని జోంగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ చర్య ఘర్షణాత్మ ఉన్మాదానికి ప్రతీక, అని దీటుగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు. విమాన వాహననౌక బుసాన్ తీరానికి రాగా గత నెల ఈ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలిపింది. దీనిని ఉత్తరకొరియా తీవ్రంగా ఖండించింది. ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయొచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును ఖచ్చితంగా వాడుకొంటాం అని ఉత్తరకొరియా రక్షణశాఖ పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

ట్రంప్ వాణిజ్య యుద్ధం అత్యంత ప్రమాదకరం -వారెన్ బఫెట్

వాషింగ్టన్, మార్చి 4: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం ప్రమాదకరమైందని దిగ్గజ ఇన్వెస్టర్‌వారెన్ బఫెట్ అభిప్రాయపడ్డారు. నేటినుంచి కెనడా, చైనా, మెక్సికోపై భారీ ఎత్తున సుంకాల విధింపును అగ్రరాజ్యం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై బఫెట్ స్పందిస్తూ అది దుందుడుకు చర్యఅని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా ఆర్థిక వ్యవస్థపై తాను కామెంట్ చేయనని వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థలో ఎప్పుడూ అడగాల్సిన ప్రశ్నేంటంటే ఆ తర్వాతఏంటి?మీరుఎప్పుడూ ఈమాట అంటుండాలి. మంచిది.. ప్రస్తుతం అదే ప్రపంచంలో అత్యంత ఆసక్తికరమైన అంశం. నేను దాని గురించి మాట్లాడను. కష్టం నిజంగానే మాట్లాడను అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. 94 ఏళ్ల బఫెట్‌ను ప్రపంచం ఓ దిగ్గజ ఇన్వెస్టర్‌లా భావిస్తుంది.

ఆయన ఇచ్చే టిప్స్, అంచనాల కోసం ఏటా కోట్ల మంది ఎదురుచూస్తుంటారు. ఆయన నేతృత్వంలోని బెర్క్‌షైర్ హాత్‌వే అమెరికా ప్రభుత్వానికి గత 60 ఏళ్లలో 101 బిలియన్ డాలర్లపై పన్ను రూపంలో చెల్లించింది. కెనడా, మెక్సికో, చైనాపై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో కెనడా కూడా ప్రతి సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.

అమెరికా నుంచి దిగుమతి అయ్యే 155 బిలియన్ డాలర్ల వస్తువులపై 25 శాతం సుంకాలు వసూలుచేస్తామని వెల్లడించింది. మరోవైపు చైనా తాము కూడా ధీటుగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించింది.

మహారాష్ట్ర మంత్రి ముండే రాజీనామా

సర్పంచ్ హత్యకేసులో మంత్రి అనుచరులు

తక్షణమే ఆమోదించిన సిఎం ఫడ్నవిస్

ముంబయి, మార్చి 4: భీడ్‌జిల్లాలో ఒక సర్పంచ్ సంతోష్‌దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్‌చేసి రెండురోజుల పాటుహింసించి హత్యచేసినమురాతో ప్రమేయం ఉందన్న ఆరోపణలపై మహారాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ధనుంజయ్‌ముండే రాజీనామాచేసారు. ఆయన రాజీనామాను ఆమోదించినట్లు కూడా సిఎం ఫడ్నవిస్ తెలిపారు. ఆతడిని కిడ్నాప్‌చేసి గుర్తుతెలీని ప్రాంతానికి తరలించి గ్యాస్ పైపులు, రాడ్‌లు, పదునైన ఆయుధాలతో హింసించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆతడిపై మూత్రంపోసి మరీ హింసించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

అయితే ఒక పారిశ్రామిక వేత్తను సొమ్ములు డిమాండ్‌చేసిన సంఘటనను సంతోష్ దేశ్‌ముఖ్ అడ్డుకున్నారన్న నెపంతోనే సర్పంచ్‌ను ఘోరంగా హింసించినట్లు తేలింది. పవన విద్యుత్ సంస్థ యజమానినుంచి రెండుకోట్లు డిమాండ్ చేసినట్లు తేలింది. ఈ హత్యకేసులో వాల్మీకి కరద్‌మంత్రి ధనుంజయ్‌ముండే ప్రధాన అనుచరుడుగా గుర్తించారు.

ముంబయి కేంద్రంగా ఉన్న గ్రీన్ ఎనర్జీ కంపెనీ అవాడా భీడ్‌లోని మసాజోగ్ ప్రాంతంలో పవన విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటు చేస్తోంది. భీడ్‌తోపాటు పరిసర జిల్లాల్లో పవన విద్యుత్‌తో పాటు ఆర్థికంగా కొంత బూస్ట్ ఇచ్చినట్లవుతుందని ప్రభుత్వంప్రోత్సహిస్తోంది. అయితే స్థానిక నేరగాల్లు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలనిభావించి సొమ్ములు గుంజాలని నిర్ణయించారు. దేశ్‌ముఖ్ హత్యకు ముందే సుదర్శన్ గులే అనే నేరమాఫియా కింగ్ అవాడా ప్రాజెక్టు అధికారి సునీల్‌షిండేను కిడ్నాప్‌చేసాడు. ఆ తర్వాత పోలీసులు కేసు కూడా నమోదుచేసారు. ముందే అనుయాయుల తరపున విష్ణుఛాటే అవాడా సిబ్బందిని పిలిపించాడు. స్థానికంగా రాజకీయంగా శక్తిమంతుడైన వాల్మీక్‌కరద్ రెండు కోట్లు డిమాండ్‌చేసాడు.

ఆసమయంలో స్థానిక సర్పంచ్ సంతోష్ దేశ్ ముఖ్ జోక్యం చేసుకుని ఇలాంటి బెదిరింపులు వస్తే ఇక మసాజోగ్‌లో ఎవ్వరూ పరిశ్రమల స్థాపనకు రారని భావించాడు. దీనితోస్థానికుల జీవనోపాధి దెబ్బతింటుందని ఘులేను సంప్రదించాడు. ఆతర్వాత అవాడా ఉద్యోగులు కొందరిని ఈ నేరమాఫియా తీవ్రంగా కొట్టి హింసించారు. సంతోష్‌దేశ్‌ముఖ్ మరికొందరు ఆస్పాట్‌కువెళ్లి అడ్డగించారు. తమకు సర్పంచ్ అడ్డుతగులుతున్నాడని భావించి వాల్మీక్ కరద్ ఆధ్వర్యంలో హత్యకు కుట్రలు వేసారు. దేశ్‌ముఖ్‌ను అనేక సార్లు బెదిరించారు. అయినా లొంగకపోవడంతో గత ఏడాది డిసెంబరు 9వ తేదీ హత్యచేసారు జఘలే, కరద్, విష్ణుఛాతేలు హత్యజరిగిన తర్వాతకూడా ఒకరినొకరు టచ్‌లోనే ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. ఈ సర్పంచ్ హత్యకేసులో కీలక నిందితుడు వాల్మీక్ కరద్ ఎన్సీపీ నాయకుడు అప్పటి మంత్రి ధనుంజయ్ ముండేకు ప్రధాన అనుచరుడు. అందువల్లనే ముండేను రాజీనామా చేయాలని హైకమాండ్ ఆదేశించింది. అప్పటి ఎన్సీపినుంచి బిజెపిలోచేరి మంత్రి పదవిని పొందిన ముండే రాజీనామాను కూడా సిఎం ఆమోదించారు. సిఐడి ఈకేసులో 1200 పేజీల ఛార్జిషీటును దాఖలుచేసింది.

ఈకేసులో ముందే ప్రమేయం ఉందన్న ఆరోపణలపైనే ఆయన రాజీనామాచేయాలని ఆదేశించడం ఆమోదించడం జరిగింది. రాజీనామా తర్వాత ముండే మాట్లాడుతూ కీలక నిందితుడు వాల్మీక్ కరద్‌కు కఠినమైన శిక్ష విధించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సర్పంచ్‌కేసు ఇపుడు మహారాష్ట్రలో కులరాజకీయాలకు ఆజ్యంపోసింది. మరాఠ్వాడా రీజియన్ పరిధిలోనికే భీడ్‌జిల్లా వస్తుంది. మరాఠాలు, ఒబిసి వంజరిల మధ్య కులయుద్ధం కొనసాగుతూనే ఉంటుంది.

ఈ హత్యకేసులో నిందితులు అందరూ అంటే కరద్, ఘులే, ఛాతేలు వంజరి కులస్తులు కావడంతో ఇపుడు మరాఠ్వాడా, వంజరిలమధ్య కులపోరాటానికి బీజం వేసింది. దీనివల్లనే బిజెపి మరాఠా నేత సురేష్‌దేశముందు దనంజయ్‌ముండే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. మొత్తంగాచైస్తే ఒక మరాఠా సర్పంచ్ హత్యకేసు అనుకోకుండా ధనుంజయ్ ముండేమెడకు చుట్టుకుని ఆయన మంత్రిపదవి నుంచి దిగిపోవాల్సిన పరిస్థితిని తెచ్చిపెట్టింది.

మీనాయనను సిఎంను చేసింది నేనే!

బీహార్ సిఎం, జెడియు చీఫ్ నితీశ్‌కుమార్

పాట్నా, మార్చి 4: బీహార్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మాజీ డిప్యూటిసిఎం ఆర్జేడి పక్షనేత తేజస్వియాదవ్‌లమధ్యతీవ్రస్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. కుమార్ తన హయాంలో జరిగినఅభివృద్ధిని ఏకరువుపెడుతున్న తరుణంలో తేజస్విజోక్యంచేసుకుని ఆయన ప్రసంగానికి అడ్డుతగిలారు. అంతకుముందు బీహార్‌లో ఏముంది. మీ తండ్రికి ఎంతమేలుచేసానో నీకు తెలుసా. అందువల్లనే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. నీకులం వాళ్లే ఎందుకు ఇలాచేస్తున్నావని కూడా ప్రశ్నించారు. అయినా కూడా నేను ఇప్పటికీ ఆయన్నే సమర్థిస్తున్నా అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దీనితో విపక్షంనుంచి తీవ్రస్థాయిలో నిరసన ఎదురయింది. అయినా కూడా నితీష్ కుమార్ మాట్లాడుతూ నీకు ఏమీ తెలియదు. అత్యంత వెనుకబడిన తరగతులు, వెనుకబడిన తరగతులుగా బీహార్‌లో విభజనచేస్తుంటే తాను మీ తండ్రితో కలిసి వ్యతిరేకించానని అది తప్పు అని ఆరోజే విభేదించామని గుర్తుచేసారు. అంతకుముందు తేజస్వి యాదవ్‌మాట్లాడుతూ తన తండ్రి హయాంలో బీహార్ పాలన చూడాలని, తన మాజీ మిత్రుడు ఎన్డీయే సిఎం నితీష్‌కుమార్ హయాంలో పాలన చూడాలంటూ ఎద్దేవాచేసారు. ఆర్జేడి నేత తేజస్వి నితీశ్‌కుమార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విమర్శలు చేయడంనుంచి ఈ వాగ్వాదానికి బీజం పడింది. బడ్జెట్ అంతా అంకెల గారడీయేనని అబద్ధాలను సిరాతో ముంచి రూపొందిచిన బడ్జెట్ అని అన్నారు. ఎలాంటి రాబడులు లేకపోగా బడ్జెట్ సైజు మాత్రం పెరుగుతున్నదని 3.71 లక్షల కోట్లు అనేది భారీగా అంకెల గారడీని సూచిస్తోందన్నారు. బహుశా సిరాతో ముంచిన అబద్ధాలతో తయారుచేసారని, వాళ్లు తలచుకుంటే ఐదులక్షల కోట్లు కూడా మార్చేస్తారని తేజస్వి సెటైర్లు వేసారు. 2024నుంచి ఆర్జేడి, జెడియులమధ్య సంబంధాలు తెగిపోయినప్పటినుంచి తేజస్వియాదవ్ సిఎం నితీశ్‌కుమార్‌పై విమర్శల దాడులు చేస్తూనే ఉన్నారు. ముందురోజే కూడా 15 ఏళ్ల కాలం చెల్లిన వాహనాలను ఎలా తొలగిస్తున్నామో బీహార్‌లో ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా తొలగించే సమయం వచ్చిందని సైటెర్లువేసారు. 20 ఏళ్ల ఎన్డీయే ప్రభుత్వం బీహార్‌లో కాలంచెల్లిన వాహనంగా మారిపోయిందని బీహార్‌లో ఈప్రభుత్వాన్ని తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. 2013లో బిజెపితో తన సంబంధాలను తెంచేసుకున్న జెడియుచీఫ్ నాలుగేళ్లతర్వాత ఆర్జేడీతో 2015, 2017, 2022లో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. మళ్లీ ఆ తర్వాత మహాఘటబంధన్‌తో తెగతెంపులుచేసుకుని ఎన్డీయేతో జతకట్టిన సంగతి తెలిసిందే.

పైవేటులో యుద్ధవిమానాల తయారీ

తేజస్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకే: డిఫెన్స్ ప్యానెల్

న్యూఢిల్లీ, మార్చి 4: భారత్‌లో యుద్ధ విమానాల తయారీలోకి ప్రైవేట్ రంగం కూడా అడుగుపెట్టేందుకు మార్గం మరింత సుగమం అయింది. తాజాగా ఇందుకు సంబంధించి డిఫెన్స్ ఎంపవర్‌మెంట్ కమిటీ ఈ మేరకు పలు సూచనలు చేసింది. తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు అయిదుగురు సభ్యుల కమిటీని ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఇది తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు నివేదిక సమర్పించింది. తాజాగా ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు మాట్లాడుతూ రక్షణ మంత్రి ఈ సూచనల అమలును దశలవారీగా చేపట్టాలని తెలిపారు. వాయుసేన చీఫ్ అమర్‌ప్రీత్‌సింగ్ కొన్ని నెలల నుంచి భారత్‌లో తేజస్ ఉత్పత్తి, డెలివరీల్లో జాప్యంపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఓ పక్క వాయుసేన ఆపరేషనల్ స్క్వాడ్రన్ల సంఖ్య పడిపోతుండటంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కమిటీకి రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్‌కుమార్‌సింగ్ అధ్యక్షత వహించారు. తాజాగా ఇది స్వల్పకాల, మధ్యకాల, దీర్ఘకాలంలో తీసుకోవాల్సిన చర్యలతో తేజస్ తయారీల్లోని సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రైవేట్ రంగాన్ని భాగస్వామిని చేయడంతో ఈ సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. వాయుసేన వచ్చే 20 ఏళ్లలో వివిధ వేరియంట్లకు చెందిన దాదాపు 350 తేజస్ విమానాలను వినియోగించాలని భావిస్తోంది. కానీ, అమెరికా నుంచి ఇంజిన్ల రాకలో జాప్యం, మందకొడి ఉత్పత్తి వంటి కారణాలతో ప్రణాళిక అమల్లో తీవ్ర జాప్యం చోటుచేసుకొంది.

బీహార్ బిజెపి చీఫ్‌గా మళ్లీ దిలీప్‌కుమార్ జైస్వాల్

పాట్నా మార్చి 4: బీహార్ మాజీ మంత్రి సీనియర్ బిజెపి నాయకుడు దిలీప్‌కుమార్‌జైస్వాల్‌ను భారతీయ జనతాపార్టీ రాష్ట్రబిజెపి అధ్యక్షుడుగా మళ్లీ నియమించింది. ఈ ఏడాది అక్టోబరు నవంబరునెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో బిజెపి సంస్థాగత పటిష్టతను కూడా చేపట్టింది. రాష్ట్ర రెవెన్యూ, భూసంస్కరణల విభాగంమంత్రిగా కేబినెట్ విస్తరణకు ముందే రాజీనామాచేసారు. మంగళవారం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జైస్వాల్‌ను రాష్ట్రబిజెపిచీఫ్‌గా ఎన్నుకున్నారు. సోమవారం జైస్వాల్ తన నామినేషన్‌ను ఎన్నికల అధికారి బిజెపి రాష్ట్ర కార్యదర్శి రాజేశ్‌శర్మకు అందచేసారు. పార్టీ కేంద్రనాయకత్వం మంత్రివర్గంనుంచి రాజీనామా చేయాలని దిలీప్‌ను ఆదేశించింది. వన్‌పర్సన్ వన్‌పోస్టు సూత్రావళి ఆధారంగా ఆయన్ను కేబినెట్‌కు రాజీనామాచేయాలని ఆదేశించి అనంతరం జరిగిన మీట్‌లో ఆయన్ను రాష్ట్ర చీఫ్‌గా ఎంపికచేసింది. పార్టీ హైకమాండ్‌తనకు గొప్ప బాధ్యతను అప్పగించిందని, అధినాయకత్వం తనపైఉంచిన విశ్వాసానికి అనుగుణంగా శక్తివంచలేకుండా పనిచేస్తానని దిలీప్ జైస్వాల్ అన్నారు. మూడేళ్లపాటు ఆయన బిజెపి రాష్ట్ర చీఫ్‌గా కొనసాగుతారు. కేంద్ర ఇందనశాఖమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను ఈ ఎన్నికకోసం ముఖ్య పరిశీలకుడినగా పంపించారు. ఆయనతోపాటు బీహార్ బిజెపి ఇన్‌ఛార్జి వినోద్ తావ్డే, సహ ఇన్ఛార్జి దీపక్‌ప్రకాష్, బీహార్, కేంద్రమంత్రులు వచ్చారు. జిల్లా అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు ఇతర సీనియర్ నాయకులు అందరూ కూడా బిజెపి మండలి సమావేశానికి వచ్చారు.

మొత్తం 6వేలమందికిపైగా హాజరయిన ఈ సమావేశంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అనుసరించాల్సిన వ్యూహాన్ని చర్చించారు. కేబినెట్ విస్తరణ వెనువెంటనే బిజెపి రాష్ట్ర సమావేశం జరగడం గమనార్హం. గతంలో రాష్ట్రపార్టీ అధ్యక్షుడుగాను, నితీశ్ కేబినెట్‌లో మంత్రిగాను రెండుపదవుల్లోకొనసాగారు. బిజెపి చీఫ్‌గా ఉన్న సామ్రాట్‌చౌదరిస్థానంలో ఆయన వచ్చారు. సామ్రాట్‌చౌదరికి డిప్యూటి సీఎంగా రావడంతో ఆయన రాజీనామాచేసారు. ఎన్డీయే కూటమిని సమన్వయంచేసుకుంటూ ఎన్నికల్లో తన వ్యూహపటిమను నిరూపించాల్సిన అవసరం జైస్వాల్‌కు వెన్నంటి ఉంటుందని పార్టీ సీనియర్లు చెపుతున్నారు.

అసెంబ్లీలో పాన్ ఉమ్మిన ఎమ్మెల్యే..

పిలిచి వార్నింగ్ ఇచ్చిన స్పీకర్!

సిబ్బందితో కలిసి శుభ్రంచేసిన సభాపతి

లక్నో, మార్చి 4: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం ఒక సంఘటనపైస్పీకర్ సీరియస్ అయ్యారు. ఓ ఎమ్మెల్యే సమావేశాలు జరుగుతుండగానే పాన్‌మసాలా నమిలి హాలులోనే ఉమ్మేశాడు. లంచ్ విరామంలో అది గమనించిన స్పీకర్ సతీష్‌మహానా సిబ్బందితోకలిసి శుభ్రం చేసారు. లంచ్ తర్వాత సెషన్‌ప్రారంభంకాగానే ఉమ్మివేసిన ఘటనపై సీరియస్‌గా స్పందించారు. సభ్యులు సభాప్రాంగణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలనికోరారు. అసెంబ్లీ హాలులో ఉమ్మివేసిన ఎమ్మెల్యే ఎవరో తనకు తెలుసనని విడియోలో చూసానన్నారు. ఆ ఎమ్మెల్యే తనకు తానుగా తన దగ్గరుకువచ్చి వివరణ ఇవ్వాలని లేదంటే తాను తనఛాంబర్‌కు పిలవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సభలో మరోసారి ఇలా జరక్కూడదని అందరూ బాధ్యతగా ఉండాలని కోరారు. విధాన సభ హాల్‌లో ఈ ఉదయం జరిగిన ఒఘటన మీకు చెప్పాలి. సభ్యుల్లో ఒకరు పాన్‌మసాలా నమిలి అక్కడే ఉమ్మేశారు.

విషయం తెలియగానే నేను స్వయంగా వెళ్లి సిబ్బందితోకలిసిశుభ్రంచేసాను. అక్కడ ఉమ్మేసిన ఎమ్మెల్యే ఎవరో నేను విడియోలోచూసాను. ఆయన తనంతట తానుగా నాదగ్గరకు వచ్చి వివరణ ఇవ్వాలి. లేదంటే నేనే పిలవాల్సి వస్తుందని స్పీకర్ అన్నారు. ఇకనుంచి ఎవరైనా అలాచేయడంగమనిస్తే వెంటనేఅడ్డుకోవాలని, అసెంబ్లీని శుభ్రంగాఉంచడం మనందరి భాధ్యత అన్నారు.

మద్యం మత్తులో దూషించాడని డ్రైవర్‌కు దేహశుద్ధి చేసిన అసోం మాజీ సిఎం కుమార్తె

గౌహతి, మార్చి 4: మద్యం మత్తులో తనను దూషించిన డ్రైవర్‌కు అస్సాం మాజీ సిఎం కుమార్తె దేహశుద్ధి చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తమ డ్రైవర్ మద్యం మత్తులో తనను దూషించాడని ఆరోపస్తూ అస్సాం మాజీ సిఎం ప్రఫుల్లకుమార్ మహంత కుమార్తె డ్రైవర్‌పై తీవ్రంగా విరుచుకుపడుతూ చెప్పుతోకొట్టారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్వార్టర్లలో ఆమె అతడిని కొడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఆమె మాట్లాడుతూ ఆ డ్రైవర్ తమ వద్ద చాలా కాలంగా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. అతను ఎప్పుడూ మద్యం మత్తులో ఉండి తనను దుర్భాషలాడుతూ, వేధిస్తుంటాడని అన్నారు. అయినా కూడా అతడికి ఉన్న సమస్యల వల్ల అలా ప్రవర్తిస్తాడని తాము సహనంతో ఉంటామని, అలా ప్రవర్తించవద్దని ఎన్నిసార్లు చెప్పినా అతడిలో ఎటువంటి మార్పు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. తను ఇంట్లో ఇండగా తలుపును గట్టిగా బాదుతూ బయటకు రావాలని దూషించాడని తెలిపారు. అందువల్లే అతడికి తగిన బుద్ధి చెప్పానని అన్నారు. అయితే డ్రైవర్ ప్రభుత్వ ఉద్యోగినా లేదా వ్యక్తిగతంగా ఏర్

దర్జాగా చెరువుల ఆక్రమణ

సిమెంట్ కంపెనీ భూ దందా తెర వెనుక కూటమి నేత జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

అనకాపల్లి, మార్చి 4, ప్రభాత వార్త :

కశింకోట మండలం, గొబ్బూరు గ్రామంలో రెండు చెరువులను ఒక సిమెంట్ కంపెనీ యాజమాన్యం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిందంటూ ఈ మేరకు గ్రామానికి చెందిన బుద్ధ వెంకటరమణ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గ్రామంలో గల గైరమ్మ చెరువును సిమెంట్ కంపెనీ ఆక్రమించుకున్న విషయం గ్రామస్తులు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనిపై వీఆర్వో, సర్వేయర్ వచ్చి పరిశీలించి ఆక్రమణ జరిగినట్లు తేల్చారు. చెరువు స్థలంలో వేస్తున్న రోడ్డు

పనులు నిలుపుచేసి వారు వెళ్లిపోయారు. ఈ దశలో కూటమి నాయకుడు ఒకరు రంగప్రవేశం చేసి నేను చూసుకుంటానని భరోసా ఇవ్వడంతో సిమెంట్ కంపెనీ మళ్లీ పనులు మొదలు పెట్టింది. అలాగే కిత్తయ్య చెరువులో సుమారు 40 సెంట్లు కబ్జా చేసి బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు. ఈ ఆక్రమణను కూడా రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి నిజమని తేల్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు చెరువులు ఆక్రమణ చట్ట విరుద్ధమని తెలిసినప్పటికీ యధేచ్ఛగా ఆక్రమణలు జరుగుతుండడం వెనుక కూటమి నాయకుని భరోసా కారణంగా తెలుస్తోంది. మండల రెవెన్యూ అధికారులు కూడా చేతులు ఎత్తివేయడంతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా కొందరు కూటమి నాయకులు సిమెంట్ కంపెనీ యాజమాన్యం తో చేతులు కలపడం పట్ల కూటమి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కంపెనీ యాజమాన్యం కూడా మా ప్రభుత్వం ఇది...మమ్మల్ని ఎవరేం చేయగలరని వాఖ్యానిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కూడా చర్యలు తీసుకోకుంటే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని గ్రామస్తులు చెబుతున్నారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్.

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురజాడ కళాక్షేత్రం వేదికగా జరుగునన్నారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల తరఫున చేపట్టాల్సిన ఏర్పాట్లపై మార్గదర్శనం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నిబంధనలకు అనుగుణంగా మహిళా దినోత్సవం నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్రీడా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. మహిళా సంఘాలు, ఎన్జీవోలకు ప్రాధాన్యత కల్పించి వారిని కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. బ్యాంకర్లు పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ రుణాల మంజూరుపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ తదితర శాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పోలీస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, విద్యాశాఖ , క్రీడలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రంలో తీవ్ర అస్వస్థకు గురైన ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని..

ఎలమంచిలి , మార్చ్ 04, ప్రభాతవార్త:

పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసినందుకు ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థిని ఎం క్రాంతి పరీక్షలకు హాజరుకాగా పరీక్షలు ప్రారంభమైన కొద్దిసేపటికి తీవ్ర అస్వాస్థకు గురై వాంతులు అవ్వగా స్థానిక ఏఎన్ఎం వైద్యం అందించగా అప్పటికి తగ్గకపోవడంతో వెంటనే కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ , పట్టణ ఏ ఎస్ ఐ నాయుడు బాబు విద్యార్థినిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు క్రాంతికి వైద్య చికిత్స అందించారు.

ఈపీడీసీఎల్ లైన్ మెన్‌కు జాతీయ అవార్డు

విశాఖపట్నం, చింతూరు, మార్చి 4, ప్రభాతవార్త:

ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్ గా అత్యుత్తమ పనితీరు కనబరచిన చింతూరు లైన్ ఇన్స్పెక్టర్ కె.గణేష్ జాతీయస్థాయిలో ఉత్తమ లైన్మెన్ అవార్డు ను సాధించారని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమ, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు ఎంతో శ్రమిస్తున్న లైన్మేన్ల సేవలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలిపేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో థాంక్ ఏ లైన్మేన్ పేరిట లైన్మేన్ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా మార్చి 4న నిర్వహిస్తోందని సీఎండీ తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని సర్కిళ్లలో లైన్మెన్ దివస్ ను ఘనంగా నిర్వహించామని తెలిపారు. వర్షాలు, వరదలు, తుఫాన్ వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకితభావంతో రేయింబవళ్ళు పని చేస్తూ విద్యుత్ వెలుగులు అందించేందుకు కృషి చేస్తున్న లైన్మేన్లకు సీఎండీ లైన్మేన్ దివస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేసేందుకు ఈపీడీసీఎల్ అన్ని చర్యలు తీసుకుంటోందని లైన్మేన్లు విధి నిర్వహణలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన లైన్మేన్ దివస్ కార్యక్రమంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ లైన్మేన్ గా అత్యుత్తమ పనితీరు కనబరిచి ఉత్తమ లైన్మేన్ అవార్డు ను అందుకున్న కె.గణేష్ తో పాటు, ఉత్తమ లైన్మేన్లు గా ప్రశంసలు పొందిన అనకాపల్లి సర్కిల్ కు చెందిన బి.మాణిక్యాలరావు, పార్వతీపురం సర్కిల్ పి.సింహాచలం కు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ లైన్మేన్లకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖ సర్కిల్ నుండి చింతూరుకు చెందిన ఎల్ ఐ గణేష్ కు చింతూరు మండలంలో వరదల సమయంలో అయన చేసిన అత్యుత్తమ సేవలు మరియు 22 సంవత్సరాల సర్వీసులో చేసిన ఉత్తమ సేవకు గుర్తింపుగా ప్రభుత్వం ఉత్తమ సేవకులుగా గుర్తించి లైన్ మాన్ దివాస్ అవార్డు తో పాటు హై ఫర్ఫామింగ్ అవార్డు ఇచ్చి సత్కరించింది. గణేష్ 2003 లో జే ఎల్ యం గా చర్ల లో పోస్టింగ్ పొంది,2008 ఏ ఎల్ యం గా చింతూరు లో సేవలు అందించి 2010లో ఎల్ యం గా కూనవరంలో ఉద్యోగున్నతి పొంది 2018 ఎల్ ఐ నెల్లిపాక తర్వాత మళ్ళీ చింతూరులో ఉత్తమ సేవలు అందించారు.అయన చేసిన ఉత్తమ సేవకుగాను దివాస్ అవార్డు కు ఎంపికైనాడు.అవార్డు పొందిన ఎల్ ఐ గణేష్ ను చింతూరు కు చెందిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఎ డి,ఎఇ,సబ్ ఇంజినీర్, ఇతర అధికారులు విద్యుత్ ఉద్యోగులు అభినందించారు

ఏసిఏ- వీడిసిఎ స్టేడియంలో రెండు ఐపీఎల్ 2025 మ్యాచ్‌లు

(7వ పేజీ నుంచి తరువాయి)

ఇచ్చినప్పుడు అభిమానుల నుండి వచ్చిన ఉత్సాహభరితమైన ఆదరణను తనకు ఎంతో గుర్తు ఉందని తెలిపారు. ఆటగాళ్లకు ప్రేక్షకులకు ఒక అగ్రశ్రేణి అనుభవాన్ని అందించడానికి, ఏ సి ఏ స్టేడియం యొక్క మౌలిక సదుపాయాలకు గణనీయమైన నవీకరణలను చేపట్టిందని. రిఫ్రెష్ చేసిన సీటింగ్, మెరుగైన ఎలివేటర్ యాక్సెస్, 64 మందిని తీసుకెళ్లే సామర్థ్యం, ??ప్రత్యేక మెట్ల మార్గాలు, 34 ప్రత్యేకమైన వీఐపీ బాక్స్‌లు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రీమియం కార్పొరేట్ బాక్స్, పునరుద్ధరించిన బాహ్య, కొత్త ఎల్ఈడి ఫ్లడ్‌లైట్లు, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు మరియు ఆధునికీకరించిన ప్లేయర్ డ్రెస్సింగ్ రూమ్‌లతో సహా మెరుగుపరిచామని వివరించారు. స్టేడియంలో అవసరమైన అన్ని క్రికెట్ మౌలిక సదుపాయాలు ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని మ్యాచ్‌లకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడానికి మార్గం సుగమం చేయడంపై దృష్టి సారించింది అని ఆయన పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా, తాము మరిన్ని ఉన్నత-ప్రొఫైల్ గేమ్‌లను ఆడించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ మ్యాచ్‌ల సమయంలో ట్రాఫిక్ ను నియంత్రించడం పార్కింగ్ చేయడానికి సమగ్ర చర్యలు అమలులో ఉన్నాయని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆన్‌లైన్ టికెటింగ్‌తో పాటు ఫిజికల్ టికెట్ రిడెంప్షన్ కౌంటర్ కూడా అందుబాటులో ఉంటుందని ఆయన ధృవీకరించారు. నకిలీ టిక్కెట్ల విక్రయాలకు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు

గత ప్రభుత్వ మద్యం పాలసీపై విచారణ జరిపించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

జరిగిన అవినీతిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లారు. వైసీపీ ప్రభుత్వం అరాచకంగా చేసిన విధ్వంసకర పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ చిన్న భిన్నమయ్యాయి అని చెప్పారు. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖను తమ ఆర్థిక దోపిడీకి అడ్డంగా మార్చుకుందని ఆరోపించారు. మద్యం షాపుల్లో జే బ్రాండ్లు తప్ప వేరే మద్యం అమ్మకాలకు పెట్టలేదు. ప్రజలు వేరే బ్రాండెడ్ కావాలన్నా బలవంతంగా జే బ్రాండ్లు ఇచ్చారు తప్ప మంచి మద్యాన్ని విక్రయించలేదు. అలాంటి శాఖను కాపాడ్డానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నారా లోకేష్ మద్యంపై కొత్త పాలసీ అమలు చేసినందుకు వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. అలాగే గత ముఖ్యమంత్రి ఆర్థిక దోపిడీ కోసం ఎక్సైజ్ శాఖను తమకు అనుకూలంగా మార్చుకొని ఎంత ఇబ్బంది పెట్టారో అనే కొన్ని విషయాల్ని ప్రస్తుత ఎక్సైజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు. మద్యం తయారు చేసే కంపెనీల దగ్గర నుంచి బిల్లులు లేకుండా కొన్ని వందల లారీలు మద్యం దుకాణాలకి వచ్చింది వాస్తవమా? కాదా? తేల్చాలన్నారు. మద్యం రవాణా చేసే కంపెనీలు ట్రాన్స్పోర్ట్ రూ.18 ఉంటే ఒకేసారి రు.36 పెంచారని వివరించారు. ఈ రవాణా నిర్వాహకుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకున్నారనీ, దీనిపై విచారణ చేయాలని కోరారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు జరిగిన మద్యం విక్రయాల కలెక్షన్ బ్యాంకు వారు తీసుకుని వెళ్లేవారు, 9 తర్వాత 11:30 గంటల వరకు జరిగే మద్యం అమ్మకాల నగదును కొంతమంది కలెక్షన్స్ బాయ్స్ వచ్చి తీసుకుని వెళ్లేవారు, ఈ అమౌంట్ ప్రభుత్వానికి వెళ్లిందా? వారి సొంత జోబుల్లోకి వెళ్లిందా? అనే విషయంపై విచారణ చేయాల్సి ఉందని కోరారు. లిక్కర్ షాపులకు మ్యాన్ పవర్ సప్లై ఒకరికి ఇవ్వకుండా రెండు మూడు విభాగాలుగా విభజించి ఏర్పాటు చేశారు. ఈ మాన్ పవర్ సప్లయర్స్ దగ్గర నుంచి కూడా నెలవారీ మామూళ్లు తీసుకున్నారనే వివరాలు సంబంధిత వ్యక్తులను విచారిస్తే నిజ నిజాలు బయటకు వస్తాయని వంశీకృష్ణ శ్రీనివాస్ వివరించారు. మద్యం తీసుకొచ్చే అట్టపెట్టెలు కూడా వదలకుండా దోచుకున్నారని అసెంబ్లీలో తెలిపారు. వీటన్నిటి పైన క్షుణ్ణంగా విచారణ జరిపి మూల కారకులైన వారందరపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మాధవ్‌కు 'ఎమ్మెల్సీ' చాన్స్?!

(7వ పేజీ నుంచి తరువాయి)

మాధవ్ కు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మాధవ్ గతంలో ఎమ్మెల్సీగా పనిచేశారు. మాధవ్ తండ్రి పి.వి.చలపతిరావు బిజెపికి కురువృద్ధునిగా ఎన్నో సేవలు అందించారు. అలాగే మాధవ్ కూడా విద్యావంతుడు కావడంతో భారతీయ జనతా పార్టీ వీరి కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవును బిజెపి తరఫున బరిలోకి దించి, విజయం కట్టబెట్టడానికి ఆ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

17 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

విశాఖపట్నం, మార్చి 04. ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 17 నుంచి ప్రారంభం కాదు. ఈ పరీక్షలు ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా డిఇఓ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని అర్బన్ ప్రాంతంలో 98, గ్రామీణ ప్రాంతంలో 56 వెరసి మొత్తం 134 కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు 134 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 28,523, ఓపెన్ విద్యార్థులు 1,404 కలిపి మొత్తం 29,997 మంది హాజరవుతున్నారని పేర్కొన్నారు. వారిలో బాలలు 15,094 మంది కాగా, బాలికలు 13,429 మంది ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు, ఓపెన్ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కాంపోజిట్, ఒకేషనల్ కోర్సులకు 9.30 నుంచి 11.30 గంటల వరకు సమయం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సమన్వయం వహించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించటంలో పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా డీఈవో విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ తరగతులు

విశాఖపట్నం మార్చి 4, ప్రభాతవార్త:

ఆంధ్ర విశ్వవిద్యాలయం బోధ నేతర సిబ్బందికి విభిన్న విభాగాలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తానని వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. మంగళవారం అకడమిక్ సెనేట్ మందిరంలో వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, సూపరిండెంట్ లు తదితర విభాగ అధిపతులతో ఆయన సమావేశం అయ్యారు. పరిపాలన విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి విదులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పరిరక్షిస్తూ, మరింత పెంపొందించే దిశగా ప్రతి ఉద్యోగి పని చేయాలని సూచించారు. అత్యుత్తమమైన విదానాలను విశ్వవిద్యాలయంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. వీటిని ఇతరులు అనుసరించే విధంగా ఇక్కడ ఉద్యోగుల పనితీరు ఉండాలని సూచించారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో మరింత వేగంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఉద్యోగి, తమ వంతు సహకారం కృషి అందిస్తేనే ఈ ఉత్సవాలు విజయవంతం అవుతాయని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి దీనిలో భాగస్వాములు కావాలని చెప్పారు. త్వరలో విభాగాల వారీగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం, సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏయు రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధన%శీ%జయరావు తదితరులు పాల్గొన్నారు.

'బ్లూ ఫ్లాగ్' సర్టిఫికెట్ పొందడం.. అంత సులువేం కాదు

(7వ పేజీ నుంచి తరువాయి)

కఠిన తరమైన పరీక్షలను ఎదుర్కొని విశాఖలోని రుషికొండ ఆర్కే బీచ్ ఈ బ్లూ ఫ్లాగ్ సర్టిఫికెట్ను దక్కించుకుంది. దీంతో రుషికొండ బీచ్కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చింది. కానీ ఎంతో కాలం ఈ ఆనందం నిలవలేదు. పర్యాటక శాఖ అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరి కారణంగా రిషికొండ బీచ్ లో పర్యావరణం, పారిశుధ్య ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ మనకు లభించింది అన్న గొప్పతనాన్ని కూడా గుర్తించకుండా పర్యాటకశాఖ అధికారులు, ఈ బీచ్ ను గాలికి వదిలేశారు. ఇది గమనించిన సదరు డానిష్ సంస్థ ఈ బీచ్కు బ్లూ ఫ్లాగ్ హోదాను తొలగించింది. ఇది చిన్న విషయం కాదు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశాఖకు జరిగిన అవమానంగా భావించాలి. ఇప్పటికైనా అధికారులు ఈ బ్లూ ఫ్లాగ్ బీచ్ పై ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరంతో పాటు, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వరుస ప్రమాదాలపై

హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్య తగదు

కాంట్రాక్టర్ చొరవ తీసుకుని దుమ్ము, ధూళి నివారించాలి.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి:

పాడేరు,మార్చ్4,ప్రభాత వార్త

లమ్మసింగి నుండీ వయా జి.మాడుగుల పాడేరు మీదుగా ఎన్ హెచ్ 516 ఈ హైవే రోడ్డు పనులు లో దుమ్ము ధూళి పొగతో కూడుకుని రోడ్డు పక్కన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. శ్వాస కోశ రోగులు,వృదులు,గర్భిణీలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారనీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో మరణాలు మృతి చెందారనీ అలాగే ఒకవైపు అధిక దుమ్ము లేవడం వల్ల వాహనదారులు రోడ్డు కనిపించక నిత్యం చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ రోడ్ మార్గం లో చింతపల్లి,జి.మాడుగుల మండలం లో ఉన్నత అధికార్లు నిత్య ప్రయాణం సాగిస్తున్నారనీ.కానీ జోక్యం చేసుకుని నివారించే చర్యలు తీసుకోవడం లేదన్నారు ప్రయాణికులకు రోడ్డు పక్కన ఉన్న గ్రామాలకు రాకపోకలు జరుగుతున్న వాహన దారులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కనీసం రోడ్లకు నీళ్లు తడిపితే దుమ్ము లెగకుండా ఉండే చర్యలు కూడా అరకొరగా ఉంది. గ్రామాల్లో ప్రజలు సంత కార్యక్రమాలకు, ఆసుపత్రికి, ఇతర వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రోడ్ మార్గం లో ప్రయనంకు సహకారం అందించాలని అధికారాలకు అయన కోరారు. జాతీయ రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారాలకు కోరారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే తీవ్రమైన ఆందోళన చేస్తామని అప్పలనరస హెచ్చరించారు.

పోలీస్ స్టేషన్లలో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

రాజవొమ్మంగి, మార్చి 04, ప్రభాత వార్త

మంగళవారం రాత్రి రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. రికార్డులన్నీ తనిఖీలు చేసి పెండింగ్ కేసులు లేకుండా చూ డాలని సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడుకు సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. భద్రతా ఏర్పాట్లుపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది సూచించారు. ఈకార్యక్రమంలో . ఎస్పీ అమిత్ బర్దర్, డిఎస్పీ సాయి ప్రశాంత్, రాజవొమ్మంగి సి. ఐ. సన్యాసినాయుడు, జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో కష్టపడిన ప్రతి కూటమి సభ్యులకూ కృతజ్ఞతలు...శ్రీకాంత్.

ఎటపాక: మార్చి 4 (ప్రభాత వార్త):

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నిక ల్లో ఎమ్మెల్సీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కూటమి సభ్యులకు ఐ.టి. డి.పి మండల ఇన్చార్జి బాచి నేని శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఫలితాలలో అత్యధిక మెజార్టీతో గెలుపు కు కారణమైన నియోజకవర్గ పట్టబద్రుల ఓటర్లకు 12 మంది బూత్ ఇన్చార్జి , 30 ఓటర్స్ పిఓసి వారియర్స్ మండల అధ్యక్షులకు, క్లస్టర్ ఇంచార్జిలు , బూత్ ఇంచార్జ్ లకు పేరుపేరునా నా ప్రత్యేకమైన ధన్యవాదాలు అని అన్నారు.ఇదే తరహా లో అందరు కలసి సమన్వయం తో అని చేస్తే ప్రతి విజయం మనదే అని ఆశ భావం వ్యక్తం చేశారు

ఎమ్మెల్సీ ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపుపై హర్షం

పాడేరు,మార్చ్4,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు కి బలపరిచి ఓటు వేసి గెలిపించిన ఉత్తరాంధ్ర శాసనమండలి పరిధిలోగల గిరిజన సంక్షేమ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయుని మిత్రాధులందరికీ పేరుపేరునా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కంబిడి. నీలకంఠం. ఎం.శోభన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం. విశాఖ ఉమ్మడి జిల్లా(అల్లూరి సీతారామరాజు). ఎమ్మెల్సీ గా ఎన్నిక కాబడిన గాదె శ్రీనివాసులు నాయుడు గెలుపునకు శ్రమించిన మిత్ర సంఘాలు (ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం,పి ఆర్ టి యు. మరియు బి టి ఏ)సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. సూర్యనారాయణ, విశాఖ పట్నం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం. జిల్లా గౌరవ అధ్యక్షులు కే రామారావు, ప్రధాన కార్యదర్శి ఎం శోభన్ బాబు,బి టి ఏ అధ్యక్షులు వి వెంకటరమణ, (సలీం) పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే దేముడు నాయుడు,,వి లలిత. కే సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ సమస్యలపై 6న ఛలో విజయవాడ

రాజవొమ్మంగి, మార్చి 04, ప్రభాత వార్త

ఆశవర్కర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ ఈనెల 6 తేదీన తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంపై మంగళవారం జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా. యామినిప్రియకు ఆశవర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కోపూరి చంద్రావతి ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ వినతిపత్రాన్ని ఇచ్చారు. తమ సమస్యలను వినతిపత్రంలో వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న ఆశ వర్కర్లందరికి కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, గత వైసిపి ప్రభుత్వం 24 ఫిబ్రవరి నెలలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వంతో జరిపిన చర్చల్లో ఇచ్చిన హామీల మినిట్స్ కాపీని ప్రభుత్వం తక్షణమే జీవో రూపంలో విడుదల చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గల 30 సంవత్సరాలుగా ఎనలేని సేవలందిస్తున్న గిరిజన ఆశ వర్కర్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 05 మార్చి 2025

6న విశాఖకు సీఎం చంద్రబాబు రాక

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 6వ తేదీన విశాఖకు రానున్నారు. ఐదవ తేదీ రాత్రి 9: 25 గంటలకు ఢిల్లీలో బయలుదేరి అదే రోజు రాత్రి 11.40 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. 11: 45 కు అక్కడి నుంచి బయలుదేరి 12.05 గంటలకు రామ్ నగర్ లోని పార్టీ కార్యాలయం చేరుకుంటారు. ఆ రాత్రి అక్కడే బస చేసి మర్నాడు నగరంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ముఖ్యంగా ఎన్టీఆర్ పెద్దల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాసిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమం గీతం కాలేజీ ఆడిటోరియంలో జరగబోతోంది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేత

విశాఖపట్నం, మార్చి 04, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వివిధ చోట్ల గ్రాడ్యుయేట్, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడటం, ఇతర ప్రక్రియలు ముగియటంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎత్తివేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం సాయంత్రం తెలిపారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అన్ని కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

'బ్లూ ఫ్లాగ్' సర్టిఫికెట్ పొందడం.. అంత సులువేం కాదు

ప్రతిష్టాత్మక 'బ్లూ ఫ్లాగ్'కు నిర్లక్ష్యపు మరక పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త:

దేశంలోని సముద్ర తీర ప్రాంతాలను పర్యాటకుల ఆహ్లాదం కోసం ఆయా ప్రభుత్వాలు బీచ్ లను తీర్చిదిద్దుతూ ఉంటాయి. దీనివలన స్వదేశంలోని పర్యాటకులే కాకుండా, విదేశీ పర్యాటకులు కూడా ఆయా బీచ్లకు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీనివలన ఆయా ప్రభుత్వాలకు అధిక మొత్తంలో ఆదాయం కూడా లభిస్తూ ఉంటుంది. బీచ్ లలో పరిశుభ్రత, కనీస సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ అనే ఒక డానిష్ సంస్థ బీచ్లకు 'బ్లూ ఫ్లాగ్' సర్టిఫికెట్లు మంజూరు చేస్తూ వస్తోంది. బీచ్కు ఈ సర్టిఫికెట్ను ప్రధానం చేయడానికి ముందు, సంస్థ దానిని 33 కఠినమైన ప్రమాణాలను పరిశీలిస్తుంది. పర్యావరణం, నీటి పీ.హెచ్ విలువ, పర్యావరణ నిర్వహణ, భద్రత, సేవలు వంటి 33 సౌకర్యాలుంటే బీచ్లు ఈ సర్టిఫికెట్ను పొందుతాయి. భారత్లో ఇప్పటివరకు 11 బీచ్లు 'బ్లూ ఫ్లాగ్' ట్యాగ్ లనుపొందాయి. ఇంతటి

తరువాయి 6లో..

ఏసిఏ- వీడిసిఎ స్టేడియంలో రెండు ఐపీఎల్ 2025 మ్యాచ్‌లు

ఢిల్లీ క్యాపిటల్స్ ఈనెల 24 , 30 తేదీల్లో

విశాఖపట్నం, మార్చి 4. ప్రభాతవార్త

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 యొక్క రాబోయే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి) ఫ్రాంచైజీకి చెందిన రెండు మ్యాచ్‌లకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మ్యాచ్‌లు మార్చి 24 , మార్చి 30 తేదీల్లో నగరంలోని ఏసిఏ- వి డి సి ఏ స్టేడియంలో జరుగుతాయి అని తెలిపారు. మార్చి 24వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)తో విశాఖపట్నంలో జరిగే డే-నైట్ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుందని డిసి

ప్రకటించారు. దీని తరువాత, వారు మార్చి 30వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్ హెచ్)తో తలపడతారు అని తెలిపారు, మ్యాచ్ మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రారంభమవుతుంది అని పేర్కొన్నారు. వరుసగా రెండవ సంవత్సరం, విశాఖపట్నం ఢిల్లీ క్యాపిటల్స్‌కు సెకండరీ హోమ్ వేదికగా పనిచేస్తుంది అని అని . గతంలో చెన్నై సూపర్ కింగ్స్ (సి ఎస్ కె) తోపాటు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన డి సి మ్యాచ్‌లకు నగరం ఆతిథ్యం

తరువాయి 6లో..

మాధవ్‌కు 'ఎమ్మెల్సీ' చాన్స్?!

బిజెపి అభ్యర్థిగా మాధవ్ కు అవకాశం నిర్ణయం ప్రకటించనున్న కూటమి పార్టీలు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఎన్నికల్లో ఐదుగురుకి ఎమ్మెల్సీ పదవులు దక్కనున్నాయి. ఇప్పటికే కూటమి పార్టీలు పలు దఫాలుగా సమావేశమై అభ్యర్థులు ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ పివిఎన్

తరువాయి 6లో..

దటీజ్.. అనూరాధ

- తండ్రికి తగ్గ తనయ
- ఢిల్లీ లో మహిళా దినోత్సవ వేడుకల్లో సత్తా చాటిన వైనం

అనకాపల్లి, మార్చి 4, ప్రభాత వార్త :

రాజకీయాల్లో నాయకులు తమ కుమారులను వారసులుగా తీసుకువస్తారు. కుమార్తెలను వారసులుగా చూడడం అరుదు. ఒక మామూలు రైతు కుటుంబం నుంచి వైసీపీ లో నాయకునిగా, ఎమ్మెల్యే గా, ఉప ముఖ్యమంత్రి గా ఎదిగిన బూడి ముత్యాలనాయుడు జిల్లాలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. యువ రాజకీయ నాయకులకు ఆయన ఒక స్ఫూర్తి. ఆయన కుమార్తె అనూరాధ కూడా తండ్రి బాటలోనే రాజకీయ రంగప్రవేశం చేసి అనతికాలంలోనే తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. తండ్రి రాజకీయ

లక్షణాలను పుణికి పుచ్చుకుని స్వతంత్రంగా ఎదుగుతున్న మహిళ ఆమె. జెడ్పీటీసీ సభ్యురాలిగా, వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సత్తా చాటుతున్నారు. ఢిల్లీలో ఈనెల 4, 5 తేదీల్లో కేంద్ర పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత సెమినార్ కు అనూరాధ కు ఆహ్వానం అందడం గొప్ప విషయం. రాష్ట్రంలో ముగ్గురు జెడ్పీటీసీ సభ్యురాలను ఎంపిక చేయగా అందులో అనూరాధ ఒకరు కావడం విశేషం. ఈ సెమినార్ లో పాల్గొని రాష్ట్రంలో మహిళల తరపున ప్రాతినిధ్యం వహించిన అనూరాధ పై మాడుగుల నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ తరగతులు

వర్సిటీ ప్రతిష్టను పరిరక్షించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంది

అత్యుత్తమ విధానాలను అమలు చేస్తాం

ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్ వెల్లడి

- 6వ పేజీలో

పరీక్షా కేంద్రంలో తీవ్ర అస్వస్థకు గురైన ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని..

- వార్త 6లో..

గత ప్రభుత్వ మద్యం పాలసీపై విచారణ జరిపించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి



విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త:

గత వైసిపి ప్రభుత్వం హయంలో మద్యం పాలసీలో జరిగిన అవినీతి, అక్రమాలను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీలో ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో

తరువాయి 6లో..

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్.

- 6వ పేజీలో

'సర్వే'లు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

6 లో..

ఈపీడీసీఎల్ లైన్‌మెన్‌కు జాతీయ అవార్డు

6 లో..

నకిలీ పోలీస్‌ను నమ్మొద్దని ప్రజలకు పోలీసులు వినతి

విశాఖపట్నం, మార్చి 4 ప్రభాతవార్త

పోలీస్ అని చెప్పి మోసాలకి పాల్పడుతున్న వ్యక్తిని ఎంవిపి పోలీసులు అదుపులోకి తీసుకున్నా రని ద్వారక ఏసిపి అన్నేపు నరసింహమూర్తి తెలిపారు. మం గళవారం ఎంవిపి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ సీజ్ వాహనాలు ను ఇప్పిస్తనని ప్రజలను మోసం చేసిన బాజీ జంక్షన్‌లో ఉంటున్న లోచన్ కుమార్‌ను అరెస్ట్ చేసామని తెలిపారు లొచన్ కుమార్ అనే వ్యక్తికి గతంలోలో గోపాలపట్నం, ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో పలు కేసులు నమోదు అయి ఉన్నా యని తెలిపారు ఇలాంటి వ్యక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండా లని కోరారు గతంలో పోలీసు అధికారులతో తీసుకున్న ఫోటోలు పేపర్ క్లిప్పింగ్స్ చూపించి ప్రజలు దగ్గర డబ్బులు వసూలు చేశాడని పోలీస్ సెజ్జ్ వాహనాలు ఇప్పిస్తా మని నమ్మబలికి సుమారు 69000 వసూలు చేశాడని వాటిని రికవరీ చేశామని చెప్పారు. అపరి చితుల వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎసిపి అన్నెపు నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు ఇలాంటి వ్యక్తులు పట్ల పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు ఈ సమావేశంలో ఎంవిపి పోలీస్ స్టేషన్ సిఐ జె.మురళి, ఎస్సై ధనుంజయ నాయుడు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా ర్థులకు వైజ్ఞానిక విజయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం సైన్స్ ఎక్స్ పో - 2025ను కనుల పండుగగా నిర్వహించారు. నేషనల్ సైన్స్ డే (జాతీయ సైన్స్ దినోత్సవం) సందర్భంగా స్థానిక ఆశీల్ మెట్ట -3 శ్రీ చైతన్య పాఠ శాలలో జాతీయ సైన్స్ దినోత్సవా న్ని నిర్వహించారు. ఈ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూరో సర్జరీ విభాగాధిపతి డా.ప్రేమ్ జిత్ రే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతరత్న, నోబుల్ బహుమతి గ్రహీత అయిన సర్ సి.వి.రామన్ 1928ఫిబ్రవరి 28న ఎఫెక్ట్ ప్రయోగం ధృవపరిచిన రోజును జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నామని,ప్రతీ ఏడాది ఒక్కో థీమ్ తో జాతీయ సైన్స్ దినోత్సవం ను జరుపుతుంటారని, ఈ 2025 వ సంవత్సరం లో "వికసిత భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్ లో గ్లోబల్ లీడర్ షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" అనే థీమ్ తో సైన్స్ దినోత్సవంను జరుపుతున్నారని, మానవ జీవిత అభివృద్ధికి విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర సారాంశం ప్రయోగశాలల పరికరాలతో వికసించదు, నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మదించి వేస్తాయని చెప్పిన రామన్ ప్రసంగాన్ని గుర్తు చేస్తూ,విద్యార్థులను కొత్త కొత్త ప్రయోగాలవైపు ప్రేరేపించి సాంకేతిక రంగంలో దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దడమే ఈ సైన్స్ దినోత్సవం యొక్క ప్రాథమిక లక్ష్యమని అందువలన ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జీ.ఎమ్ శ్రీ ఎమ్.వి.సురేష్ విశాఖ రీజనల్ ఇంచార్జ్ అహమ్మద్ అలీ,జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ ఎల్.రాజేష్,జోనల్ అకడమిక్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ వి.రామారావు విద్యార్థులు చేసిన నమూనాలను కొనియాడి,వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ మాధవ నాయుడు,అసిస్టెంట్ డీన్ విజయ్ కుమార్, సి-ఇన్చార్జ్ శ్రీపతి తదితర ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

ముస్లింలకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ర్యాలీ

ఆరిలోవ, మార్చి 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయగోదావరి జిల్లాలు కలిపి ఐదు జిల్లాల్లో సుమారు ఆరు లక్షల మంది ముస్లింలు ఉన్నారని, ముస్లిం మైనారిటీలకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కూటమి ప్రభుత్వానికి ఆరిలోవ ముస్తఫా మసీద్ కమిటీ ర్యాలీ నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన ఎండి నజీర్ కి అవకాశం ఇవ్వాలని మసీద్ అధ్యక్షులు షేక్ యాసిన్ బాబా కోరారు. ప్రభుత్వాలు వస్తున్నాయి.. వెళ్తున్నాయి కానీ ఎవరూ ముస్లిమ్స్ కు ప్రత్యేక స్థానం ఇవ్వడం లేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా విశాఖ చెందిన ఎండి నజీర్ కు ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇచ్చి ముస్లిం ఆకాంక్షను చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు కూటమి పెద్దలు దీర్ఘ దృష్టితో ఆలోచించి న్యాయం చేయాలని ఆరిలోవ ప్రాంతంలో ర్యాలీ చేశారు. ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలేసాతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

గీతంలో నాస్కామ్ కెరీర్ ఫెయిర్‌కు విస్తృత ఏర్పాట్లు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) ఈ నెల మార్చి 5,6 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న కెరీర్ ఫెయిర్‌కు అనూహ్య స్పందన లభించింది. ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి 33,682 మంది యువత తమ పేర్లను నమోదు చేయించుకున్నారని నిర్వాహక కమిటి తెలిపింది. ఈ కెరీర్ ఫెయిర్‌కు ఇంజనీరింగ్ తదితర సాంకేతిక విద్యార్హతలు గల వారితో పాటు ఆర్ట్స్, సైన్స్, ఐటిఐ, పాలుటెక్నిక్ డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు అర్హత కల్పిస్తున్నారు. దాదాపు 50 ప్రముఖ కంపెనీలు ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనున్నాయి. దీని కోసం గీతం విశ్వవిద్యాలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. దాదాపు 200 మంది పైగా విద్యార్థులు, అధ్యాపకులు బృందాలుగా ఏర్పడి కెరీర్ ఫెయిర్‌కు వచ్చేవారికి మార్గదర్శకం చేయనున్నారు. ఈ ఫెయిర్‌లో పాల్గొనే యువత ఆన్‌లైన్‌లో తాము రిజిస్టర్ అయిన వివరాలను గీతంలోని ఇంటర్వ్యూ విభాగాలలో చూపించి ప్రవేశానికి అనుమతి పొందాల్సి ఉంటుంది. అలాగే తమ గుర్తింపు తెలిపే ఆధార్ కార్డును సహితం వెంట తెచ్చుకోవలసిందిగా సూచిస్తున్నారు. వీటితో పాటు తమ విద్యార్హతలను ధృవీకరించే సర్టిఫికేట్‌లను కంపెనీలు ఇంటర్వ్యూ చేసే సమయంలో చూపించాల్సి ఉంటుంది. కాగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యువత రైల్వే స్టేషన్, ఆర్.టి.సి.కాంప్లెక్స్‌ల నుంచి భీమిలీ వైపు వెళ్ళే బస్సుల ద్వారా గీతంను చేరుకోవచ్చునని నిర్వాహక కమిటి సూచిస్తోంది.ఈ కెరీర్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోలసిందిగా గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పాండ్రంగి దివాన్జీ కాలువ దుస్థితి

పద్మనాభం, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలో పాండ్రంగి దివాన్జీ సాగునీటి కాలువ దుస్థితిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు సాగునీటి కాలువ చైర్మన్ రాజాసాగి రవిబాబు అన్నారు. మద్దిగ్రామ సమీపంలో ఉన్న గోస్తనీ నది నుండి తాటితూరు దండు చెరువు వరకు సుమారు పదిహేను కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ కాలువ తుప్పలు, చెట్లుతో మూసుకు పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని గత పది సంవత్సరాల నుండి పట్టించుకొనే అధికారులు, పాలకులు కరవయ్యారని అన్నారు. కాలువకి గతంలో అక్కడక్కడ గండ్లు పడడమే కాకుండా, మద్దిగామం వద్ద ఈ కాలువకి సంబందించి ఉన్న ఆనకట్టు కూడా శిథిలావస్థకి చేరుకొందని అన్నారు. దీంతో పాండ్రంగి, గొట్టిపల్లి, తాటితూరు వరకు ఉన్న సుమారు 1375 ఎకరాల ఆయకట్టుకి ఈ కాలువ ద్వారా సాగునీరు అందడం గగనమవుతుందని ఆరోపించారు.తాము నియమితులయి మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు నీటిపారదల శాఖ ఏ.ఈ. మండలంలో ఉన్న సాగునీటి చైర్మన్లతో చెరువుల సమస్యలపై సమీక్షకూడా నిర్వహించలేదని అన్నారు. అయితే ఈ కాలువ సమస్యలపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతారని అన్నారు.

పది నుండి పొట్నూరు గ్రామదేవత పరదేశమ్మ పండుగ

పద్మనాభం, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలో పొట్నూరు గ్రామంలో పచ్చని పంటపొలాల మధ్య కొలువ దీరిన పరదేశమ్మ పండుగ మహోత్సవాలు ఈనెల 10 నుండి 12 వరకు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు చెప్పారు. పదిన అమ్మవారి తొలేళ్లు, 11సాయంత్రం రథోత్సవం, రాత్రి అనుపోత్సవం,12 న కుంకుమ పూజ, కనుమ పండుగ జరుగుతుందని అన్నారు. అయితే ఈ ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఉత్సవాలకు సహకరించాలని కోరారు.

సంక్రాంతికి వస్తున్నాం చిత్రం విజయవంతం

విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సంబరాలు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

సంక్రాంతికి వస్తున్నాం చిత్రం విజయవంతంగా 50 రోజుల ప్రదర్శించి, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలక్షన్స్ రికార్డు సృష్టించిన సందర్భంగా సంబరాలు వివరాలు వెల్లడించేందుకు జిల్లా,సిటీ వైడ్ వెంకటేష్, రానా ఫాన్స్, విశాఖపట్నం ఆంధ్ర ర్యంలో మంగళవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్య క్రమానికి ముందుగా ముఖ్య అతిథులు శ్రీ వెంకటేశ్వర ఫిలిమ్స్ మేనేజర్ విజయ భాస్కర్, సురేష్ ఫిలిమ్స్ మేనేజర్ వేణుబాబు, వెంకటేష్ బాబు,రానా బాబు ఫ్యాన్స్,గంట్ల శీను బాబు, వెంకటేష్ బాబు,రానా ఫ్యాన్స్ నిర్వాహకులు అర్జీ శంకరరావు,తదితరులు ముందుగా కేక్ భారీ కేకని కట్ చేశారు.ఈ సందర్భంగా 50 రోజులు సినిమా విజయోత్సవం పురస్కరించుకొని లీలామహల్ థియేటర్ సిబ్బందికి నిత్యవసర వస్తువులు పంపిణీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా చేశారు. ఈ సందర్భంగా అతిథులు ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ సంక్రాంతికి వస్తున్నాం చిత్రము జనవరి నెలలో సంక్రాంతి పండుగ సమయంలో విడుదలైన తెలుగు సినిమా.దిల్‌రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ నిర్మించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారని, వెంకటేశ్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించరని,ఈ సినిమా టీజర్‌ను,ట్రైలర్‌ను విడుదల చేసి, సినిమాను ప్రపంచవ్యాప్తంగా జనవరి 14న థియేటర్‌లలో విడుదల చేశారని,సంక్రాంతికి వస్తున్నాం సినిమా విడుదలైన మూడు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి, 17 రోజులలోనే రూ.303 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను వాసులు చేసిందన్నారు.కార్యక్రమములో పిల్లి శంకర రావు, కృష్ణ ఏఎన్ఆర్, మోహన్ బాబు సంఘాల నాయకులు మన్యాల శ్రీనువాసు, గణేష్,దిబ్బ శంకరరావు, రాజు పాల్గొన్నారు.

శిక్షణా స్క్వాడ్రన్ ఫుకెట్ డీప్‌కు చేరుకున్న భారత నౌకాదళం

స్వాగతం పలికిన థాయిలాండ్ సీ పోర్ట్

విశాఖపట్నం, మార్చి 4 ప్రభాతవార్త

మొదటి శిక్షణా స్క్వాడ్రన్ శిక్షణలో పాల్గొ నేందుకు భారత నావికాదళం థాయిలాండ్ సీ పోర్టుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా (1 టీఎస్) సౌత్ ఈస్ట్ ఆసియాకు, ఐఎన్ ఎస్ శార్దూల్, ఐఎన్ఎస్ సుజాత ఐసిజిఎస్ వీర పాల్గొన్నాయి. ఈనెల 1న థాయిలాండ్‌లోని ఫుకెట్ డీప్ సీ పోర్ట్ వద్ద. ఓడలు ఆర్ టి ఎన్ బ్యాండ్ అభిమానుల కోలాహలం మధ్య రాయల్ థాయ్ నేవీ ఘన స్వాగతం పలికారు. సీనియర్ ఆఫీసర్, 1 టీఎస్, కెప్టెన్ అన్నల్ కిషోర్‌తో పాటు కమాండింగ్ ఆఫీసర్లు నౌకలు మూడవ నౌకాదళ కమాండర్ రియర్ అడ్మిరల్ సువాత్ డోన్సాకుల్‌ను స్వాగతం పలికారు. ఏరియా కమాండ్. ప్రాంతీయ భద్రత, మార్గాలపై చర్చలు జరిపారు. ఉమ్మడి శిక్షణ వ్యాయామాలు, గుడ్విల్ కార్యకలాపాల కోసం. ఆర్‌టిఎన్ యొక్క సీనియర్ నాయకత్వం కోసం 1 టీఎస్ ఆన్‌బోర్డ్‌లో రిసెప్షన్ నిర్వహించారు. దౌత్యవేత్తలు భారతీయ డయాస్పోరా సభ్యులు. పోర్ట్ కాల్ సమయంలో, భారత్ నేవీ రాయల్ థాయ్ నేవీ డైనమిక్ కార్యకలాపాలలో పాల్గొంటాయి. సముద్ర సహకారాన్ని బలోపేతం చేయడం కార్యాచరణను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది సినర్జీ. సందర్శనలో ప్రొఫెషనల్ ఇంటరాక్షన్‌లు, యోగా సెషన్‌లు, క్రాస్ ఉన్నాయి. శిక్షణ సందర్శనలు, స్నేహపూర్వక క్రీడా మ్యాచ్‌లు, నావల్ బ్యాండ్ పనితీరుతో పాటు ఇండియన్ నేవీ, రాయల్ థాయ్ నేవీ సన్నిహితంగా ఉన్నాయి. స్నేహపూర్వక సంబంధం తో పాటు రెండు దేశాల సత్సంబంధాలు బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇ ఆశ యాప్ ద్వారా అన్ని ఆన్ లైన్ చేయాలి

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

ఆశ వర్కర్లు గ్రామాల్లో అందిస్తున్న సేవలు అన్ని ఈ ఆశ యాప్ లో ఆన్ లైన్ చేయాలని జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధి కారిణి డా. యామి నిప్రియ తెలిపారు. మంగళవారం జడ్డంగి పి.హెచ్.సిలో ఆశ వర్కర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా డా. నాగార్జున మాట్లాడుతూ 18 సం. దాటిన తరువాత ఆడవాళ్లకు వివాహం చేయాలనే విషయాన్ని గ్రామాల్లో ఆశలు అవగాహనను కల్పించాలన్నారు. గర్భం దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవంపై అవగాహన కల్పించాలని అన్నారు. జ్వర పీడితులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో డా. యామిని ప్రియ, డా. నాగార్జున, హెచ్. వి లు చిన్నయ్యమ్మ, రమణ, హెల్త్ అసిస్టెంట్స్ పద్దరాజు, శ్యామ్యూల్, ఏ.ఎన్.యం. నూకాలమ్మ, సిబ్బంది సత్యవేణి, దుర్గ, పాప, రమణమ్మ, 37 మంది ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

దంత ఆరోగ్యంపై విదేశీవిద్యార్థులకు అవగాహన

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఆద్వ ర్యంలో విదేశీ విద్యార్థులకు నోటి ఆరోగ్యం, దంత సంరక్షణపై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దంత సంరక్షణ విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, ఫాస్ట్‌ఫుడ్‌లకు, శీతల పానియాలకు అతిగా అలవాటు పడ కూడదని సూచించారు. చిగుళ్ళ వ్యాధులు అందుకు గల కారణాలను వివరించారు. పెరియోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ త్రినాథ్ కిషోర్ పాల్గొని విదేశీ విద్యార్థులకు మార్గదర్శకం చేశారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రిలో అధునాతన దంత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహారావు, దంత వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ఉచిత అవగాహన కార్యక్రమం

మధురవాడ, మార్చి 4, ప్రభాతవార్త

ఒమేగా హాస్పిటల్స్ యాజమాన్యం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఇంచార్జ్ గంటా రవితేజ అభ్యర్థన మేరకు జీవీఎంసీ 6వ వార్డు పీఎం పాలెం రామాలయం గ్రౌండ్స్‌లో కమ్యూనిటీ హాల్ నందు ఒమేగా హాస్పిటల్స్ వారు ఉచితంగా క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షలు నిర్వ హించారు. అలాగే షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా చేస్తూ, పేషంట్స్‌కు డాక్టర్ సలహాలు ఉచితంగా అందిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆనంద్‌బాబు గొల్లంగి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో ప్రజలు క్యాన్సర్స్ ద్వారా బాధపడకుండా ముందస్తు చర్యలలో భాగంగా కేన్సర్ బారిన పడిన కుటుంబాలను,వ్యక్తులను ఈ మెడికల్ క్యాంప్స్ ద్వారా ముందే కనిపెట్టి వారికి మెరుగైన వైద్యం అందించాలని గంటా శ్రీనివాసరావ, రవితేజ చేస్తున్న ఈ ప్రయత్నాలను అభినందిస్తూ వారిని కొనియాడారు. ఈ కార్యక్రంలో టీడీపీ యూత్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ పోతిన రఘు, టీడీపీ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ యూనిట్ ఇంచార్జ్ గారే గురునాథ్ ఒమేగా మెడికల్ హాస్పిటల్స్ సిబ్బందికి డాక్టర్స్‌కు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తగిన జాగ్రత్తలు, ఏర్పాటులు చేశారు. ఈ కార్యక్రమలో జిల్లా యూత్ అధికార ప్రతినిధి లోడగల జానకిరామ్, వార్డు మహిళా అధ్యక్షురాలు బబ్బేలు, వార్డ్ యూత్ ప్రెసిడెంట్ నక్కా రమణ, రెడ్డిక సాధికార సమితి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నీలపు అపలారెడ్డి బూత్ కన్వీనర్ సీనియర్ నాయకులు కొప్పాక కృష్ణ, వార్డు ముస్లిం కమిటీ అధ్యక్షులు అబ్దుల్ భాషా వార్డు సెక్రటరీ సీనియర్ నాయకులు పోలిశెట్టి నాగేశ్వర రావు, వార్డు సీనియర్ నాయకులు బాబ్జీ, వార్డులలో వున్న పేషెంట్స్, వృద్ధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ ధర్మ పరివార్ లోగో ఆవిష్కరణ

గాజువాక,మార్చి4,ప్రభాతవార్త

గాజువాక బిసి రోడ్డు శ్రీ అభయాంజనేయ, సంతోషి మాత ఆలయం ప్రాంగణంలో నూతన హిందూ ధర్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ లోగోను ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, కృష్ణంరాజు, బాస్కరబట్ల ప్రసాద్ శర్మ, తిప్పల నితీష్ చేతులమీదుగా మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ జిల్లా దక్షిణ విభాగంలో వున్న అన్ని దేవాలయాల పరిరక్షణ,ఆలయాల అభివృద్ధి,సనాతన హిందూ ధర్మం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ కమిటీ సభ్యులు కృషి చేస్తారని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులు మోసలకంటి సంతోష్, సెక్రటరీ నక్క అప్పన్న కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి. నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పి. రామచంద్రరావు, ట్రెజరర్ లాభాల దుర్గా ప్రసాద్, లీగల్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, చీఫ్ అడ్వైజర్ ఎన్ వై నాయుడు, అడ్వైజర్ ఆర్ నారాయణ రావు తదితరులకు ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

సర్వేలు వేగవంతం చేయండి - జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త:

జిల్లా లో జరుగుతున్న అన్ని రకాల సర్వేలు నిర్దేశిత సమయం లో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ ఆదేశించారు. మంగళవారం వీ సి సమావేశ మందిరం లో ఐటిడిఎ పిఒ లు, 22 మండలాల ఎంపిడిఒలతో వీక్లీ డెవలప్మెంట్ పై వర్చ్యువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏంఎస్ఎంఇ, మిస్సింగ్ సిటిజన్స్, ఆదార్ నమోదు లేని పిల్లలు, జనన మరణాల ఆలస్య నమోదు, స్కూల్ టాయిలెట్ తనిఖీ, వర్క్ ఫ్రమ్ హెూం, పి 4, తదితర సర్వేలు వేగంగా పూర్తి చేయాలని ఎం పి డి ఒ లను ఆదేశించారు. జిల్లాలో ఏంఎస్ఎంఇ సర్వేలో 70 శాతం సర్వే పూర్తి అయిందని ఇంకా 30 శాతం త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. వర్క్ ఫ్రమ్ హెూం సర్వే లో భాగంగా సర్వే చేసే విధానాన్ని వివరించారు. వారం లోగ సర్వే పూర్తిచేయాలని హెచ్చరించారు. వర్క్ ఫ్రమ్ హెూం సర్వే వల్ల మన నిరుద్యోగ గిరిజన యువతకు ఉపయోగం ఉన్నందున సర్వే జాగర్తగా చేయాలిని తెలి పారు. జిల్లాలో ఆదార్ నమోదు లేని పిల్లలు 68వేలు ఉండగా 35 శాతం పూర్తియినందున సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. లేట్ బర్త్ మరియు డెత్ నమోదల సర్వేలో వెనకబడి ఉన్నామని తెలిపారు. పంచాయతి సెక్రెటరి, డిజిటల్ అసిస్టెంట్, క్షేత్ర స్థాయి సిబ్బందికి వీక్లీ టార్గెట్స్ పెట్టి వేగవంతం చేయాలని సూచించారు. అందరు ఎంపిడిఒలు వారంలో కనీసం నాలుగు సచివాలయాలు సందర్శిం చాలని ఆదేశించారు. స్కూల్ టాయిలెట్ తనిఖీ లో భాగంగా ప్రతి వారం లో రెండు సార్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీ చేసి ఫొటోస్ యాప్ లో అప్లోడ్ చేయాలనీ తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు తనిఖీలు చేయలేని యడల షోకాజ్ నోటీసు జారి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక%శీ%గా చేపట్టిన పి 4 సర్వే ను మన జిల్లా లో మార్చి ఎనిమిది నుండి పద్దెనిమిది వరకు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి మార్చ్ 27 లోగా తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సర్వేలో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రక్రమంగా చేయాలనీ సూచించారు. పూరోగతి తక్కువగా వున్న మండల అధికారులపై ఆగ్రహించం వ్యక్తం చేసారు. ఈ కర్యక్రమంలో ఐటిడిఎపిఒలు, 22 మండలాల ఎం పి డి ఒ లు, గ్రామ సచివాలయ నోడల్ అధికారి పి ఎస్ కుమార్, సి పి ఒ ఎస్ ఎస్ ఆర్ కె పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఇంగ్లీష్ పరీక్షలకు 16 మంది గైర్హాజర్

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో జరిగిన మొదటి సంవత్సర ఇంగ్లీష్ పరీక్షలకు 16 మంది విద్యార్థులు హాజరు కాలేదని చీఫ్ సూపరిండెంట్ సంతోషి కుమారి తెలిపారు. 13 గదుల్లో 374 మంది పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 358 మంది హాజరు అయ్యారని అన్నారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దారు ఏ. సత్యనారాయణ, యం.ఇఓ కె.వి.వి. సత్యనారా యణ దొర, డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా, ఎస్. ఐ తనిఖీలను చేసారు

ఉపాధిహామీ పనులను పి. డి. పరిశీలన

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామంలో జరుగుతున్న పారం ఫండ్ ఉపాధిహామీ పనులను మంగళవారం జిల్లా పి.డి. డా. విద్యాసాగర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈకార్యక్రమంలో ఏ. పి. ఓ రెడ్డిబాబు, జిల్లా అధికారి సురేష్ కుమార్, టి.ఏ రామశ్రీను ఫీల్డ్ అసిస్టెంట్, వేతనదారులు పాల్గొన్నారు.

భూములు సర్వే అడ్డుకున్న గ్రామస్తులు.!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని చుక్కల వాణి లక్ష్మీపురం గ్రామంలో సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బందిని గ్రామ రైతులు అడ్డుకున్నారు. మంగళవారం సర్వేకొచ్చిన రెవెన్యూ సిబ్బందిని రైతులకు తెలియకుండా భూములు ఎందుకు సర్వే చేస్తున్నారంటూ నిలదీశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రైతులతో మాట్లాడి ఎందుకోసం సర్వే చేస్తున్నారని తెలియజేసి సర్వే చేస్తే తప్ప ప్రస్తుతం సర్వే చేయడం వీలు లేదంటూ రైతులు తెలిపారు. సర్పంచ్ కురుందాసు సింహాచలం, మాజీ సర్పంచ్ కృష్ణారావు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి అప్పలరాజు, దేవర సత్తిబాబు, మామిడి కృష్ణ, కురందాసు బాబ్జి, చందక నానాజీ, చందక శివ, నానాజీ, పంపన బోయిన తులసిరావు తదితరులు తెలియజేశారు.

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు మంత్రులకు ఆహ్వానాలు.!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా రాష్ట్రం లోని పలువురు మంత్రులకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందజేస్తున్నారు. అమరావతి లోని మంత్రులు కార్యాలయాల్లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సమక్షం లో నిర్వాహకులు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి వాసు తదితరులు కలిసి మార్చి 9వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని పదో తేదీన స్వామివారి కల్యాణం ఉంటుందని, ఐదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని చెబుతూ ఆహ్వానాలు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావులకు అందజేశారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి ప్రాముఖ్యతను వారికి తెలియజేశారు. తప్పని సరిగా ఉత్సవాలకు వస్తామని మంత్రులు తెలియజేసినట్లు కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు.

అనాధలకు ఆరోగ్య ప్రధాత డా.అనిల్ వర్మ

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డు రోడ్డులో సేవలు అందిస్తున్న వెంకటేశ్వర పోలి క్లినిక్ డాక్టర్ అనిల్ వర్మ ఎంతోమంది అనాధలకు ఉచిత వైద్యాన్ని అందిస్తూ పలువురు నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న ఎటువంటి అవకాశం లేని శివ అనే అనాదికి గత కొంతకాలం నుండి కాలు ఇన్ఫెక్షన్ గురై అనారోగ్యంతో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని గమనించిన డాక్టర్ అనిల్ వర్మ అతనికి ఉచిత వైద్యాన్ని అందిస్తూ సమాజంలోని పెద్దల నుండి మన్నలను అందుకుంటున్నారు. వృత్తి వైద్యం అయినప్పటికీ ప్రవృత్తి సమాజ సేవ గా ముందుకు సాగుతున్నారు. మండలంలో గల పేద విద్యార్థులందరికీ అభ్యసన సామాగ్రిని అందిస్తూ, వారు విద్యార్థులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి నాంది పలుకుతున్నారు. డాక్టర్ అనిల్ వర్మ ని పిఆర్టియు నాయకులు, రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు అభినందించారు.

ప్రజలను ఆలోచింపచేసిన లక్ష్మణగీత నాటకం.!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

వ్యాపారకేంద్రమైన అడ్డురోడ్డు అభయాంజనేయస్వామి వారి 29వ వార్షికోత్సవంలలో భాగంగా సోమవారం రాత్రి శ్రీ నటరాజ యువజన కళా నాట్యమండలి వారిచే ప్రదర్శించిన లక్ష్మణగీత నాటకం ప్రజలను పెద్ద ఎత్తున ఆలోచింపచేసింది. ఆనాడు లక్ష్మణుడు గీసిన గీత దాటిన సీతాదేవి ఎన్ని కష్టాలు పడిందో, నేటి యువత ప్రేమ మోజులో పడి ముందు వెనుక ఆలోచించకుండా తల్లిదండ్రులు గీసిన గీతను దాటి తమ జీవితాలను ఏవిధంగా నాశనం చేసుకుంటున్నారో తెలిపే ఇతివృత్తంతో సాగిన నాటకం చూపరులను ఆలోచింపచేసింది. నేటి కాలంలో యువత సెల్ ఫోన్ మోజులో పడి దుర్వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న విధానాలను మునగపాకకు చెందిన నాటక రచయిత దాడి జగన్నాధరావు కళ్ళకు కట్టినట్లు వ్రాసి ప్రేక్షకులను ఆలోచించేలా చేసింది. ఆయన రచనకు దర్శకులు కొప్పిశెట్టి సత్యశ్రీనువాసరావు దర్శకత్వంలో నటీనటులు తమదైన రీతిలో నటించి ప్రేక్షకులను మెప్పించారు. అడ్డురోడ్డు వర్తకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నాటకం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక ఆలోచింపచేసింది. ఈ నాటకంలో నటులుగా రచయిత దాడి జగన్నాధరావు హీరోయిన్ తండ్రిగా సీనియర్ నటులు, సీనియర్ పాత్రికేయుడు ముత్తా గోవిందరావు, హీరో తండ్రిగా దర్శకులు కొప్పిశెట్టి సత్యశ్రీనువాసరావు,కరిమల్ల సంతోష్ కుమార్‌లు హీరోలుగా, నాగం వాసు, నల్లల సుదర్శనరావులు విలన్లుగా, గుంపిన నాగేశ్వరరావు హీరోయిన్ అన్నయ్యగా, ఫైనాన్స్ పద్మారావుగా అంగా సుబ్రహ్మణ్యం, భజగోవిందం కమేడియన్‌గా చల్లపల్లి రాజేష్, కథానాయకి గీతగా మాధురి తమదైన శైలిలో నటించి ప్రశంసలు అందుకున్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌తో బోడపాటి

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జరుగుతున్న పలు కార్యక్రమాలు రీత్యా పెద్ద ఎత్తున మంత్రులు, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పర్యటిస్తూ ఏర్పాటులో నిమగ్నమవుతు న్నారు. అందులో భాగంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు మంత్రి మనోహర్‌తో ఉంటూ ఆ పనుల్లో బాధ్యతగా వ్యవహరిస్తున్నారు.

నేడు వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం..!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ 33/11 కేవీ, పరిధిలో ఉన్న గొడ్డిచెర్ల 11 కెవి ఫీడర్ నందు పలు అభివృద్ధి పనుల నిమిత్తం పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో ఆర్ డి ఎస్ ఎస్ మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని డిఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏఈ కృష్ణ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు వేంపాడు, డియల్ పురం, నెల్లిపూడి, చిన్న దొడ్డిగల్లు, రేబాక, డొంకాడ, ముకుంద రాజుపేట, గునుపూడి గ్రామాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

ప్రభుత్వ భూముల్లో రోడ్డు నిర్మాణంపై అధికారులకు విచారణ..

ఎలమంచిలి, మార్చి 4, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి శేషు గడ్డ రిజర్వాయర్ వద్ద అక్రమ రోడ్డు నిర్మాణంపై ఎట్టికెలకు అధికారులు స్పందించారు. మంగళ వారం ఇరిగేషన్ శాఖ అధికారులు అటవీ శాఖ అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి రోడ్డు నిర్మాణం చేసిన అటవీశాఖ కు చెందిన భూముల్లో రోడ్డు వేసిన దగ్గర ప్రోక్లైన్లతో తవ్వించారు. అటవీ శాఖ అధికారుల విచారణ వేగవంతం చేశారు ఈ విచారణలో ముగ్గురు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని అటవీశాఖ అధికారులు తెలియజేశారు. అటవీ శాఖకు చెందిన భూమిలో ఎవరు రాకపోకలు సాగించరాదని అటుగా ఎవరు వెళ్లిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అనంతరం ఆయా ప్రాంతాలలో అటవీ శాఖకు చెందిన భూమి గా అక్కడ బోర్డులను ఏర్పాటు చేశారు.ఇరిగేషన్ శాఖ డిఈ సాయి ప్రశాంతి శేషు గెడ్డ రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు రోడ్డు నిర్మాణం పై సమగ్ర విచారణ చేసి ఎవరైతే రోడ్డు నిర్మాణం చేపట్టారు వారిపై చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఇరిగేషన్ శాఖ డి ఈ సందర్శించి ఆ ప్రాంతంలో ఉన్న వారి వద్ద నుండి వివరాలు సేకరించారు. ఎవరైతే తమ అనుమతి లేకుండా శేషు గెడ్డ రిజర్వాయర్ దగ్గర అక్రమంగా మట్టి తవ్వారు వారి పైన రోడ్డును అనధికారికంగా నిర్మించిన వారి పైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

చురుగ్గా సాగుతున్న కాలువ పనులు.. సంతోషిస్తున్న కాలనీవాసులు.!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

నక్కపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పలివెల వీధి, అవ్వరు వీధి కలుపుకొని ఉపమాక రహదారి మార్గం వైపు వెళ్లే కాల్వపనులకు పంచాయతీ పాలకవర్గం, వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, నాయకత్వంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు తదితరులు పర్యవేక్షణలో ప్రజల అవసరాలు గుర్తించి పెద్ద ఎత్తున పైనుంచి వచ్చే మురుగునీరు ఒక ప్రాంతంలో ఉండిపోవడం వల్ల ఇబ్బందులు గుర్తించి ఆ కాలువను సరి చేసే పనుల్లో నిమగ్నం అయ్యారు. ఆ మేరకు ఆ కాలువ వెడల్పు చేస్తూ వీధి నుంచి వచ్చే మురుగునీరు దిగు ప్రాంతానికి వేగవంతంగా చేరుకునేటట్లు వెడల్పు చేస్తున్నారు. అందుకు సంబంధించిన పనులు వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈ కాల్వ పనులు వేగవంతంగా జరగడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసు శాఖ మహిళలకు ఎల్లప్పుడు అండగా ఉంటాది

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సిఐ స్వామి నాయుడు

కశింకోట, మార్చి 4, ప్రభాతవార్త

మహిళలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటదని కసింకోట సిఐ కళ్ళు సోమనాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా కశింకోట పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది కలిసి సెయింట్ జాన్స్ స్కూల్లో వక్తృత్వ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల హక్కులు, మహిళా సాధికారత, సమానత్వం వంటి విభిన్న అంశాలపై ప్రసంగించారు. ఈ పోటీ ద్వారా విద్యార్థులలో భావప్రకటన సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, మహిళా సాధికారతపై అవగాహన పెంచే దిశగా పోలీసులు ఎంతో చొరవ చూపారన్నారు. కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ అల్లు స్వామి నాయుడు మాట్లాడుతూ, మహిళల భద్రత, హక్కులు, సమాజంలో వారి స్థానం గురించి యువతకు అవగాహన కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మనోజ్ కుమార్ పాఠశాల సిబ్బంది, బాలికలు, పాల్గొన్నారు.

మొదలైన ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల పనులు

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

మార్చి 9వ తేదీ నుంచి పెద్ద ఎత్తున జరిగే ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. ఊహించని రీతిలో ఈ ఏడాది సుమారు రెండు లక్షల మంది వరకు భక్తులు వస్తారని అంచనాల తో ఏర్పాట్లు అందుకు అనుగుణంగా ఆలయ అధికారులు చేస్తున్నారు. లోపల షామియానాలతో సహా టెంట్లు బయట భక్తులకు ఇబ్బందులు ఎదుర్కాకుండా క్యూలైన్స్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపమాక జంక్షన్ మొదలుకొని పెద్ద చెరువు బంధుర సరస్సుతో పాటు అన్ని ప్రాంతాల్లో ఉత్సవాలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. ఆలయానికి రంగురంగుల అలంకరణతో తీర్చిదిద్దుతున్నారు. ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధతో ముందడుగు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఉత్సవాల విషయంలో అటు అధికారులతోని ఇటు పార్టీ శ్రేణులతోని మాట్లాడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులను, జిల్లా అధికారులను ఆహ్వానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఏడాది ఉత్సవాలు వైభవంగా నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం: కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

రైతు మేలే కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి పార్టీ కార్యాలయంలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన చేయడంతో ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వైసీపీని తిరస్కరించిన నాయకులు మాత్రం ప్రజలను మధ్య పెట్టే కార్యక్రమాలు చేయడం దారుణమన్నారు.హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడటం జరిగిందని త్వరలో ప్రతి గింజను కూటమి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులకు బడ్జెట్లో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగడంతో వైసీపీకి మనుగడ ఉండదని చూసి ఓర్వలేకే ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజలా లక్సమణారావు, వైబోయన రమణ, దార్ల కృష్ణ, తదితరులు పోల్గున్నారు.

కళాశాల విద్యార్థులకు ఫోక్సో యాక్ట్, పలు చట్టాలపై అవగాహన సదస్సు..

న్యాయ చట్టాలపై విద్యార్థులు అవగాహన పొందించుకోవాలి: సీనియర్ సివిల్ జడ్జ్ పి.విజయ

ఎలమంచిలి, మార్చి 4, ప్రభాతవార్త

పట్నంలోని స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యా ర్థులకు ఫోక్సో యాక్ట్ గురించి, పలు చట్టాల పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ పాల్గొన్నారు. సీని యర్ సివిల్ జడ్జి పి.విజయ మాట్లాడుతూ ఫోక్సో చట్టంపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ కే.సావిత్రి, కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఆశా వర్కర్లు, ప్యానల్ లాయర్స్ బార్ ప్రెసిడెంట్ డి.నూకరాజు, డి.వి.ఎన్.రావు, కోర్టు సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, మార్చి 4, ప్రభాతవార్త

33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్లు, యర్రవరం వ్యవసాయ కనెక్షన్లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్‌లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అవకాశం ఉన్న చోట తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు విద్యుత్ సరఫరా చేయబడుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మై హెూమ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

ఎలమంచిలి, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని ములకలాపల్లి గ్రామంలో మైహెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సి.ఎస్.ఆర్‌లో భాగంగా పులపర్తి గ్రామంలో గల జెడ్.పి. హైస్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కృష్ణాపురం, లక్కవరం, గుండ్రుబిల్లి, పులపర్తి గ్రామాలలో గల విద్యార్థులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ప్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) బి.రామస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి 325 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాంబమూర్తి మూర్తి, మేఘన, నరేష్, ధనుంజయ్, ఇతర సిబ్బంది, ఫ్యాక్టరీ సినియర్ డి.జి.ఎం (పి.అండ్.ఎ) ఎల్.శ్రీనివాసరావు, ఓ.హెచ్.సి ఇన్‌ఛార్జ్ రాజు, సి.ఎస్.ఓ డి.వెంకటరావు, ఆయా పాఠ శాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్ చట్టాలపై విద్యార్థులకు అగాహన

పాయకరావుపేట రూరల్, మార్చి 4 , ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నర్సీపట్నం ఎస్‌డిపిఓ సూచనల మేరకు పాయకరావుపేట సిఐ గంట్లాన అప్పన్న తన సిబ్బందితో మంగళవారం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వారోత్సవాల సందర్భంగా స్థానిక జెడ్ పి హై స్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు డిబేట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈవ్ టీజింగ్, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ జుత్తు పురుషోత్తం, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజశేఖరం విజయం అభినందనీయం

అనకాపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎన్నికలలో ఘనవిజయం సాధించిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఈరోజు ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఆయనను అభినందించి స్వీట్స్ తినిపించి పూలమాల వేసి శాలువతో సత్కరించారు. యువతి యువకులు విద్యావంతులు మేధావులు ఇచ్చిన తీర్పు అభినందనీయమని, ముఖ్యంగా యువత కూటమి ప్రభుత్వంపై 20 లక్షల ఉద్యోగాలు ఇస్తారనే ఆశతో ఎన్నికల హామీ నెరవేరుస్తారని చంద్రబాబు పై నమ్మకంతో అత్యధిక మెజార్టీని ఇచ్చారని నాగ జగదీష్ అన్నారు. పట్టుభద్రుల భీమవరం నియోజవర్గానికి పరిశీలికలుగా గత నెల రోజుల నుండి బుద్ధ నాగ జగదీశ్వరరావువారి బృందం రాజశేఖర%శీ% విజయానికి కృషి చేసిన విషయం విధితమే. భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ, కన్నూరుపాలెం టీడీపీ నాయకులు వాసు, కన్నూరు లక్ష్మణరావు,టీడీపీ కాంద్రేగుల గోపికృష్ణ పాల్గొన్నారు.

8న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉచిత శిక్షణ కార్యక్రమం

అనకాపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్.ఎ.ఎమ్. పి. పథకం ద్వారా ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు జి.నాగరాజారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అనకాపల్లి జిల్లా లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందుటకు ఆర్.ఎ.ఎమ్.పి. పథకం ద్వారా వ్యవస్థాపకత, నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఈ (సూక్ష్మ,చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) ఎ.పి.ఎం. ఎస్.ఎం.ఇ. అభివృద్ధి సంస్థ వారి ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ ట్రెండ్జ్ ఐటి వారిచే నిర్వహించబడునని ఆయన తెలిపారు.ఎంటర్ప్రిన్యూర్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారాపై నెల రోజులు ఉచిత శిక్షణ ఇవ్వబడునని, స్వయం ఉపాధి ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దెందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమన్నారు. కావున ఈ శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకొని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ పొంది, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించుటకు అవసరమైన అవగాహన, ప్రాజెక్ట్ ప్రిపరేషన్, పథకాల వివరాలు, మార్కెట్ పై అవగాహన కలిగి, తద్వారా ఉపాధి పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులు అనకాపల్లి లో ట్రెండ్జ్ ఐటి 12-46 మాక్స్ షాపింగ్ మాల్ పైన, 3 వ ఫ్లోర్, ఉషాప్రైమ్ పక్కన, కాంప్లెక్స్ దగ్గర మరియు చోడవరం ట్రెండ్జ్ ఐటి, 5-20, లక్ష్మి పురం రోడ్, వేంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా కల కేంద్రాలలో మార్చి 8 వ తేదీ నుండి నిర్వహించబడునని తెలిపారు. అనకాపల్లి సెంటరుకు సంబంధించి 9502166626, 9948519782 నెంబర్లలోను, చోడవరం సెంటరుకు సంబంధించి 7386084548, 7799883952 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కు హాజరు కాదలచిన 18 నుండి 58 సంవత్సరాలు వయస్సు కలిగి,ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, కులధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు తీసుకొని మార్చి 5వ తేదీనుండి సంప్రదించాలని ఆయన తెలిపారు.

కిషోర్ బాలికల సాధికారతపై అవగాహన సదస్సు

చోడవరం, మార్చి 4, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రావికమతం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చోడవరం ఎంజెపిసిడబ్ల్యూఆర్ పాఠశాలలో విద్యార్థులకు కిషోర్ బాలికల సాధికారిత, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పుష్ప దేవి మాట్లాడుతూ పిల్లలు మిల్లెట్స్‌తో కూడిన న్యూట్రిషన్ ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ ఆహారాన్ని ఎలా తీసుకోవాలి ఎప్పుడు తీసుకోవాలి అనే విషయాలను వివరించారు. అలాగే ప్రతిరోజు పిల్లలు యోగ చేయాలని సూచిస్తూ వారి చేత యోగాసనాలు వేయించారు. ఉపాధ్యాయులు కూడా తన సూచనలు చేస్తూ విద్యార్థులకు నిత్యం యోగ అలవాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎస్ అనిత సంతోష్ కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలపై ఈనెల 18న చలో విజయవాడ

చోడవరం, మార్చి 4, ప్రభాతవార్త:

మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 18న నిర్వహించ తల పెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి కోరారు. మంగళవారం ఆమె చోడవరంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు రూ.3వేలు వేతనమిస్తూ వెట్టి చాకిరి చేయించుకుం టుందని, పథకం ప్రారంభించి 23 ఏళ్లు అవుతున్నప్పటికీ కార్మికుల జీతాల్లో మార్పులు లేవని, ధరలు పెరుగుతున్న వేతనాలు పెరగటం లేదన్నారు. ఒకవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయనీ, వండుతున్న పిల్లలకు ఇస్తున్న మెనూ ఛార్జెస్ పెంచడం లేదని, మెనూల మార్పుల పేరుతో కార్మికులపై అధిక భారాన్ని మోపుతున్న

బాలారం బంగారుతల్లి తీర్థ మహోత్సవాలు

ఈనెల 9 నుండి క్రికెట్ టోర్నమెంట్

కొయ్యూరు మార్చి 4 ప్రభాతవార్త

మండలంలోని బాలారం పంచాయతీలో ప్రతి ఏటా నిర్వహించే బంగారుతల్లి అమ్మవారి ఉత్సవాలను బాలారం, కించిలి, కిష్టారం పెద్దలు, యువత సహకారంతో ఈ నెల 22 నుండి 27వ తేది వరకు ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు అప్పన ఆనంద్ కుమార్, గాదిరాజు లక్ష్మీరాజ్, బంటు నాగేశ్వరావు తెలిపారు. ఈ ఉత్సవాలు సందర్భంగా బాలారం దివంగత సర్పంచ్ అప్పన శ్రీరాములు జ్ఞాపకార్థంగా ఈ నెల 9వ తేదీ నుండి ఏ ఎస్ ఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి గా రూ.20000లు, ద్వితీయ బహుమతిగా రూ.10000లు నిర్ణయించామన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు 9390219346, 9441243122 నెంబర్లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవలిసిందిగా కోరారు. అలాగే 23న మండలంలోనే మొదటి సారిగా ఎడ్ల బండ్ల పోటీలను 25న ట్రాక్టర్ రివర్స్ పోటీలను, 26 మరియు 27 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్ వంటి కార్యక్రమంలు నిర్వహించి బంగారుతల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

అరకులోయ, మార్చి 4, ప్రభాతవార్త :-

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్స్ ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఉమెన్ లీడర్స్ ఇన్ మోడ్రన్ ఇండియా అనే అంశంపై వక్తృత్వం, ఉమెన్ రోల్ ఇన్ ఇండియన్ ఎకానమీ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి సుందరి రాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె పుష్పరాజు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సభ్యులు వై విజయలక్ష్మి,ఎం అనిత కుమారి, కె భవాని, కె అంబిక పోటీలలో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు

మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయండి

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.. అభిషేక్ గౌడ:

పాడేరు,మార్చ్4, ప్రభాతవార్త:

మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ సదస్సులలో స్వీరించిన ఫిర్యాదులు, భూ సమస్యలు పరిష్కారం, రైతుల రిజిస్ట్రేషన్, భూ సర్వే, మ్యుటేషన్లపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సర్వేకు సహకరించని సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని సబ్కలెక్టర్లకు సూచించారు. తాహశీల్దారులు కార్యాలయాలకు హాజరు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాహశీల్దారులు రైతు సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రైతుల రిజిస్ట్రేషన్ నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, (వర్చువల్) రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, డి ఆర్ ఓ కె. పద్మలత, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొయ్యూరు మార్చి4 ప్రభాతవార్త

2025-26 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల్లో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ టివిఎం మోహన్, వైస్ ప్రిన్సిపాల్ కి.శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఐదో తరగతిలో 80 సీట్లు, ఆరవ తరగతిలో 15 సీట్లు, ఎనిమిదవ తరగతిలో 3 సీట్లు, తొమ్మిదో తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నట్టు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 25వ తారీఖు లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకోవచ్చు అన్నారు. మరింత సమాచారం కొరకు పాఠశాలలో గాని, గురుకుల వెబ్సైట్లో గాని సంప్రదించవచ్చునని వివరించారు.

కళాశాలలో సానిటరీ ప్యాడ్ల వితరణ

అరకులోయ, మార్చి 4, ప్రభాత వార్త :-

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం సానిటరీ ప్యాడ్ వితరణ కార్యక్రమం జరిగింది. మహిళా డిగ్రీ కళాశాలలో "గ్రేస్ కాఫీ ఎన్జీవో కామాఖ్య " "కోకోరో కాఫీ" తరపున అమిత్ జోర్బ వాల్మార్ట్ అసోసియేట్ కె.శ్రీనివాస్ కలసి కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో "సానిటరీ ప్యాడ్స్" ను హెల్త్ ఎడ్యుకేటర్ రక్షిత కి అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ పురాతన పద్ధతులను వీడనాడి ప్రతి ఒక్కరూ సానిటరీ పాడ్స్ వాడకం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కామాక్య ఎన్జీఓ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొకోరో కాఫీ కు చెందిన అమీర్ జోర్బా మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు అన్నివేళలా ట్రస్ట్ ద్వారా సహాయపడతామన్నారు. ఈ ఈ కార్యక్రమంలో వాల్ మార్ట్ అసోసియేట్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా కాఫీ తయారు చేసే విధానాన్ని ఒక వారం రోజులు పాటు వారి శిక్షణా కేంద్రంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపక సిబ్బంది డాక్టర్ లక్ష్మి , పి దివ్య మౌనిక, డాక్టర్స్ స్వర్ణలత, ఎస్. అన్నపూర్ణ , డి.కె.వి.ఎస్ ప్రణీత ,ఎస్. లాలి కుమారి, ఎం.రోజా రాణి, బి. సరస్వతి ,జి.సంధ్యా మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఈనెల 6న చలో విజయవాడ

ఆశ సిహెచ్ డబ్ల్యు జిల్లా యూనియన్ పిలుపు.

చింతపల్లి మార్చి 4 ప్రభాతవార్త.

ఆశ సిహెచ్ డబ్ల్యు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఆరవ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీకే వీధి మండలం ఆర్ వి నగర్ పిహెచ్సి, పాడేరు మండలం మినుములూరు ఆ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ దాసమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలతో ప్రభుత్వం ఇచ్చే జీతాలు చాలీచాలక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గ్రాడ్యుటి, ప్రసూతి సెలవు, 62 సంవత్సరాల పెంపు అమలవుతుందో లేదో వేచి చూడవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప తమ బ్రతుకులు మారలేదని పైగా ఇంకా అదనపు బాధ్యతలు, పనుల భారం ఎక్కువ అవుతుందని వారు ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ జీవిత సత్యాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కనీసం 26 వేల వేతనంతో కూడిన గ్యారంటీ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. 700 మంది సిహెచ్డబ్ల్యూ లను, ఆశ వర్కర్ గా మార్చాలని వారితో పాటు సమాన జీతభత్యాలు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడానికి ఆశ సిహెచ్ డబ్ల్యు అందరూ భారీ ఎత్తున విజయవాడకు తరలిరావాలని వారు ఈ సందర్భంగా కోరారు.

గాదె గెలుపుపై పీఆర్టీయూ హర్షం

దుంబ్రిగుడ, రూరల్, మార్చి04,ప్రభాత వార్త :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపును హర్షిస్తూ పీఆర్టీయూ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ఆధ్వర్యాన కేకును కట్చేసి సంబరాలను చేసుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిబద్ధతతో కృషి చేస్తున్న గాదెకు పట్టం కట్టడం అభినందనీయమన్నారు. ఆయన గెలుపు ఉపాధ్యాయుల కృషి ఉండడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర నాయకుడు గెన్ను, నాయకులు ధర్మ, చిన్ని, రాంప్రసాద్, మధుసుదన్ తదితరులు పాల్గొన్నారు.

జాతర మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

దుంబ్రిగుడ, రూరల్, మార్చి04 ప్రభాతవార్త:

శ్రీజంగమయ్య జాతర మహోత్సవం ఈనెల 10వ తేదీన గుంటసీమ గ్రామంలో అతి వైభవంగా జరుపుకునేందుకు ఆ పంచాయతీ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల పదవ తారీఖున జాతర నిర్వహించేందుకు ఆరోజు ఉదయం నుంచి స్వామివారికి రుద్రభిషేకం జరుపబడుతుంది. అదే రోజు సాయంత్రం ఎండపల్లి వలస వారిచే కోలాటం, ఒరియా నాటకం, దింసా నృత్యాలతో పాటు డీ జోడి డాన్స్ బేబీ డాన్స్ నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. భక్తులందరూ యావన్మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పేరాబత్తుల రాజశేఖరంకి శుభాకాంక్షలు...

దేవిపట్నం మండల కూటమి నాయకులు

ఇందుకూరులో అంబరాన్నంటిన సంబరాలు

దేవిపట్నం మర్చి 4 ప్రభాతవార్త:

అల్లూరి సీతరామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం ఇందుకూరు లో క్లస్టర్ ఇంచార్జి & రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి మాగపు బాబురావు ఆధ్వర్యంలో పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సంబరాలు అంబరన్నాంటాయి..భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.. మండల నాయకులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి తరపున ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థిగా పోటీ చేసిన పేరాబత్తుల రాజశేఖరంకి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించిన పట్టభద్రుల ఓటర్లను పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థిగా పోటీ చేసి 1,24,702 (62.59 %) ఓట్లు సాధించి, 77,421 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖరంకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర తెలుగు యూవత కార్యదర్శి చవలం శివ రామ కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర రావు, నియోజకవర్గ టీడీపీ మీడియా కోర్డనేటర్ కేశవరపు చంద్ర కుమార్(పండు), మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు,ముచ్చు చిన్ని,మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి,మండల ఐటీడీపీ కోర్డనేటర్ అంజిరెడ్డి,బూత్ ఇంచార్జి రాచ శ్రీనివాసరెడ్డి,విద్యకమిటీ చైర్మన్ సామిరెడ్డి రామకృష్ణ,పోతుల శివ,పాతల పండు,జొన్నల శ్రీను,పల్లపాటి నాగేశ్వరరావు,జొన్నల నాని, ఈరేటి బ్రాహ్మజీ,అడబాల వెంకన్న, ముచ్చు బాబురావు,ఈరేటి ధనుంజయ్,పుట్టపల్లి మల్లేష్,కర్రీ రాజీవ్,మహిళా నాయకులు ఈరేటి సుజాత, ఈరేటి వరలక్ష్మి, ఈరేటి శివ పార్వతి, జమ్మి కవిత, మూలపర్తి రమాదేవి, ఈరేటి సీతయమ్మ, జళు ళ్ళమూరి యజ్ఞవతి,గోదలి నీలవేణి, ఛత్రుచర్ల మంగాదేవి, జనసేన నాయకులు కారం దుర్గ ప్రసాద్, కొండ్ల సురేష్, తాల్లూరి పవన్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు తుర్స సుబ్బారావు కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.....

సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మూడు రోజులుగా విధులకు డుమ్మా.

విసుగు చెందిన గిరిజనుడు ఆఫీసు సామగ్రిని ధ్వంసం చేసే ప్రయత్నం.

చింతపల్లి మార్చి 4 ప్రభాతవార్త.

చింతపల్లి మండలం గన్నవరం పంచాయతీ సచివాలయంలో ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాల కోసం మూడు రోజుల నుంచి సచివాలయం చుట్టూ తిరిగి, విసిగిపోయిన గన్నవరం పంచాయతీకి చెందిన వట్టిభూషుల గ్రామానికి చెందిన యువకుడు సచివాలయం వ్యవస్థ పై అసహనానికి గురై సచివాలయం కంప్యూటర్ ని ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశాడు. మంగళవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గన్నవరం సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి గడచిన మూడు రోజులుగా వివిధ ధ్రువపత్రాల నిమిత్తం సచివాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడని, అయినప్పటికీ తనకు కావలసిన ధ్రువపత్రాలు మంజూరు చేయడంలో విఫలమయ్యాడని తీవ్ర మనస్థాపానికి గురైన యువకుడు, సచివాలయానికి సంబంధించిన కంప్యూటర్ను పట్టుకెళ్ళి ప్రయత్నాన్ని చేశాడు. ప్రజలకు పనికిరాని ఈ వ్యవస్థ ఉంటే ఏమిటి లేకపోతే ఏమిటి అని ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండి అంటూ తీవ్ర అసహనాన్ని వెలిబుచ్చాడు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలు అలాగే వివిధ రకాలైనటువంటి ధ్రువపత్రాలు మంజూరు చేయడంలో ముఖ్య భూమిక పోషించిందనీ, అదే పద్ధతిని కూటమి ప్రభుత్వం కూడా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సచివాలయ ఉద్యోగులు బేఖాతరు చేస్తున్నారని అతను వాపోయాడు. దానికి ఉదాహరణకి గన్నవరం డిజిటల్ అసిస్టెంట్ అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి సచివాలయ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేయాలని గన్నవరం పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

మనస్థాపంతో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య?

కొయ్యూరు మార్చి4 ప్రభాతవార్త

మండలంలోని బకులూరు పంచాయతీ, నెల్లిపూడి గ్రామానికి చెందిన యువకుడు పొట్టిక రాము(24) ఈ నెల3న సోమవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసింది. మృతుడు తండ్రి పొట్టిక రాజబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమ కుమారుడు రాము చేలో పని చేయకుండా, ఖాళీగా తిరుగుతుండడంతో తల్లి లక్ష్మి మందలించిందని, అటుపై తామంతా చేలోకి వెళ్లి, మరల తిరిగి వచ్చి చూడగా పురుగుల మందు తాగి, మంచంపై పడి వాంతులు చేసుకొని అపస్మారక స్థితిలో తమ కుమారుడు కనిపించగా, కంటారం పిహెచ్సికి, అటుపై నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, అక్కడనుండి విశాఖ కేజీహెచ్ కు తరలించి చికిత్స చేస్తుండగా, ఈనెల 3 సోమవారం రాత్రి సుమారు 8:30 సమయంలో తమ కుమారుడు రాము మృతి చెందాడని మృతుని తండ్రి రాజబాబు తెలిపారు. ఈ విషయమై కొయ్యూరు పోలీసులకు తెలియజేసినట్టు మృతుని తండ్రి రాజబాబు వివరించారు. ఇదిలా ఉండగా మృతుడు తన తల్లి మందలించిందనే మనస్థాపంతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడా? లేక మరొక కారణం ఏమైనా ఉందా? అనే దిశగా చర్చ సాగుతోంది.

మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య బలోపేతానికి ఊతం

మహిళల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి :సిడిపిఓ లక్ష్మీదేవి

గూడెంకొత్తవీధి మార్చి 4 ప్రభాతవార్త :

మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య బలోపేతం సాధ్యపడుతుందని జీకేవీది సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం జీకేవీది కేంద్రంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ వైద్యులతో మహిళా సాధికారత లక్ష్యాల అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. మహిళా సాధికారత సమాజంలో సమానత్వాన్ని గౌరవాన్ని నిర్ధారించడానికి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆర్థిక సాధికారతతో వనరుల సంరక్షణ ఆదాయ నియంత్రణ సాధ్యపడుతుందని అవగాహన కల్పించారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు మహిళా సాధికారత ప్రాముఖ్యమన్నారు.మహిళల హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహార చిరుధాన్యాలపై అవగాహన కల్పించి యోగ ఆసనాలు వాటి ఉపయోగాల గురించి వివరించారు.వైద్య అధికారులు అచ్యుత్, వినయ్, అంగన్వాడి సూపర్వైజర్లు రామలక్ష్మి, మోహిని, వలసమ్మ, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలకు లోబడి పాడేరు జిల్లా కేంద్రంలో స్థిరాస్తుల క్రయ, విక్రయాలు,

రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం

రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ అల్లూరి జిల్లాఇంచార్జి రిజిస్ట్రార్ కె.ఉపేంద్రరావు:

పాడేరు,మార్చ్4,ప్రభాతవార్త:

రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజలకు మరింతమెరుగైన, పారదర్శకమైన సేవలందించే ఉద్దేశ్యంతో గిరిజన ప్రాంతాల్లో అమల్లో ఉన్న ఆస్తి బదలాయింపు చట్టాలకు లోబడి స్థిరాస్తుల క్రయ, విక్రయాలు, గిఫ్ట్-శెట్టిల్మెంట్స్ తదితర లావాదేవీలు కార్డు 2.0(ఆన్లైన్)ద్వారా రిజిస్ట్రేషన్ సేవలందించే ఉద్దేశ్యంతో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం పాడేరు నందు, అదే విధంగా రంపచోడవరం నందు తాజాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రారంభించి రిజిస్ట్రేషన్ సేవలు కూడా ప్రారంభించడం జరిగిందనీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జి రిజిస్ట్రార్ కె.ఉపేంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఫర్మ్ లు, సొసైటి లు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు ఇప్పటికే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నందు జరుగుతున్నాయనీ ఇప్పుడు తాజాగా అన్నిరకాల లావాదేవీలు రిజిస్ట్రేషన్ లు కార్యాలయాలు నందు ప్రారంభించామని రిజిస్ట్రార్ వెల్లడించారు. ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలను అందించే ఉద్దేశ్యంతో గిరిజన చట్టాలకు లోబడి రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభించబడం జరిగిందన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి సెర్టిఫైడ్ కాపీలను, ఇసి పత్రాలను పొందేందుకు దోహపడే ఈ రిజిస్ట్రేషన్ సేవలను వినయోగించుకోగలరని అయన పిలుపు నిచ్చారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చిరునామాలు:-

జిల్లా రిజిస్ట్రార్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఈ పీ అర్ గర్ల్స్ హై స్కూల్ ఎదురుగా, కుమ్మరపుట్టు, పాడేరు, రంపచోడవరం పీ ఎం అర్ సి భవనం మొదటి అంతస్తు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని రిజిస్ట్రార్ ఉపే%శీ%ద్రరావు తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో రిజిస్ట్రేషన్ చేపట్టే ప్రక్రియ విధానం:-

అండర్ రూల్ 18 ఆఫ్ ద షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ యాక్ట్ -1959 వైడ్ జి ఓ ఎం ఎస్ నంబర్ 763 తేదీ 11 ఆగస్ట్ 1969 కక్షిదారులు అనగా అమ్మకందారు మరియు కొనుగోలుదారు కచ్చితంగా గిరిజనులై ఉండాలన్నారు. సంబంధిత వ్యక్తులు(కక్షిదారులు) తప్పని సరిగా తాసీల్దార్ వారి కి సమర్పించాలి. ఫోరం -, కె మరియు సంబంధిత పత్రాలను ఉదాహరణ:కుల ధృవీకరణ పత్రం, ఆధార్ పత్రం, సంబంధిత ఫోరం -, కె ను తాసీల్దార్ వెరిఫై చేసుకొని ప్రొసీజర్ ప్రకారం ఫోరం - ఎల్ ను పీ ఓ ఐ టి డి ఎ వారి ద్వారా సబ్ కలెక్టర్ పాడేరు వారికి పంపించడం జరుగుతుందనీ తదుపరి సబ్ కలెక్టర్ పాడేరు వారు వెరిఫై చేసి తాసీల్దార్ ద్వారా పిఓ ఐ టీ డీ ఏ కి పంపించడం జరుగుతుందనీ రిజిస్ట్రార్ తెలిపారు. పీ ఓ ఐ టి డి ఎ వారు ఫోరం - ఎల్ ద్వారా ద్వారా అనుమతిస్తూ రిజిస్ట్రేషన్ కోసం సంబంధిత సబ్ రిజిస్ట్రార్ వారికి అదరైజేషన్ ఇవ్వడం జరుగుతుందనీ అయన తెలిపారు.తదుపరి కక్షదారులు అనగా అమ్మకందారు మరియు కొనుగోలుదారు వారి యొక్క వివరాలను మరియు ఆస్తి వివరాలను ప్రైమ్ మాడ్యుల్ నందు డాటా ఎంట్రీ చేసి అనే లైన్ ద్వారా సబ్ రిజిస్ట్రార్ వారికి పంపించాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ వారు మార్కెట్ వాల్యూ ను, నిషేదిత జాబితాను పరిశీలించిన తరువాత అన్ లైన్ ద్వారా ఆమోదం తెలుపుతారన్నారు. కక్షిదారులు గ్రాంట్ అప్రూవల్ రిసిప్ట్ తో పాటు గా సంబంధిత డాక్యుమెంట్ ను సబ్ రిజిస్ట్రార్ ముందు హాజరై నివేదించాలనీ ఆ డాక్యుమెంట్ ను సబ్ రిజిస్ట్రార్ పరిశీలించి ఫోరం - ఎల్ ఇతర సంబంధిత పత్రాలు పరిశీలించిన తరువాత రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేస్తారన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తైన డాక్యుమెంట్ వివరాలను సంబంధిత డెపార్ట్మెంట్స్ కు పంపించడం జరుగుతుందనీ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ అల్లూరి జిల్లా రిజిస్ట్రార్ టి.ఉపేంద్ర రావు వివరించారు.

చలో కలెక్టరేట్ విద్యావంతం చేయాలి

హుకుంపేట , మార్చి 4, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు, సీ హెచ్ డబ్ల్యూ లకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు చేయాలని కోరుతూ మార్చ్ 6వ తేది గురువారం చలో కలెక్టర్ కార్యక్రమం జయప్రదం చేయాలనీ సీఐటీయూ హుకుంపేట మండల కార్యదర్శి తమార్భ అప్పల కొండ పడాల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆశ వర్కర్లకు సిహెచ డబ్ల్యులకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సగం మరిచిపోయి,కొన్నింటిని మాత్రమే అమలు చేస్తామనడం హాస్యాస్పదమన్నారు.కనీస వేతనం రూ 26 వేలు,ఇన్సూరెన్స్ సౌకర్యం,మాతృత్వపు మెటర్నిటీ లీవ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ లు తప్పక నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సొంటేన హైమావతి, కొంతిలి వైస్ సర్పంచ్ దూరు కృష్ణా మూర్తి,మోహన్,ఆశవర్క్స్ పెద్దమ్మి,ముత్యాలమ్మ, కొండమ్మ, లక్ష్మీ పెద్దసంఖ్యలో ఆశవర్క్స్ పాల్గొన్నారు.

వరుస ప్రమాదాలు జరుగుతున్న కనీస జాగ్రత్తలు తీసుకోరా?

హైవే అథారిటీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

చింతపల్లి మార్చి 4 ప్రభాతవార్త.

లంబసింగి వయా జిమాడుగుల పాడేరు మీదుగా ఎన్హెచ్ 516 ఈ హైవే రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ హైవే అథారిటీ పట్టించుకోకపోవడంపై పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైవే పనులు జరుగుతున్న నేపద్యంలో రోడ్డుకి ఆనుకొని ఉన్న గ్రామాల్లో దుమ్ము దూళి పొగతో కూడుకున్న వాతావరణం కనిపిస్తుందని దీంతో అనారోగ్యానికి గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే ఒకవైపు అధిక దుమ్ము లేవడం వలన వాహనదారులకు రోడ్లు కనిపించక నిత్యం చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ విషయమై అనేకమార్లు అధికారులకు అలాగే కాంట్రాక్టర్లకు త

నైట్ స్టడీ విద్యార్థులకు అల్పాహారం అందజేసిన కొల్లేరు ఐటిఐ నిర్వాహకులు..!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హై స్కూలులో గత 45 రోజులనుండి నిర్వహిస్తున్న పదవతరగతి అదనపు తరగతులకు విశేష స్పందన లభిస్తుంది. ప్రతీరోజూ రాత్రివేళ ఎనిమిది గంటలవరకు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ తరగతుల్లో వెనుకబడిన విద్యార్థుల పై ప్రధాన దృష్టి సారిస్తున్నారు. చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. దీనిలో భాగంగా హెచ్.ఎమ్ చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చినగుమ్ములూరు కొల్లేరు ఐటిఐ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ బి.గోపాలరాజు, ట్రైనీ ఆఫీసర్ మందపాటి కృష్ణ, ఇన్ ఛార్జ్ శ్రావణిశిరీష, సూర్య,అరుణ్ కుమార్, ఐటిఐ విద్యార్థులు ఔదార్యంతో విద్యార్థులకు రుచికరమైన అల్పాహారాన్ని అందించారు. మంగళవారం మెగా గ్రాండ్ పరీక్షలకు సంబంధించి ఎస్.ఫల్గుణరావు ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్ కుమారి, చిన్నారావు, రమేష్ బాబు, శ్రీదేవి పాల్గొన్నారు.

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల భద్రత ఏర్పాట్లపై సిఐ సమీక్ష.!

నక్కపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర కలియుగ దైవం ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా అంచనాల కంటే అధికంగా భక్తులు వస్తారని ఉద్దేశంతో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసేందుకు సీఐకే. కుమార స్వామి ఆ ఏర్పాట్లపై ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల తొమ్మిదో రాత్రి నుంచి ప్రారంభమయ్యే వార్షిక కల్యాణోత్సవాలు ఐదు రోజులపాటు జరగనున్నాయి పదో తేదీన స్వామి వారి కళ్యాణం రథోత్సవం జరుగుతుంది. ఇందుకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లు కంట్రోల్ రూమ్ ఏర్పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర విషయాలపై ఆలయ అధికారులతో చర్చించారు. ఇదే కాకుండా పుణ్యస్నానాలు ఆచరించే బందుర సరస్సు ప్రాంతాన్ని, తప్పేదు గుళ్ళు వాహనాలు పార్కింగ్ తదితర ప్రదేశాలను పరిశీలించిన ఆయన పూర్తిస్థాయి బందోబస్తు పై సమీక్ష చేశారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉత్సవాలకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయని చెప్పారు. స్థానికులు మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు తో సహా గ్రామస్తులతో సీఐ ఉత్సవాలకు సంబంధించి మాట్లాడారు.

శ్రీరాంపురంలో 30 లీటర్లు నాటు సారాతో పట్టుబడిన మహిళ అరెస్ట్

పాయకరావుపేట రూరల్, మార్చి, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాంపురంలో మంగళ వారం 30 లీటర్లు నాటు సారాతో పట్టు బడిన మహిళను అరెస్ట్ చేసి, జైలుకు తర లించామని పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ జి శ్రీనివాసు తెలిపారు. తమ సిబ్బంది గ్రామంలోని కోనేరు వెనుక దాడులు నిర్వహించగా 30 లీటర్లు నాటు సారాతో ఆమె దొరికిందని చెప్పారు. పట్టుబడిన మహిళను యలమంచిలి ఎజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరచగా, కోర్టు వారి ఆదేశాలు మేరకు రిమాండ్ నిమిత్తం సబ్ జైలుకు తరలించామన్నారు. ఈ దాడుల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ వెంకటరమణ, కానిస్టేబుళ్ళు ఎమ్ దేవి, ఎన్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారని సిఐ శ్రీనివాసు తెలిపారు.

జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం,మార్చి 4,ప్రభాతవార్త

ఈ నెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను నియోజకవర్గ జనసైనికులు జయప్రదం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం నర్సీపట్నం కృష్ణాపేలస్‌లో ఆవిర్భావ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం తర్వాత నిర్వహిస్తోన్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. న భూతో న భవిష్యత్ అనే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. 2014లో పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నో కష్టనష్టాలు, ఆటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారన్నారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ది కోసం పవన్ కళ్యాణ్ పని చేయలేదన్నారు. మానవత్వం, నిజాయితీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారని చెప్పారు. కావున నియోజకవర్గంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు ఈ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శులు అల్లాడ సురేశ్, నమ్మి రమణరాజు, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం ప్రోగ్రాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్, గొలుగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నర్సీపట్నం ఎస్టీ సెల్ కన్వీనర్ డాక్టర్ కోనా నారాయణరావు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, వాసం వెంకటేష్, టౌన్ వీర మహిళ మంగ, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పశువైద్యాధికారులతో డిడి సమావేశం

నర్సీపట్నం,మార్చి 4,ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రాంతీయ పశు వైద్యశాలలో పశుసంవర్ధకశాఖ పాడేరు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నరసింహులు మంగళవారం గొలుగొండ, నర్సీపట్నం పశు వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ అధిక పాలు దిగుబడినిచ్చే మేలు జాతి పశువుల పెంపకంపై ఆసక్తి పెంచుటకు, శాస్త్రీయ పోషణ, యాజమాన్య పద్ధతుల ద్వారా పాల దిగుబడి పెంచవచ్చునని తెలుపుటకు, ఆ విధానాల ద్వారా పాడి రైతుల్లో పోటీతత్వం పెంపొందించుటకు ఔత్సాహిక యువ రైతులకు ఆసక్తి పెంచుట లక్ష్యంగా, ఉత్తరాంధ్ర స్థాయిలో మార్చి 14, 15, 16 తేదీలలో పాడి పశు వులకు మెగా పాల పోటీలు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముర్రా జాతి గేదెలు స్వదేశీ ఆవులు, విదేశీ సంకరజాతి ఆవులకు వేరువేరుగా నిర్వహించే ఈ పోటీలలో మొదటి ప్రైజ్ సుమారు రూ.50వేలు, రెండో ప్రైజ్ రూ.40వేలు, మూడో బహుమతి రూ. 25వేలుగా నిర్ణయించారన్నారు. అక్కడ వాతావరణ పరిస్థితులకు అలవాటు పడుటకుగాను రెండు రోజుల ముందు అనగా 12వ తేదీ నుండి కూడా పశువులను అక్కడికి అనుమతిస్తారని చెప్పారు. రెండు రోజులు పాటు నిపుణులచే పశుపోషణలో మెలకువలు, ముఖాముఖి సదస్సులు నిర్వహించబడునన్నారు. స్టీల్ కాన్, ప్లాస్టిక్ తొట్టి, పశువుల అవసరమైన ఇతర సామాగ్రి, ఆరు రోజులకి సరిపడా మేత, నీరు, దాణా, సర్టిఫికేట్, మెమొంటోతో పాటు ఒక్కొక్క పశువుతో ఇద్దరు మనుషులకు ఉచిత రవాణా, వసతి, భోజనం సదుపాయం అందజేస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు సమీపంలోని రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, నర్సీపట్నం, గొలుగొండ పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సీపట్నంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం హర్షణీయం

నర్సీపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసినందుకు గుప్తా వారి బృందాన్ని పెదబొద్దేపల్లి 11వ వార్డు కౌన్సిలర్ భేతిరెడ్డి విజయ్ కుమార్ బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్లడ్ అవసరంలో ఉన్న వారు విశాఖపట్నం వరకు వెళ్లాల్సి వచ్చేదని అక్కడ సరైన డాక్యుమెంట్స్ లేకపోయినా శాంపిల్స్ లేకపోయినా తిరుగు రావాల్సి వచ్చేదన్నారు. ఒకవేళ డోనర్ లేకపోయినా డోనర్ ఉండి విశాఖ రాకపోయినా ఎన్నో అవస్థలు పడేవారని, కానీ ఇప్పుడు నర్సీపట్నంలోనే ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం చాలా అనందించదగ్గ విషయమని తెలియజేస్తూ బ్లడ్ అవసరమైన వారు బ్లడ్ ని తీసుకోవడమే కాక బ్లడ్ ఇవ్వడం కూడా అలవాటు చేసుకోవాలని, తద్వారా రెండు నిండు ప్రాణాలకు భరోసా కల్పించిన వారు అవుతారని ఆయన తెలియజేశారు. ఇప్పుడు వరకు 35 సార్లు బ్లడ్ డొనేట్ చేయడం జరిగిందని, ఇంతకంటే ఇంకా ఎక్కువ ఇచ్చినవారు నర్సీపట్నం ప్రాంతంలో చాలా మంది ఉన్నారని బ్లడ్ ఇవ్వడంలో నర్సీపట్నం ప్రాంత ప్రజలు మంచి అవగాహన ఉందని దానికి కారణం ఎక్కడో ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థలు క్లబ్స్ ప్రేరణ అని ఆయన తెలియజేశారు.

మంత్రి అచ్చెంనాయుడు యూటీఎఫ్‌పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

అనకాపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంత్రి అచ్చెంనాయుడు యుటీఎఫ్‌కు వైసీపీ ముసుగువేస్తూ చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదని విశాఖపట్నం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్ లు డిమాండ్ చేశారు. యుటీఎఫ్ కు వైసీపీ ముసుగు వేయడం సరికాదని, వాస్తవానికి ఏపీటీఎఫ్, పీఆర్ టీయు అభ్యర్థులకు కూటమి ముసుగు వేయడం ద్వారా అధికార పక్షమే ఉపాధ్యాయ ఉద్యమంలో చీలికలు తెచ్చిందని వారు విమర్శించారు. కూటమి బహిరంగంగా మద్దతు పలికిన అభ్యర్థి ఓటమి చెందడం, వారు విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలకు చెంపపెట్టు అని ఇప్పటికైనా గ్రహించాలని కోరారు. ఈ ఎన్నికల్లో పీడీఎఫ్ స్వతంత్రంగా పోటీ చేసిందని దానికి యుటియఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని వారు గుర్తు చేసారు. యుటీఎఫ్ ఏ అధికార, ప్రతిపక్ష పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా ఉండదని, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసేటువంటి సంస్థయని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడే సంస్థయని, యుటీఎఫ్‌కి రాజకీయాలు అంటగట్టడం సరికాదని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని,ఈ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన యుటీఎఫ్ స్థైర్యం దిగజారదని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యా వినాశకర విధా నాలనే ఈ ప్రభుత్వం కొనసాగిస్తూ మరింత ప్రమాదకరంగా అమలు చేస్తున్నదని, వాటిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే దిశగా మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని వారు స్పష్టం చేసారు.

ఉపాధ్యాయులు గెలిచారు.. కూటమి నాయకులు ఓడారు..!

ఆదివాసీ పార్టీ నేత మొట్టడం రాజుబాబు ఎద్దేవా

కొయ్యూరు జనవరి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచింది ఉపాధ్యాయులని, ఓడింది మాత్రం కూటమి నాయకులని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఎద్దేవా చేసారు. రాజకీయాలకు అతీతంగా పెద్దలసభ(శాసన మండలి)ఉండాలన్నారు.. శాసన మండలి సభ్యులైన ఎమ్మెల్సీ ఎన్నిక గవర్నర్ కోటా, పట్టభద్రుల కోటా,ఉపాధ్యా యుల కోటా,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కోటా,ఎమ్మెల్యేల కోటా ఇలా వివిధ రూపాలలో ఎమ్మెల్సీలు ఉంటారని, సాధారణంగా ఎమ్మెల్యే కోటా,స్థానికసంస్థల ప్రజా ప్రతినిధుల కోటాలలో ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయ పార్టీల ప్రమేయం ఉంటుందన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూర్తిగా రాజకీయమే నడిచిందన్నారు. బహిరంగానే రాజకీయ పార్టీల మద్దతుతో ఎన్నికలు జరిగాయని, కొందరు రాజకీయ నేతలు,కార్యకర్తలు, చోటా మోటా నాయకులు ఉన్నత పాఠశాలల్లోకి చొరబడి ఉన్నత విద్యావంతులైన మేధావులకు ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులే పోటి చేస్తారని, వారే ఓట్లు వేసుకుంటారని ,ఎవరు గెలిచిన ఉపాధ్యాయుడే గెలుస్తాడని అలాంటి పోటీల్లో అనవసరంగా కూటమి నాయకులు తలదూర్చి ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం దురదృష్టకరమన్నారు. .ఏది ఏమైనా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుడు గెలిచాడని,కూటమి నాయకులు ఓడిపోయారని ఆయన ఎద్దేవా చేసారు

ఈదురుపాలెం పీహెచ్‌సినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌ఓ డా.సి జమాల్ భాషా

పాడేరు, మార్చి4, ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా పాడేరు మండలం ఈదురుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి జమాల్ భాషా ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. ఆశ మీటింగ్ కావడంతో ఆరోగ్య కేంద్రంలో ముందుగా అన్ని వార్డులను, అందుబాటులో ఉన్న అత్యవసర మందులను, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆశ మీటింగ్ నకు హాజరైన ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ మత శిశు మరణాల గురించి హై రిస్క్ గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. టీబీ లక్షణాలతో బాధపడుతున్నా వారిని సకాలంలో గుర్తించి వెంటనే కళ్ళే (కపం) పరీక్ష చేయించాలని నిర్ధారణ ఆనంతరం మందులు వాడుతున్నటువంటి క్షయ రోగికి ప్రభుత్వం పౌష్టికాహారం కింద ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలల వరకు అందిస్తుందని, అదనంగా గిరిజన ప్రాంత క్షయ వ్యాధిగ్రస్తులకు 750 రూపాయలు అనగా మొత్తం 6750 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ నాగడుతో తో సరైనటువంటి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పీ హెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ శ్రీను డాక్టర్ నరసింహ , జిల్లా టీబీ కోఆర్డినేటర్ శేషగిరి, వెంకటేశ్వర్లు, టీబీ సూపర్వైజర్ సదానంద ,ఫీల్డ్ కోఆర్డినేటర్ ధనరాజు ,పిహెచ్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త

జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారిక శాఖ లోకల్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవంలో భాగంగా ఈ క్రింది అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1. సోషల్ మీడియా2. స్వీయ రక్షణ 3. పని ప్రదేశంలో భద్రత 4. బహిరంగ ప్రదేశాలలో రక్షణ 5. స్త్రీల భద్రతలో పురుషుల పాత్ర ఈ అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారికి డెబిట్ పోటీలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ యువత సోషల్ మీడియాను సక్రమంగా ఉపయోగించి సరైన మార్గాలను ఎంచుకోవడానికి విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి. రమేష్ బాబు జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ యువతీ యువకులందరకు స్వీయ రక్షణకు కరాటి కుంపు యోగ మొదలైన కోర్సులలో శిక్షణ పొందాలని తెలిపారు. పాడేరు సబ్ ఇన్స్పెక్టర్ కే.గోవిందరావు మాట్లాడుతూ సోషల్ మీడియా స్వీయ రక్షణలో విద్యార్థుల విద్యార్థులు ఎలా మెలగాలో యువత చెడు మార్గాల గుండా వెళ్లకుండా కెరియర్ను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. డెబిట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా ఎస్పీ చే బహుమతులు ఇవ్వనున్నారన్నారు. మొదటి బహుమతి ఎం.శిరీష రెండవ బహుమతిగా సి హెచ్ నాగేంద్ర తృతీయ బహుమతిగా డీ.సువర్ణ, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు మహిళా సాధికారిక కన్వీనర్ పి సౌజన్య కె నిర్మల టి సుమిత్ర ఇవి జయలక్ష్మి యు వరిజ జి గోవిందరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త

మండలంలోని పదో తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అవసరమైన స్టేషనరీని మంగళవారం రిషి విద్యా సంస్థల యాజ మాన్యం ఉచితంగా అందించారు. ఇందులో భాగంగా మండలంలోని డౌనూరు, చిట్టెంపాడు ఆశ్రమ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. నర్సీపట్నంకు చెందిన రిషి విద్యసంస్థలైన రిషి అగ్రి కల్చర్ పాలిటెక్నిక్,రిషి ఇంటర్,రిషి డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు పంపిణీ చేశారు. అలాగే ఈ సందర్భంగా రిషి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ- మండలంలోని అన్ని పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. అలాగే మండల టాపర్ గా నిలిచిన స్టడెంట్ కి ఫీజులో 50శాతం రాయితీ ఉంటుందని, స్టూడెంట్స్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి ఫీజులో రాయితీ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిషి విద్యసంస్థల ఏవో శ్రీను , పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

తాళ్లపాలెం ఆదర్శ గ్రామానికి అందరూ సహకరించాలి.. ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

తాళ్లపాలెం ఆదర్శ గ్రామంగా ఎంపికయిన నేపథ్యంలో ప్రజలందరూ సహకారాన్ని అందించాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. మంగళవారం కిర్రాబు పంచాయితీ తాళ్ళపాలెం గ్రామంలో సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ అధ్యక్షతన మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులుతో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామంలో చెత్త లేకుండా చేయాలని అన్నారు. చెత్తను సంపద కేంద్రాలకు తరలించడానికి గ్రీన్ అంబాసిడర్లు ఉన్నారని వెల్లడించారు. ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం సర్పంచ్ బుజ్జమ్మ పర్యవేక్షణలో ప్రారంభించారు. పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజ లక్ష్యం నెరవేరుతుందని ఎంపిడిఓ వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బుజ్జమ్మ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, కార్యదర్శి గోవింద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్థానికులు పాల్గొన్నారు.

250 మంది పదో తరగతి గిరిజన విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

రాజమహేంద్రవరం సాధు జనార్ధనారావు మెమొరీయేల్ సొసైటీ వారి ఆధ్వరంలో మంగళవారం మండలంలో అన్ని ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు వ్రాయడానికి సిద్ధంగా ఉన్నవారికి అవసరమైన పెన్నులు, అట్టలు, ఫైల్స్ ను సొసైటీ అధ్యక్షులు కోటేశ్వరరావు పంపిణీ చేశారు. బోర్నగూడెం ఆశ్రమోన్న త పాఠశాలలో హెచ్. యం. రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ అమినాబాద్, బోర్నగూడెం, జడ్డంగి, సింగంపల్లి, రాజవొమ్మంగి బాలురు, రాజవొమ్మంగి బా లికొన్నత ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న 250 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు, అట్టలు, ఫైల్స్ పంపిణీ చేసినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో అన్ని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజ్ దినకర్, నాగసుశీల, శైలజ, ప్రమీలరాణి, సుబ్రమన్యేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో తహసిల్దార్ సమీక్ష

రెవెన్యూ పరిధి అంశాలపై సూచనలు

గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త

మండలంలో రెవెన్యూ పరిధిలో సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన అవసరమని జీకేవీధి తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక సిబ్బంది సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో గల 135 రెవెన్యూ గ్రామాలలో రైతులకు తప్పనిసరిగా గుర్తింపు సంఖ్య నమోదు చేయాలని రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ముగింపు అంశాలపై చర్చించారు.రీ సర్వే చేయు విధానాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ పరిధిలో సమస్యల పరిష్కారానికి సిబ్బంది అన్నివేళలా సంసిద్ధంగా ఉండాలని సూచించారు. జీవో నెంబర్ 23 ప్రకారం గతంలో ఇచ్చిన ఇంటి స్థలాల వాస్తవాలపై దర్యాప్తు చేపట్టాలన్నారు.భూ సంబంధిత సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆర్ఎస్డిటి సుమతి సత్యనారాయణ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహాదేవ్, వీఆర్వోలు వీఆర్ఏలు సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

చింతపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులను అమానుషంగా దండించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసు కోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధాన ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థి తండ్రి కిలో పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులపై దాడి చేసిన అకౌంటెంట్ ముగ్గురు ఉపాధ్యాయులపై గురుకు లం నెక్స్ట్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. సంఘటన ఫిబ్రవరి 11న జరిగితే ఆధారాలు విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారే తప్ప విద్యార్థులపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఉపాధ్యాయులు అకౌంటెంట్ పై కనీస చర్యలు తీసుకోలేదన్నారు. జిల్లా కలెక్టర్ గురుకులం నెక్స్ట్ అధికారులు స్పందించి విద్యార్థులపై అమానుషంగా దాడి చేసిన ముగ్గురు ఉపాధ్యాయులు అకౌంటెంట్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గురుకులం నెక్స్ట్ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారని తెలుసు కున్న స్థానిక ఎస్సైలు వెంకటేశ్వరరావు రమణలు పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రులు ఉపాధ్యాయు లతో మాట్లాడారు.తల్లిదండ్రులు ఆందోళన చేయవద్దని ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నారని ఎస్ఐలు చెప్పారు. కాగా పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ అమరావతి నెక్స్ట్ గురుకులం అధికారులతో ఫోన్లో మాట్లాడి తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్నారని తెలియజేశారు. దీంతో నెక్స్ట్ గురుకులం అధికారులు రెండు రోజుల్లో బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు దీంతో తల్లిదండ్రులు నిదానించి ఆందోళనను విరమించారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకు

విద్యార్థుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే అదితి

విజయనగరం, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి

విదేశాల్లో వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శాసనసభలో ప్రస్తావించారు. మంగళవారం ఆమె సభలో మాట్లాడుతూ కోవిడ్ 19తో పాటు ఉ క్రెయిన్ యుద్ధ సమయంలో విదేశాల్లో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు చదువు పూర్తి చెయ్యకుండా మధ్యలోనే స్వదేశానికి వచ్చారని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ఆ యా విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విజయనగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేశారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడిన విద్యార్థినీ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోలేకపోతున్నారనేది కఠినమైన వాస్తవమన్నారు. స్పష్టత లేకపోవడంతో ఆ యా విద్యార్థులు ఇతర రాష్ట్రాలను ఎంచుకుంటున్నారని, దీంతో రాష్ట్రం ఆశావహ యువ వైద్య విద్యార్థినీ విద్యార్థులను కోల్పోతోందని అదితి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో వంటకాలు

తెర్లాం, మార్చి 4 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కాలం రాజుపేట అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఒ రాజ్యలక్ష్మి చిరు ధాన్యాలతో వంటకాలను ఎలా తయారు చేయాలో గర్భిణీల కు, బాలింతలకు చేసి చూపించారు. అలాగే చిరుధాన్యాలలో ఉన్న పోషకాలపై వివరించారు. గర్భిణీలు, బాలింతలు పోషకాలు సమృద్ధిగా ఉన్న మిల్లట్‌లతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొవచ్చనన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆనందంగా ఉంటుం దన్నారు. వివిధ రకాల మిల్లట్‌లను ఎగ్జిబిషన్‌గా ఉంచి వాటి వల్ల కలుగు లాభాలను లబ్దిదారులకు తెలియజేసి రాగులతో అరిసెలు చేయించారు. అలాగే పలు రకాల వంటకాలపై అవగాహన పరిచారు. అనంతరం జె.కొత్తవలస, పూనువలస, చినపాలవలస అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేసి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్వాడీ కార్యకర్తలు దమయంతి, లక్ష్మి, దుర్గ, సావిత్రి ఉన్నారు.

ఈ నెల 10లోగా ఇళ్లకోసం ఆన్‌లైన్ చేసుకోవాలి

బలిజిపేట, మార్చి 4 ప్రభాతవార్త

పిఎంఎవై కింద ఇళ్ల మంజూరు కావాలంటే ఎల్‌పిసి, కేస్ట్, ఇన్‌కం, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా సచివాలయంలో ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ జి.దివాకర్ మంగళవారం తెలిపారు. నారాయణపురంలో జరిగిన ఇళ్ల డ్రైవ్ చేస్తున్న సందర్భంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్, విఆర్ఒ, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడి రైతులకు సబ్సిడీపై కవర్లు మంజూరు

చీపురుపల్లి, మార్చి 4 ప్రభాతవార్త

మామిడి పండించే రైతులకు ఈ ఏడాది ప్రభుత్వం సబ్సిడీ ధరపైన కవర్లు మంజూరు చేస్తుందని చీపురుపల్లి మండల హార్టికల్చర్ అధికారి సి.హెచ్.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం నాడు చీపురుపల్లి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మామిడి పండించే రైతులకు ఎటువంటి నష్టాలు వాటిల్లకుండా మామిడి పిందే దశ నుంచి రక్షణ కోసం సబ్సిడీ ధరలపైన కవర్లను మంజూరు చేస్తున్నామన్నారు. మామిడి రైతులు కవర్లను ఉపయోగించడం వల్ల మెరుగైన లాభాలను సాధించగలరని ఆయన వివరించారు. ప్రత్యేకించి బంగినపల్లి, సువర్ణరేఖ, పణుకులు వంటి రకాల మామిడి కాయలకు మామిడి పిందె నిమ్మకాయ సైజు దశలో ఉన్నప్పటి నుంచి కవరు వినియోగించడం వల్ల చీడపీడల నుంచి మామిడి పంటకు రక్షణ లభిస్తుందన్నారు. పిల్లల దశలోనే కవర్లను కట్టడానికి రైతులకు లేబర్ ఖర్చు అయినప్పటికీ మామిడి సాగులో భాగంగా పలుమార్లు చేయాల్సిన మందుల పిచికారి ఖర్చులు తగ్గుతాయని ఆయన తెలిపారు. సహజంగా సూర్యరశ్మి నుంచి లబించే శక్తిలో పాటు కవర్లలో మామిడికాయలను భద్రపరచడం ద్వారా ఎటువంటి మచ్చలు పురుగులు లేకుండా క్వాలిటీ దిగుబడితో మామిడి పంట రైతులకు లబిస్తుందన్నారు. మామిడి పంటను పది రోజుల ముందు కోతకు సిద్ధం చేసినప్పుడు కవర్లను తొలగించే ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ విధానం ద్వారా మామిడి కాయలు క్వాలిటీతో పాటు రుచిని కూడా అందిస్తాయని ఆయన వివరించారు. ఒక ఎకరాకు నాలుగు వేల కవర్లు అవసరం కాగా యాభై శాతం సబ్సిడీపైన రెండు రూపాలయ విలువగల ఒక్కో కవరుని రూపాయికే మాత్రమే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా ఎక్కడ పంటకు అవసరమైన నాలుగు వేల కవర్లను సబ్సిడీ ధరపైన నాలుగు వేల రూపాయలకే రైతులు పొందువచ్చనన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా కొనుగోలు చేసిన బిల్లులను కూడా అనుమతిస్తామని ఈ సదర్భంగా ఆయన తెలిపారు. పేరిపి విహెచ్ఎఆర్ సోనియా, పెదనాడపల్లి విహెచ్ఎ ఎం.యామిని, దివ్య పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసి పెట్టి సద్వినియోగం చేసుకోవాలి

పాచిపెంట, మార్చి 4 ప్రభాతవార్త

మెట్టు పంటలు వేసే రైతులు వర్షపునీటిని నిల్వ చేసుకుని ఒకటి రెండు తడులు ఇవ్వడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అదికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో కూనం, బందవలస గ్రామంలో రైతుల పొలం పిలుస్తోంది సమావేశంలో మాట్లాడుతూ కూనం బందవలస రెవెన్యూ గ్రామం పరిధిలో ఎక్కువగా పత్తి పంట పండిస్తున్నారని ఫారంపాండ్ ఏర్పాటు చేసుకోవడం ద్వార నీటిని నిల్వ చేయవచ్చని అలాగే వేసవిలో వాలుకి అడ్డంగా దున్నడం వల్ల, వాలుకి పైన కందకం తవ్వడం ద్వారా కూడా నీటిని భూమిఒ నిల్వ చేసుకోవచ్చని అలాగే ఫారంపాండ్‌లు కందకాలు ద్వారా నీటిని నిల్వ చేయడం ద్వారా బావులను కూడా రీచార్జ్ చేయవచ్చని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటల స్థానంలో తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాదించే దిశగా ఆలోచనలు చేయాలని ఎలాంటి పంట పండని ప్రాంతాలలో నిమ్మగడ్డి వంటి పంటల సాగు చేపట్టడం ద్వారా అధిక ఆదాయాన్ని అతి తక్కువ ఖర్చుతోనే పొందవచ్చని సూచించారు. అలాగే పంచాయతీ చెరువులలో చేపలు పెంచుకోవడం వరి పంటతో పాటుగా చేపల పెంపకం చేపట్టడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని పెరటి కూరగాయలు పెరటి కోళ్ల సాగు చేయడం ద్వారా సమీకృత వ్యవసాయ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చనని తెలిపారు. అలాగే నీటి వసతి ఉన్నవాళ్లు వేసవిలో అపరాలు సాగు చేపట్టడం ద్వారా భూమిలో జీవ వైవిద్యాన్ని పెంచి రాబోయే ఖరీఫ్ సీజనల్లో వేసే పంటల ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చునని భూమిని వేసవిలో పంటలతో కప్పి ఉంచడం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. రైతులకు చిరుధాన్యాల సాగు ఎంతో ప్రోత్సహం ఇస్తుందని మహిళా రైతు దేవి అన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అశ్విని, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారానికి వినతి పత్రం

సాలూరు, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు తీర్చడానికి నిర్లక్ష్యం వహిస్తుందని అందుకనే ఈ నెల 6తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని ఆశా వర్కర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపి ఆశ వర్కర్ యూనియన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం అందులో భాగంగా సిఐటియు నాయకులు ఎన్.వైనాయుడు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సాలూరు మండలం మామిడిపల్లి అలాగే పొలం మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆశాలు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాని అలాగే పని బారం తగ్గించి శెలవులు ఇవ్వాలని వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తెలిపారు. మరియమ్మ, రమణమ్మ, సరోజని, ఆదిలక్ష్మి, త్రివేణి, రాజేశ్వరి, శ్రీదేవి పాల్గొన్నారు.

పాఠశాలలో పూర్వ విద్యార్థి సభావేదిక ఆవిష్కరణ

సాలూరు, మార్చి 4 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి మండపల్లి నారాయణరావు లక్షా డబ్బైఐదు వేలతో సభావేదికను నిర్మించారు. తాను విద్య నేర్చుకున్న పాఠశాలలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ నిర్మాణం చేసినట్లు తెలిపారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ నల్లా తిరుపతినాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇలాంటి నిర్వహణ కార్యక్రమంలో నేను కూడా పాల్గొనే అవకాశం రావడం చాలా సంతో షంగా ఉందని అన్నారు. నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ప్రదాన ఉపాధ్యాయులు దత్తి అప్పలనాయుడు, స్టాప్ సెక్రటరీ కె.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివే పూర్వ విద్యార్థులు చాలా ఉన్నత స్థానంలో ఉన్నారని నారాయణరావు నిర్మించే ఈ సభావేదిక ప్రతి విద్యార్థికి స్ఫూర్తి నిస్తుందని కొనియాడారు. యాసర్ల అప్పారావు, స్వామినాయుడు, ప్రసాద , ప్రభుత్వ బాఇకల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి యాత్రకు తరలి వెళ్ళిన భక్తజనం

గరివిడి, మార్చి 4 ప్రభాతవార్త

చీపురుపల్లిలో నిర్వహిస్తున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవానికి గరివిడి మండల ప్రజలు తరలి వెళ్ళారు. భక్తి ప్రపత్తులతో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. గతంలో కంటే అధిక సంఖ్యలో ప్రజలు అమ్మవారి ఆశీస్సులు కోసం తరలి వెళ్లడంతో దర్శన ప్రాంతం భక్తజనులతో కిటకిటలాడింది. సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన భక్తులు పులకించి పోయారు. అమ్మవారి దర్శనం కోసం కాలి నడకన, ఆటోలు, ఇతర వాహనాలతో పయనించి భక్తకోటి అమ్మవారి అనుగ్రహానికి ప్రాప్తులయ్యారు. గరివిడి మండల తహశీల్దార్ చింత బంగార్రాజు, రెవెన్యూ అధికారులు అచ్యుతరావు, సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంఒ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

రోగ నివారణకు ఆయుర్వేద వైద్యం మేలు : డాక్టర్ విజయ్‌కుమార్

నెల్లిమర్ల, మార్చి 4 ప్రభాతవార్త

రోగ నివారణకు ఆయుర్వేద వైద్యం ఎంతో మేలని సెంచురియల్ విశ్వవిద్యాలయం వెల్‌నెస్ సెంటర్ డాక్టర్ విజయకుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధులు వచ్చిన తరువాత జాగ్రత్తలు తీసుకోవడం కంటే అవి రాకుండా ముందుస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయుర్వేదం వల్ల కలిగే ప్రయోజనాలపై ఆయన వివరించారు. ప్రాణం పోసేవాడు దేవుడు ప్రాణం నిలబెట్టే వాడే వైద్యుడు అనే నానుడి తెలిసిందేనన్నారు. ప్రస్తుతం ఆయురే ్వదంలో పంచకర్త బాగా ప్రసిద్ధి చెందిందన్నారు. వాటిని పాటించడం ద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మొహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డాక్టర అయేష్‌కాంత్ జెనా, ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ ఆచార్యులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీఓ ఆగ్రహం

కొత్తవలస, మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే రైతులకు జరిగే అన్యాయంపై విజయనగరం ఆర్డీఒ డి.కీర్తి మంగళవారం కొత్తవలస రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె వాగ్దేవి కళాశాలలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష రాస్తున్న విద్యార్థుల గదులకు వెళ్ళి తనిఖీ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాపల్లి గ్రామ రైతులు కొత్తవలసలో రెవెన్యూ డివిజిన్ అధికారికి తమ సమస్యను విన్నవించినా పట్టించుకోలేదని ఆవె వద్ద రైతులు మొరపెట్టుకున్నారు. దీంతో ఆమె సిబ్బందిపై కాస్తంత అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాపల్లి రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పార్వతీపురం, మార్చి 4 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఈ నెల 8వతేదీన ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన చాంబర్‌లో మహిళా దినోత్సవ వేడుకలపై సంబందిత అధికారులతో కలెక్టర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆనాటికే ఎన్నికల కోడ్ ముగిసే అవకాశం ఉన్నందున మహిళా దినోత్సవం వేడుకలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను గుర్తించి వారి విజయగాథలతో ఇతర మహిళల్లో స్ఫూర్తిని నింపాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడే మహిళలు, ఇతరులకు రోల్ మోడల్‌గా నిలిచిన మహిళలను సన్మానించాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి సహాయం పొంది ఆర్థికంగా ఎదిగిన మహిళలు, మహిళా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలని బ్యాంకు లింకేజీలను ఈ వేడుకల్లో ప్రమోట్ చేయాలని సూచించారు. మహిళలకు మెగా చెక్కుల పంపిణీ వంటివి చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎఎస్పీ సురాన అంకిత్ మహావీర్, డిఆర్ఒ కె.హేమలత, జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారి డాక్టర్ టి.కనకదుర్గ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, ఐపీఒ వి.కె.వర్ధన్, ఎల్డీఎం ఎన్. విజయ్‌స్వరూప్, డీఎస్టీఒ కె.సాయికృష్ణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది : మాజీ ఎమ్మెల్యే

గజపతినగరం, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని, ఇందుకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలతాలే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలన పట్ల మేధావుల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. ఉపాధ్యాయులను ఎన్నో ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేసిన ఉపాధ్యాయులు భయపడకుండా తగిన గుణపాఠం చెప్పారన్నారు. టిడిపి, జనసేన బలపరిచిన పాకలపాటి రఘువర్మ ఓటమి చెంపపెట్టు అన్నారు. ఓటమిని హుందగా అంగీకరించకుండా టీడీపీ నేతలు దొంక తిరుగుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. రఘువర్మ కోసం ప్రత్యేకంగా ప్రచారం చేసి, ఇప్పుడు శ్రీనివావాసులునాయుడు కూడా కూటమి బలపరిచిన వ్యక్తి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తొమ్మిది నెలల పాలనలో ఉపాధ్యాయులు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం వల్లే ఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పారన్నారు. అబద్దాలు హామీలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఏఒక్క హామీని ఇప్పటి వరకు అమలు చేచకపోవడం చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అద్యక్షుడు బూడి వెంకటరావు, సర్పంచ్ బెల్లాన త్రినాథరావు, ఉప సర్పంచ్ మండ సురేష్, ఎసిపిఎస్ మూర్తి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

మక్కువ, మార్చి 4 ప్రభాతవార్త

మార్కొండపుట్టి పంచాయతీ పెదఘూశీల గ్రామంలో ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డును మండల ఇంజనీరింగ్ అధికారి బి.రజిత్‌తో పాటు ఎంపిడివో డిడి స్వరూపారాణి పరిశీలించడం జరిగింది. నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుకు క్యూరింగ్ చేయాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. ఇదే పంచాయతీలో తెలగవలస గ్రామంలో ఉపాధి నిధులతో జరుగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, గ్రామం వద్ద పనుకుబందపై కొబ్బరి మొక్కల ప్లాంటేషన్‌ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సీత, సాంకేతిక సహాయకులు శ్రీనివాసరావు, క్షేత్ర సహాయకులు కోన అప్పారావు పాల్గొన్నారు.

జిన్నాంలో పొలం పిలుస్తోంది..

గజపతినగరం, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలోని జిన్నాం రైతు సేవ కేంద్రంలో బుధవారం మండ వ్యవసాయశాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం వ్యవసాయ సహాయ సంచాలకులు మహరాజన్ మాట్లాడుతూ రైతులు రాబోయే కాంలో పిఎండిఎస్ విధానంలో నువ్వు పంటతో పాటు ఇతర రకాల విత్తనాల వినియోగించడం వల్ల నేల సారవంతమవుతుందన్నారు. భూ పోషకాలను పెంచే సూక్ష్మజీవుల పెంపు జరుగుతుందని, దాని ద్వారా ఎరువుల వినియోగం తగ్గించవచ్చని తెలిపారు. ఎరువుల వినియోగి వివరిస్తూ వీటిపైన ప్రభుత్వం వచ్చే రాయితీ వివరాలు తెలిపారు. రైతుల పంటకు అవసరమగు ఎరువులు వాడాలని సూచించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి గోవిందమ్మ మాట్లాడుతూ నువ్వు పంట యాజమాన్యం కిచెన్ గార్డెన్, హోం కంపోస్టింగ్ విధానాల మీద రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సి.హెచ్. ధనలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఎత్తివేత

విజయనగరం, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తివేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈమేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎత్తివేస్తూ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త
25 Glorious years

రంగరాయపురంలో వైభవంగా శ్రీ వీరాంజనేయ తీర్థం

లక్కవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త

రంగరాయపురం గ్రామం విశాఖ అరుకు ప్రధాన రహదారిపై గల శ్రీ వీరాంజనేయ 25వ వార్షికోత్సవ తీర్థం మంగళవారం ఆలయ దర్మకర్త పిల్లా గోవిందరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు బాగస్వామ్యంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే స్వామి వారికి గోవిందరావు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు ఈ సందర్భంగా డ్యాన్ బేబి డ్యాన్స్ అనే సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల సీతప్ప, పిల్లా నర్సమ్మ, దొరపిల్ల సన్యాసిరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ కె.బీముడు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపి ఆటో డ్రైవర్ల అండర్ వర్కర్స్ ఫెడరేషన్ ఎఐటియుసి అనుబంద పిలుపు మేరకు ఎస్.కోట పాత బస్టాండ్ వద్ద దేవి మండపం ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బీముడు మాట్లాడుతూ వాహనమిత్ర 15 వేలు ఇవ్వాలని జీవో నెంబర్ 21,31 రద్దు చేయాని డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునాలోచన చేయాలని అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్ల, మోటారు కార్మికుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకు హామీలు నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.సురేష్, పండు, జి.కృష్ణ, టి.అయ్యంనాయుడు దేవి ఆటో వర్కర్స్ యూనియన్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

చీపురుపల్లి, మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులనాయుడు ఎమ్మెల్సీగా ఎన్నికైన తరువాత మొట్టమొదటిసారిగా చీపురుపల్లిలో శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగవారం స్థానిక అమ్మవారి ఆలయం నందు అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ప్రదానార్చకులు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గాదె శ్రీనివాసులనాయుడుకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చీపురుపల్లిలో గల పలువురు ఉపాధ్యాయులు గాదె శ్రీనివాసులనాయుడు అభినందించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఈవో బి.శ్రీనివాసరావు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడుకి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, ఎస్.రమేష్‌నాయుడు, ఎం.జగన్నాథం, జి.సత్యనారాయణ, కంది గోపి, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ రహదారి సర్వీస్‌రోడ్డు నిర్మాణం చేపట్టాలి

పాచిపెంట, మార్చి 4 ప్రభాతవార్త

గ్రీన్‌ఫీల్డ్ రహదారి బయట నుంచి రైతులు రాకపోకలకు సర్వీసు రోడ్డు నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని సిపిఎం, మండల ఉపాధ్యఓఉడు మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు కొరిపి రవీంరద, సిపిఎం నాయకులు కె.ఈశ్వరరావు మాట్లాడుతూ భూముల్లోకి వెళ్లేందుకు రహదారి నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. హైవే రహదారి ఇరువైపులా పంట భూముల్లో వెళ్లేందుకు పంటలు తెచ్చుకోవడానికి వీలుగా గ్రీన్‌ఫీల్డ్ చుట్టూ కడుతున్న గోడ వెలుపల నుంచి సర్వీస్‌రోడ్డు నిర్మించి రైతుల ఆదుకోవాలని కోరారు. తహశీల్దార్ రవి మాట్లాడుతూ నేను పంట భూములను పరిశీలించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి ఆటంకాలు తొలగించాలి

శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త

ఎస్.కోట పంచాయతీ పరిధిలో ఉన్న పుణ్యగిరి గ్రామానికి చేపడుతున్న రోడ్డు నిర్మాణానికి సంబందించి ఆటంకాలు తొలగించాలని కోరుతూ జనసేనపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహశీల్దార్‌కు పలువురు గిరిజనులు వినతి పత్రం

పోలిపల్లి ఆదాయం లక్షల్లో ... సౌకర్యాలు చుక్కల్లో

-భక్తులకు శరగోపం పెడుతున్న దేవాదాయ ధర్మధాయశాఖ

రాజాం, మార్చి 4 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో పోలిపల్లి అమ్మవారు అంటే భక్తులకు అపారమైన నమ్మకం. తమ కోర్కెలను తీర్చే కల్పవల్లిగా కొంగు బంగారంగా కొలుచుకుంటారు. ఈ పోలిపల్లి పైడితల్లమ్మ ప్రతి ఏటా మాఘమాసంలో జాతరను ఏర్పాటు చేస్తారు. అలాగే ఈ ఏడాది కూడా మార్చి 9 నుంచి మూడు రోజుల పాటు అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా జరుపుటకు ఆలయ కమిటీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జాతరకు ఉత్తరాది జిల్లాల నుంచి కాకుండా ఒరిస్సా నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. అలాగే ప్రతి ఏడాది అమ్మ వారి ఆదాయం లక్షల్లో వచ్చి చేకూరుతాయి. జాతరకు వచ్చిన భక్తులకు దేవాదాయశాఖ అధికారులు ఏ మాత్రం కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు కల్పించలేక పోతున్నారు. ప్రతి దేవాలయాల్లో దైవ దర్శనంకు వచ్చిన భక్తులకు ఉచిత దర్శనం అనే మాటకు విరుద్ధం. అలాగే జాతరకువచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు సహకారంతో మంచినీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదాలు అందజేస్తారు తప్పా దేవాదాయ సిబ్బంది మాత్రం ఏ మాత్రం పట్టించుకునే దాఖలాలు లేవు. ఈ అమ్మవారి దేవాలయంలో ఆదాయం లక్షల్లో సౌకర్యాలు చుక్కల్లో అనే చందంగా మాదిరిగా భక్తులకు శరగోపం పెడుతున్నారు. ఈసారైనా సరే అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచిత దర్శనం చేసుకునే భాగ్యం అలాగే కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూసే పరిస్థితి ఏర్పడింది.

దివై క్లబ్ రూపకల్పన

టెక్కలి, మార్చి 4 ప్రభాతవార్త

వ్యవస్థాపకుల కోసం నూతన వేదికను అందుబాటులోకి తీసుకు వచ్చారు. సుజుకి మోటార్ కార్పోరేషన్ యొక్క అనుబంధ సంస్థ అయిన నెక్స్ట్ భారత్ వెంచర్స్, ది వై క్లబ్ అనే ఇంపాక్ట్ వ్యవస్థాపకుల కోసం వారి ద్వారా నిర్మించబడిన కమ్యూనిటీని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం 13 ఉద్దేశ్య ఆధారిత స్టార్టప్‌లను ఒక చోట చేర్చింది. ఇక్కడ 50శాతం వ్యవస్థాపకులు మహిళలు. ఈ స్టార్టప్‌లను నెక్స్ట్ భారత్ యొక్క ఫ్లాగ్‌షిప్‌ప్రెసిడెన్సీ ప్రోగ్రామ్ యొక్క మొదటి కోహోర్డ్ నుంచి ఎంపిక చేయబడ్డారు.

కృత్రిమ మేధస్సుతో నైపుణ్యం

గార, మార్చి 4 ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) ప్రస్తుతం అన్ని రంగాలలో అగ్ర భాగాన ఉందని, దీనికి సాంకేతిక పరిజ్ఞానం తోడైనప్పుడు అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని టెక్ నిపుణులు అన్నారు. మంగళవారం జరిగిన సామ్‌సంగ్ అద్భుతమైన మేధస్సుతో కూడిన గెలాక్సీ ఏ ఫిఫ్టీ సిక్స్ ఫైవ్‌జి, గెలాక్సీ ఏ థర్టీఫైవ్‌జి విడుదల సందర్భంగా వారు మాట్లాడుతూ సృజనాత్మకతను తిరిగి ఊహించుకోవడానికి అద్భుతమైన శోధన మరియు దృశ్య అనుభవాలను కలిగి ఉందన్నారు. పూర్తిగా కొత్త డిజైన్, భాషతో, కొత్త గెలాక్సీ ఏ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు మెరుగైన మన్నిక మరియు పనితీరును కలిగి ఉంటాయన్నారు.

ఉత్తరాంధ్రలో యాదవులను బీసీ-బిలో చేర్చాలి

కవిటి, మార్చి 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలోని యాదవులను తూర్పు యాదవులుగా భావించి బిసి-బిలో చేర్చాలని కోరుతూ బీసీ కమిషన్ శంకర్ నారాయణను మంగళవారం బీసీ కమిషన్ కార్యాలయంలో కలిసి కోరారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని యాదవులు జీవన చిత్రాన్ని కమిషన్‌కు వివరించారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం జిల్లాలో ఉన్న యాదవులంతా సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్నారు. వీరంతా గొల్లలుగా పిలవబడుతూ పశువుల కాపర్లుగాను, ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇప్పటికీ కులవృత్తులపైనే ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నారు. వీరి జీవితాలలో మార్పు లభించి ఉన్నత స్థితి పొందాలంటే వీరిని ప్రత్యేకంగా గుర్తించి, బీసీ-డి నుంచి బీసీ-బిలోకి చేర్చాలని అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ అధ్యయనం చేస్తామని స్పష్టంగా తెలిపారు.

ముమ్మరంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

-పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలో పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం మెండపేట, పొన్నానపేట, పాకివలస, కొబ్బరిచెట్లుపేట, నారాయణవలస, నిమ్మాడ, సుబ్బారావుపేట తదితర గ్రామాల్లో 891 పశువులకు వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర మొత్తంగా మార్చి 1వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు టీకాల కార్యక్రమం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతుందన్నారు. టీకాలు కార్యక్రమం చల్లని వేళలో మాత్రమే చేయాలి. ఉదయం 6 నుంచి 9.30 గంటల వరకు పశువైద్యాధికారి పర్యవేక్షణలో వేసుకోవాలి. 3 నెలలు దాటిన పశువులు అన్నింటికీ టీకాలు వేయాలి. చూడు పశువులకు కూడా వేయవచ్చు. నిండు చూడు పశువులకు వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు అనంతరావు, కుటికుప్పల ముకుందరావు, జ్యోతికుమారి, వెంకటరత్నం, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త

స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో ఈ నెల 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరించి విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాసంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్ ప్రసన్నలత అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసులతో ముందస్తు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముందుగా కక్షిదారులను గుర్తించి వారికి రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఎక్కువ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించే న్యాయవాదులకు కక్షిదారులకు జాతీయ లోక్‌అదాలత్ రోజున బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లఖినేని శ్రీనివాసరావు, వై.వెంకటరావు, బి.నారాయణరావు, బి.మధు, జి.జీవన్, పి.బాబూరావు, బి.ధర్మారావు, కె.వెంకటరావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందిన ఆటో కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, మార్చి 4 ప్రభాతవార్త

స్థానిక లాలాపేటకు చెందిన రెల్ల గోపి అనే ఆటో కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందాడు. భగవతి స్వేచ్ఛావతి ఆటో వర్కర్స్ యూనియన్ యూనియన్ నిబంధనల మేరకు మృతి చెందిన కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ముత్యాలమ్మపేటకు చెందిన రెల్ల జ్యోతికి ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బడే మోహన్‌రెడ్డి, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, పైల మోహనరావు,పూర్ణచంద్ర సాహు తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు

ఆముదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులైన కురసాల కన్నబాబు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను కలుసుకున్నారు. మంగళవారం ఆము దాలవలసలో తన నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబుకి తమ్మినేని శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కన్నబాబుకి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పదవి ఇవ్వడం శాలువతో కురసాల కన్నబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు.

బొడ్డబడలో వైభవంగా అన్నపూర్ణదేవి ఆలయ ప్రతిష్ట

ఇచ్ఛాపురం, మార్చి 4 ప్రభాతవార్త

మండలం బొడ్డబడ గ్రామంలో అన్నపూర్ణాదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మందిర ప్రతిష్టతో పాటు పంచకుండి ఘృతయజ్ఞం, అన్నయజ్ఞం, నామయజ్ఞం, గోపూజ, నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. భగవాన్ త్రిపాఠి, నర్సింహపాడి ఆధ్వర్యంలో జలయాత్ర,గోవిందనామ సంకీర్తన, అభిషేకాలు నిర్వహించారు. ఈనెల 6న ఆలయ ప్రతిష్ట, సింహద్వార ప్రతిష్ట, దేవత ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

భద్రత... ప్రతీఒక్కరి బాధ్యత

పరిశ్రమల డెప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు

రణస్థలం, మార్చి 4ప్రభాతవార్త

భద్రతపై ప్రతీఒక్కరూ బాధ్యతతో మెలగాలని పరిశ్రమల డెప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు సూచించారు. మంగళవారం 54వ జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా పారిశ్రామికవాడ పైడిభీమవరంలో ప్రముఖ పరిశ్రమ అపిటోరియా ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్, ఆరోయాక్టివా, ఆంధ్రాఆర్గానిక్స్, నాగార్జున ఆగ్రీకం, దీపక్ నైట్రేజ్, ఫ్రింజ్ పరిశ్రమలకు చెందిన సుమారు 1000మంది కార్మికులంతా భద్రత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల డెప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ పరిశ్రమల్లో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ఉండేలా కార్మికులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్మికుల భద్రత, సంక్షేమం దేశాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. జాతీయ భద్రత వారోత్సవాలు ఈనెల 10వ తేదీ వరకు నిర్వహించి పరిశ్రమల్లో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ఉండేలా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటోరియా పరిశ్రమ హెచ్ఆర్ హెడ్ కమలాకర్‌రెడ్డి, ఇహెచ్ఎస్ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లులో ప్రమాదం... వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త

మండలం చిన్నబమ్మిడి పంచాయతీ పరిధిలో గల శ్రీవెంకట సత్య మోడ్రన్ రైస్‌మిల్లులో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో చిన్నబమ్మిడి గ్రామానికి చెందిన గొండు రాజారావు (34) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే రైస్‌మిల్లులో ధాన్యం ఆడుతున్న సమయంలో ఓ బస్తా ధాన్యం తొట్టిలో వేసి మరో బస్తా తెచ్చేందుకు వెళుతూ కాలు జారి ధాన్యం నిల్వ చేసే అండర్ గ్రౌండ్‌లో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అయితే సమీపంలో తోటి కళాశీలు హుటాహుటిన మిల్లు యజమానికి సమాచారం ఇచ్చి 108కు సమాచారం ఇచ్చారు. 108 సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత సిబ్బంది రాజారావును పరిశీలించగా అప్పటికే రాజారావు మృతి చెందినట్లు 108 సిబ్బంది నిర్ధారించారు. రాజారావు భార్య జగదీశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ మంగళవారం కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి కుమార్తె గీతామాధురి (9), కుమారుడు తేజ (6) ఉన్నారు. పిల్లలు చిన్నవారు కావడం, తల్లిదండ్రులు సుభద్ర, ఆదినారాయణ వృద్ధులు కావడంతో ఆ కుటుంబానికి పెద్దదిక్కు అయిన రాజారావు మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే రాజారావు ఇలా మృతి చెందడంతో చిన్నబమ్మిడి గ్రామం శోకసంద్రంతో నిండింది.

మర్రిపాడులో పోలీసులు ఆధ్వర్యంలో వైద్యశిబిరం

సీతంపేట, మార్చి 4 ప్రభాతవార్త

మర్రిపాడు గ్రామంలో ఈ నెల 5న సీతంపేట పోలీసులు ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎస్సై అమ్మన్నరావు మంగళవారం తెలిపారు. ఈ వైద్య శిబిరానికి పెద్దఎత్తున రోగులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలకు డాక్టర్లు హాజరవుతున్నారని ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

వర్క్ ఫ్రం హోం సర్వే పూర్తి చేయాలి

సీతంపేట, మార్చి 4 ప్రభాతవార్త

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగస్తులు త్వరితగతిన వర్క్ ఫ్రం హోం సర్వే పూర్తి చేయాలని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. మంగళవారం కుసుమూరు టిటుకుపాయిగూడ, టిటుకుపాయి దోనుబాయి సచివాలయాలను పరిశీలించారు. ఇంటి నుంచి పని చేస్తున్న వారు ఇంటి నుంచి పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు 18నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న గ్రామస్తులను తప్పనిసరిగా ఈ సర్వేలో నమోదు చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం నిధులతో జరుగుతున్న రోడ్లు, ప్రహారీగోడ పనులను పరిశీలించారు. వేసవికాలంలో ప్రతి గ్రామంలో నీటికి ఇబ్బంది రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిఇంటికి ఇంకుడు గుంత ఉపాధిహామీ పథకం కింద చేయించాలని గ్రామస్తులు అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.రాజశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అరవింద్, మహిళా పోలీస్ విజయశాంతి, డిజిటల్ అసిస్టెంట్ అమల, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

ఉప విద్యాశాఖాధికారి పర్రి కృష్ణమూర్తి

వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త

ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని పాలకొండ ఉపవిద్యాశాఖ అధికారి పర్రి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని రేగులపాడు ఎంపీయూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన అన్నుప్రసాదరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగం చేసిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అయితే మనము బాధ్యతలు నిర్వహించిన సమయంలో చేసిన సేవలను ప్రజలు గుర్తిస్తారని అవే మనకు చిరకాలంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రసాదరావు ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తయారు చేయడంలో ఈయన కీలకపాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ప్రసాదరావు దంపతులకు పుష్పగుచ్ఛమిచ్చి దుశ్శాలువతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు గౌరునాయుడు, ఆనందరావుతో పాటు అన్ను వెంకటరావు మాస్టారు, టిఆర్‌టియు, యుటిఎఫ్, బిటిఎ, ఎస్‌టియు, ఎస్‌సి ఎస్టీ టిఎఫ్, ఏపీటీఎఫ్ యూనియన్ల ప్రతినిధులు ఉపాధ్యాయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన శ్రీషిరిడీసాయి ఆలయం ప్రతిష్ట

సంతబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త

సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మించిన శ్రీషిరిడీసాయిబాబా ఆలయం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. సాయి పూజ్య గురువులు అమ్ముల సాంబ శివరావు ఆధ్వర్యంలో సాయి గురువులు ఈ కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం రక్షాబంధనం, అంకురారోపనం, అఖండ దీపారాధన, సర్వతోభద్ర నవగ్రహారాధన, జలాధివాసం, ధాన్యాధివాసం, సాయి కోటి నామాల పుస్తకం నిక్షిప్తం తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం సాయి మందిరం నుంచి పురవీదుల్లో భక్తులు ఊరేగింపు జరిపి అనంతరం ఓంసాయి శ్రీసాయి జయజయ సాయి అఖండ సాయి నామ సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి సాయి భజన కార్యక్రమం నిర్వహించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో కొవ్వొత్తుల ర్యాలీ

రేగిడి,మార్చి 4 ప్రభాతవార్త

మండలం ఉణుకూరు గ్రామం అంగన్వాడీ సెక్టార్ పరిధి 21 అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఈ ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వాలు ఇచ్చిన పలు రాజకీయ, ఉద్యోగ, ఇతర రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోరాం కార్యకర్త సత్యవతి ఉన్నారు.

శ్రీకాకుళం వార్త

గొంతుక్యాన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

కంచిలి, మార్చి 4 ప్రభాతవార్త

కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామానికి చెందిన కుందల నరేష్ గొంతు క్యాన్సర్‌తో బాధ పడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు 10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పైల వెంకట్, నీలాపు వంశీ, నీలాపు కిరణ్, దల్లి సాయితో పాటు అశ్విన్ అడ్నాల పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్

కంచిలి, మార్చి 4 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను తహశీల్దార్ వెంకటరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు రాసిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కళాశాల సిబ్బందిని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్‌తో పాటు జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

సంతబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త

పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హెచ్ఎం రామకృష్ణ పిలుపునిచ్చారు. బోరుభద్ర ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయిని జగదాంబ పాఠశాలకు సిమెంట్ బెంచి, కుర్చీలు వితరణ ఇచ్చారు. ఉపాధ్యాయిని బోధనకే పరిమితం కాకుండా పాఠశాల అభివృద్ధికి చేయూత అందించిన ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం అన్నారు. మంగళవారం జరిగిన పాఠశాల పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో సిమెంట్ బెంచీను హెచ్ఎం ప్రారంభించారు. ఇదే విధంగా వివిధ స్థాయిలో స్థిరపడిన పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయిని జి.జగదాంబను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో తమ పిల్లలు పరీక్షల కొరకు సన్నద్ధత కావడంతో తల్లిదండ్రుల పాత్ర గూర్చి ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, వెంకటరెడ్డి, కె.త్రినాథరావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, శంకరరావు, గోపాలరెడ్డి, కమలకుమారి, సుశీలదేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన

శ్రీకాకుళం, మార్చి 4 ప్రభాతవార్త

బ్యాంకింగ్ వ్యవస్థ, డిపాజిట్ ఖాతాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరని ట్రైనర్లు ఎస్.హరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం శ్రీకాకుళం శివారున గల గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవర్నెస్ వర్క్ షాప్ జరిగింది. ఈ అవేర్నెస్ వర్క్‌షాప్ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. వర్క్‌షాప్‌లో భాగంగా ట్రైనర్ ఎస్.హరి మాట్లాడుతూ ఖాతాల రకాలు, వినియోగం, వడ్డీ రేట్లు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే మరో ట్రైనర్ పి.హేమలత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్‌లు తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీరితో పాటు ట్రైనర్ హరినాథ్ మాట్లాడుతూ పొదుపు, అవసరం, ఆవశ్యకత, సామాజిక భద్రతా పింఛన్లు, బ్యాంకు ఇన్సురెన్స్ తదితర అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు (పీఎంఈజీపీ) తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకంటే ముందు బ్యాంకు మేనేజర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్స్, నామిని సదుపాయం, ఏటిఎం వినియోగంతో పాటు కొన్ని రకాల యాప్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.అశోక్‌కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేష్, ట్రైనర్లు ఎస్.హరి, హరినాథ్, పి.హేమలత, బ్యాంకు మేనేజర్ సంతోష్‌కుమార్‌లతో పాటు గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వలు పరిశీలించిన జేసీ

బూర్జ, మార్చి 4 ప్రభాతవార్త

కళ్లల్లో ఉన్న ధాన్యం నిల్వలను తెలుసుకునేందుకు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మంగళవారం బూర్జ మండలాన్ని సందర్శించారు. గుత్తవల్లి, లాభం, పాలవలస, లక్కుపురం గ్రామాలకు సంబంధించిన కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ధాన్యంనిల్వలు గూర్చి మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు పూర్తయ్యాయని మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు జాయింట్ కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పండిన పంటలో రైతుల అవసరాలు పోను విక్రయాలకు సిద్ధం చేసిన దాంట్లో నాలుగో వంతు ధాన్యం రైతుల పొలాల్లోనూ, కళ్లాల్లోనే ఉన్నాయని, దీనికి తోడు ధరలు గిట్టుబాటు కావడం లేదని, ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అనుకున్న మేర కొనుగోళ్లు చేయకపోవడంతో దళారులకు మద్దతు ధరకు నాలుగైదు వందలు తక్కువ చేసి విక్రయించుకోవల్సిన పరిస్థితి ఏర్

5-3pg9Cheli.qxd:5-3pg9Cheli.qxd 1/1/02 6:14 AM Page 1

పాతికేళ్లకే ప్రతిష్టాత్మక పురస్కారం

వేశ్యల జీవితాలు, సమాజంలో వాళ్లదుర్కొనే కష్టాలే కథాంశంగా తెరకెక్కిన సినిమాలెన్నో! హాలీవుడ్ చిత్రం ఖిఅనోరాఖ కూడా అలాంటి కథతో రూపొందించిన సినిమానే! తాజా ఆస్కార్ అవార్డుల్లో ఒకటి కాదు. రెండు కాదు.. ఏకంగా ఐదు విభాగాల్లో ఈ ప్రతిష్టాత్మక పురస్కారం గెలుచుకుంది చిత్రం. ఇందుకు ఈ చిత్ర కథానాయిక మైకీ మ్యాడిసన్ నటన కూడా ఓ కారణమే అంటున్నారు సినీ విశ్లేషకులు. ఈ సినిమాగాను తాజాగా 'ఉత్తమ నటి'గా ఆస్కార్ అందుకున్న మైకీకి ఇది తొలి అకాడమీ పురస్కారం. అంతేకాదు... పాతికేళ్లకే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకొని.. ఈ ఘనత సాధించిన రెండో అతి పిన్న నటిగా చరిత్రకెక్కింది హాలీవుడ్ తార. దీంతో ఈ యువ నటి పేరు ప్రస్తుతం ప్రపంచమంతా మార్మోగుతోంది.

అమ్మ ప్రోత్సాహంతో...

సినీ నేపథ్యం ఉన్న వారికే అంతంతమాత్రంగా ఉన్న ఈ రోజుల్లో సొంత ప్రతిభతో సినిమాల్లోకి రావాలనుకోవడం నిజంగా సాహసమనే చెప్పాలి. మైకీ అలాంటి సాహసమే చేసింది. లాస్ ఏంజెల్స్‌లో పుట్టిన ఆమెను చిన్నప్పట్నుంచే సినిమాలపై ఈ ముక్కుతోనే హాలీవుడ్‌లో అడుగుపెట్టానుకుందామె. కానీ ఒకానొక దశలో అది అందని ద్రాక్షే అని రియలైజైన మైకీని ఆమె తల్లి ఈ దిశగా ప్రోత్స హించాలనుకుంది సినిమాల్లోకి రావాలని కలలు కంటోన్న కూతురి మనసు తెలుసుకున్న ఆమె.. టీజీలో ఉన్నప్పుడే ఆమె యార్టింగ్ స్కూల్లో చేర్పించింది. "మా అమ్మానాన్న లిద్దరూ మానసిక వైద్య నిపుణులు చిన్నప్పుట్నుంచీ గుర్రపు స్వారీపై పట్టు పెంచుకున్నా. అయితే ఈ క్రీడతో నాకు సంతృప్తి దక్కినా ఏదో ఓ మూల వెలితిగా అనిపించేది ప్రపంచంతో సంబంధం లేకుండా ఒంటరిగా గడుపుతున్నా నేమో అన్న భావన కలిగేది. దీన్ని దూరం చేసుకోవడానికే ఈ సమాజంతో మమేకమయ్యేలా కెరీర్‌ని ఎంచుకోవాలనుకుంటున్నాను. ఈ ఆలోచనతోనే నాకెంతో ఇష్టమైన నటనపై దృష్టి పెట్టా. అమ్మ ప్రోత్సాహంతో యాక్టింగ్ స్కూల్లో చేరి నా నట ప్రతిభకు మెరుగులు దిద్దుకున్నా. అలా టీనేజ్‌లోనే నా సినీ ప్రయాణం ప్రారంభమైంది. అంటూ ఓ సందర్భంలో గుర్తుచేసుకుంది. మైకీ .

బుల్లితెరపై తొలి అవకాశం ... తన నట ప్రతిభతో 2016లో బుల్లితెరపై తొలి అవకాశం అందుకుంది మైకీ.ఇందులో ఒక రెజల్ అమ్మాయిగా కనిపిస్తూనే అటు కామెడీ పండిస్తూ, ఇటు నవ్వులు పూయిస్తూ ఎంతోమందిని ఆకట్టుకుంది. అయితే వెండితెరపై మాత్రం తొలి చిత్రంతోనే సువర్ణావకాశం ట్రాన్స్‌ఫట్, లియోనార్డో డికాప్రియో.. వంటి మేటి నటుల సరసన నటించే అవకాశం చక్కబెట్టుకుంది.ఇక ఆపై వెనుతిరిగి చూడలేదు మైకీ.

పోల్ డ్యాన్స్ నేర్చుకున్నా.. సినిమాల్లో ఆయా పాత్రల కోసం వివిధ నైపుణ్యాలు నేర్చుకోవడం నటీనటులకు కొత్త కాదు. గతేడారి 'అనోదా' చిత్రంలో హీరోయిన్‌గా నటించే అవకాశాలు అందుకున్న మైక్రో. అందులో వేశ్య పాత్ర కోసం విభిన్న నైపుణ్యాలు నేర్చుకుంటున్నాను. న్యూయార్క్ బ్రూక్లిన్ పొందిన వేశ్య కథ ఇది. ఇందులో నా పాత్ర పేరు అనీ, ఈ పాత్ర కోసం నేను మూడు నెలల పాటు పోల్ డ్యాన్స్ నేర్చుకున్నా కొన్ని రకాల యాక్షన్ స్టంట్స్ సాధించాను. అంతేకాదు రష్యన్ భాష కూడా నేర్చుకున్నా. వేశ్యల జీవితాలు, సమాజంలో వాళ్లు ఎదుర్కొంటోన్న సమస్యల గురించి పలుమార్లు సెక్స్ క్లబ్స్‌కి కూడా వెళ్లాను. ఈ విధంగానే వాళ్ల బాధలు, సమాజం నుంచి వాళ్లెదుర్కొనే ఛీత్కారాలు ప్రత్యక్షంగా చూశాను. వాళ్లకూ సమాజంలో ఓ గుర్తింపు తీసుకురావాలనిపించింది.. అందుకే ఈ సినిమాకు సంతకం చేశా. అంటూ ఆస్కార్ వేదికపై ఎమోషనల్ అయిన మైకీ.. ఈ ఏడాది బాఫ్టా అవార్డుల్లోనూ ఇదే చిత్రానికి 'ఉత్తమ నటి'గా అవార్డులు గెలుచుకుంది. అయితే ఈ అవార్డును వేశ్యలకు అంకితం చేయాలంటే ఆ సమయంలో ప్రకటించిందీ అందాల నాయిక ఇలా అనీ పాత్రలో ఒదిగిపోయి ఆమె నటించిన తీరుకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. హాలీవుడ్ చిత్ర దర్శకనిర్మాత సీన్ బేకర్ రూపొందించిన ఈ సినిమాకు ఈ ఏడాది ఐదు విభాగాల్లో అస్కార్ అవార్డులు చక్కగా.. 'ఉత్తమ నటి'గా మైకీ ఈ పురస్కారం అందుకుంది. ఎంతోమంది మహామహులకు సైతం తీరని కలగా మిగిలిపోయే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం పాతికేళ్లకే అందుకోవడం గర్వంగా ఉందంటోంది యువ నటి. ❐

అవని.. జనని.. ప్రేరణి !

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..

యుగయుగాలుగా తరతరాలుగా పరిఢవిల్లే స్త్రీ శక్తిని వర్ణించడం మాటలతో అసాధ్యం. సాధారణంగా మన సమాజం పురుసాధిక్యంతో ఉంటుందనుకుంటే ఆ పురుషులను కన్నతల్లి కూడా అమ్మే. రాజాధి రాజైనా ఒక తల్లి బిడ్డే అవుతాడు. అవనిలో అమ్మలేందే ఏ జీవులకూ పుట్టుక ఉండదు. ఆమె పాత్రలు అనేకం అనుకుంటే ఒక జనని ఒక భార్య అక్క, వదిన, కోడలు, కూతురు మనుమరాళ్ళు అన్నీ ఆమే. దేవతలందరూ ఒక వైపుంటే రెండో వైపు ప్రాధాన్యత స్త్రీలదే. ఒక వృద్ధి చెందాలంటే కారకురాలు ఆమే అవుతుంది. 'ముదితలు నేర్వంగరాని విద్య కలదే ముద్దార నేర్పించిననే' అన్నట్లుగా ఆడది తలచుకోవాలే గాని ఆమె చేయలేని ఘనకార్యాలు ఉండవు. కలకంఠి కట కన్నీరొలికిన సరి ఇంట నిలవదు' ఆడపిల్లలు తల్లిదండ్రులు మగబిడ్డలతో సమానంగా, విద్యా బుద్ధులు పనిపాటలు నేర్పిస్తే, వారికి ఏ రంగం లోనైనా విజయాలే గానీ అపజయాలు ఆమడ దూరంలో ఉండిపోతాయి. పురుణాల కాలంనుండీ, సీత, తార, అహల్య దౌపతి, సావిత్రి, మండోదరి, వంటి పతివ్రతలకు పేరొందిన పుణ్యభూమి మనది. ఏ శిక్షణలు లేని అనాది కాలంలోనే ఎంతోమంది స్త్రీలు రచనలు చేసారు. మొల్లరామాయణం, సత్యభామ శ్రీకృష్ణుని ప్రియసతీ, ఏ మాత్రం సంకోచించక కోపంతో వారిని కాలితో సత్కరించి, నరకాసుర వధలో ప్రధాన పాత్ర ధరించిన వీరనారి మీరజాలగలడా నా ఆనతి' అని ఆపరమ పురుషుడినే సవాల్ చేసింది. ఝన్సీ లక్ష్మీబాయి ధైర్యానికే ఒక ఉదాహరణగా శత్రుసేనలను చీల్చి చెండాడిన ధీరురాలు. ఇంకా రాణీ రుద్రమదేవిరెడ్డి నాగమ్మ మాంచాల పద్మినిలు పౌరుషానికి ప్రతీకలుగా చరిత్ర ప్రసిద్ధులు. ఉపదేశం 'చెప్పేవాడికి వినేవాడు లోకువ' అనటం నానుడి. అయితే, అది వింటున్నారు కదాని అనవసర ప్రస్థావన చేయటం, చాడీలు చెప్పడం లాంటి విషయాల గురించి మాత్రమే. నిజానికి ఉపదేశానికి అమితమైన శక్తి వుంటుంది. గర్భస్థ పిండదశలోనే అభిమన్యుడు పద్మవ్యూహాన్ని విని గుర్తుంచు కోవటాన్ని గమనిస్తే ఏకాగ్రతతో, స్థిరచిత్తంతో విన్నది ఎప్పటికీ మరచిపోవటం జరగదని అర్థమౌతుంది. అలాగే, వ్యక్తికి గానీ, సమాజానికి గానీ మేలు జరుగుతుందని తెలిసినపుడు అవతలి వారికి ఉచితమైన సలహాలు ఇవ్వటం ప్రయోజనంతో కూడుకున్నదని తెలుస్తుంది.ఆది గురువుగా అమ్మ బిడ్డకు ప్రతిక్షణం మంచి చెడుల గురించి అవగాహన కలిగిస్తుంది. తరువాత, గురువు విద్యార్థులకు వివిధ విద్యల్లో నిష్ణాతులయ్యేలా శిక్షణతో కూడిన ఉద్బోధ చేస్తాడు. వీరిద్దరి ఉపదేశాల్లోనూ నిస్వార్థ ప్రేమ, ఉన్నతిని కాంక్షించే తత్వమే గోచరిస్తుంది. వీరిద్దరి తరువాత నిజమైన స్నేహితులు, పెద్దలు హితవు చెప్పగలరు. ఎవరు చెప్పినా చెప్పే విషయంలోని ఉద్దేశ్యం, పరిణా మాల గురించి తనలో తను తర్కించుకుని నిజమైన ఉపదేశాన్ని ఆచరణలోకి తీసుకోవలసిన బాధ్యత బుద్ధిజీవి అయిన మనిషి స్వయంగా తీసుకోవలసిన నిర్ణయం పైన ఆధారపడి ఉంటుంది. అందుకే సుమతీ శతకంలో 'వినదగు నెవ్వరు చెప్పిన వినినంతనె వేగపడకొ అన్నారు.భాగవతంలో అర్జునుడు కూడా కురుక్షేత్ర సంగ్రామం లో తన సౌర్య పరాక్రమాల కన్నా, కర్తవ్య దీక్ష కన్నా అయోమయావస్థతో దుష్టులైనా తనవారిని మన్నించాలా? లేక బంధు ప్రీతిని వదిలి సమాజ హితవుకోరి దండించాలా? అన్న సందిగ్ధానికి లోనై చేష్టలుదక్కి వుండిపోవలసి వచ్చింది. అటువంటి సమయంలో లోక కళ్యాణార్థమే అవతరించిన శ్రీకృష్ణ భగవానుడు గీతో పదేశం కావించి గీతాచార్యుడై అర్జునునిలోని సందేహాలన్నీ పటాపంచలయ్యేలా సమాధానపరిచి, నిస్సంకోచంగా కార్యోన్ముఖుడై తనవల్ల జరగవలసిన విధిని నిర్వర్తించ గలిగే స్ఫూర్తినిచ్చాడు. కేవలం అర్జునునికే కాదు ప్రతి ఒక్కరికీ భగవద్గీత ఓ గొప్ప కర్తవ్యబోధామృతంగా ప్రసాదింపబడింది. ఎటు వంటి సమస్యలోనైనా కృంగిపోని మనసుతో ఆత్మ విశ్వాసాన్ని తిరిగి పొందే ఓ దివ్యౌషధం ఉపదేశం. జగద్గురువు కృష్ణావతారంలో మానవాళికి దిశా నిర్దేశం చేస్తూ అడగకనే ఇచ్చిన గొప్ప వరం. గీతా ధ్యయనం సర్వోత్తమ జీవన పరమార్థం. సర్వ దఃఖ హరం. కృష్ణం వందే జగద్గురుం. భారతదేశ ప్రతిష్ఠను పెంచి ఏలిన భరతుడు అలనాటి శకుంతల సంతానం కావడం భారతా నికే గర్వకారణం. దయా మయులుగా దీనుల సేవకు కంకణం కట్టుకున్న, సరోజినీ నాయుడు మదర్‌థెరీసా వంటి మహిళామణు మంచి పనులకు పూనుకున్న ఆదర్శప్రాయులు. ఇండియా ప్రధానిగా 18సం॥లు తిరులగులేని నాయకురాలుగా, మొండి ధైర్యంతో ఏలు బడి సాగించిన ఉక్కుమహిళగా పేరుగాంచి చివరకు దేశంకోసం ప్రానాలొడ్డిన ఏకైక పరిపాలకురాలు బడుగు వర్గాలకై పరితపించి, వారి ప్రగతికై పాటు పడిన దయా మయి. ఇంధిగాంధీగారు 'గరీబీ హటావో' నినాదంతో గర్జించి బడుగు బర్గాలకై శ్రమించిన భారత ప్రధాని ఇందిర ఇలా చెప్పుకుంటూ పోతే అబలసబలే కాదు దుర్భరురాలు కాదు అని విశదం అవుతుంది. దౌర్జన్యాలతో మహిళలను అణచి వేయాలనుకునేవారికి పుట్టగతులు ఉండవు.

- యం.వి. రమణకుమారి

సుగంధ స్నానంతో ఆరోగ్యం..

లేచింది మొదలు నిద్రపోయేవరకూ మహిళలు పనుల వెంట పరుగులు తీస్తూనే ఉంటారు. దాంతో ముప్పైల్లోనే ముఖంపై ముడతలు, వలభైల్లోనే ఒళ్లు నొప్పులు..! ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఒత్తిడిని అదుపు చేసుకోవాలి. ఇందుకు సుగంద స్నానం. సాయపడుతుంది.

అదేలాగంటారా?

❖. పూర్వం మహారాణులు చర్మ సంరక్షణకూ, సేద తీరడానికి ఇలా సుగంధ స్నానాలు చేసేవారు. ఇది శరీరాన్నే కాదు మనసునీ తేలికపరుస్తుంది. ముందుగా గోరువెచ్చని నువ్వుం/కొబ్బరి నూనెను తల, ఒంటికి రాసుకుని మర్దన చేయాలి. ఆపై పెసరపిండిలో, కొద్దిగా అరగదీసిన చందనం, రెండు చెంచాల తాజా గులాబీల పేస్టు, కాసిని పాలు కలిపి ఒంటికి రాసి ఆరనివ్వాలి. పావుగంటయ్యాక మృదువుగా రుద్దుతూ స్నానం చేస్తే సరి. చర్మం. నిగారించడంతోపాటు మనసూ హాయిగా ఉంటుంది.

❖ అలసటగా ఉన్నప్పుడు వేడినీళ్లతో స్నానం చేస్తే చాలనుకుంటాం కానీ, అది తాత్కాలికంగా అనిపించే భావనే తప్ప ఫలితం ఉండదు. బదులుగా గోరువెచ్చని నీళ్లను వాడండి. అందులో కప్పు ఎప్సం సాల్ట్, ఓ రెండు చుక్కల లావెండర్ నూనె కలపండి. ఈ సువాసనలు మిమ్మల్ని తేలికపరుస్తాయి. నొప్పుల్నీ, మనసులోని ఆందోళనల్ని అదుపు చేస్తున్నారు. చక్కటి నిద్ర పడుతుంది.

❖ గోరువెచ్చని నూనెతో మర్దన పూర్తయ్యాక... మూడు కప్పుల కొబ్బరి పాలల్లో కాస్త సెనగపిండి, చెంచా తేనె, రెండు చుక్కల గులాబీ నూనె కలిపి ఒంటికి పూత వేయండి. ఇది ఆరాక పంచదారను రాసి తడుపుతూ రుద్దేయండి. ఈ మిశ్రమంలో సువాసనలు ఒత్తిడిని తగిస్తాయి. పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ❐

కార్టూన్లకు బానిసల్ని చేయొద్దు..

కార్టూన్లు, రైమ్స్ ఛానెళ్ల పేరు వినపడిందంటే చాలు... పిల్లలు రయ్ రయ్ మంటూ వచ్చి టీవీలకూ, ఫోన్లకూ అతుక్కుపోతారు. నెలల పిల్లలిదీ ఇదే పరిస్థితి ఈ రకంగానైనా వాళ్ల అల్లరి తగ్గుతుందని తల్లిదండ్రులూ వదిలేస్తున్నారు. కొందరైతే పిల్లల దృష్టి మరల్చడానికీ, వాళ్ల పనులు పూర్తిచేసుకోవడానికి దీన్ని ఆయుధంలా వాడుతున్నారు. కానీ దీనివల్ల వచ్చే దుష్ప్రభావాలేంటో ఆలోచించారా?

✦దీనిలో వేగంగా మారే దృశ్యాలూ, ప్రకాశవంతమైన రంగులూ పిల్లల్ని అతిగా ఆకర్షిస్తున్నాయి. పిల్లల మెదడుకు మితిమీరిన ఉత్తేజాన్ని ఇస్తున్నట్లు పలు అధ్యయ నాలు చెబుతున్నాయి.

✦ కార్టూన్లు, రైమ్స్ అధికంగా చూసే పిల్లల్లో మాటలు రావడం ఆలస్యం అవుతుందట. దీని ప్రభావం ఎక్కువై చాలామంది పిల్లలు సైగలకే పరిమితం అవుతున్నారట. భాషాపరమైన వృద్ధి జరగక... వాళ్లని సాధారణ స్థితికి తీసుకురావడానికి ఏవేవో ప్రయత్నాలు చేయాల్సి వస్తుందట.

✦సెకన్లలో మారిపోయే విజువల్స్, ఆడియో స్టిమ్యులేషన్ వల్ల పాఠశాల చదువుల్లో, పనుల్లో ఏకాగ్రత కోల్పోతున్నారు. వేగంగా మారే దృశ్యాలున్న కార్యక్రమాలు చూసే పిల్లల్లో ఏకాగ్రత లోపిస్తుందని, అమెరికన్ అకాడమీ ఆఫ్ చైల్డ్ అండ్ అడాలసెంట్ సైకియాట్రి ఇదివరకే పలు అధ్యయానాల్లో వెల్లడించింది కూడా. ✦ యానిమేషన్, గ్రాఫిక్స్ ఉచ్చులో పడి స్క్రీన్ టైమ్‌కి అలవాటుపడుతున్న పిల్లల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీనివల్ల శారీరక చురుకుదనం కలిగించే ఆటల మీద ఆసక్తిని కోల్పోతున్నారు.

వీలైనంతమేర దీన్ని చూడటం తగ్గించమని... సామాజిక మాధ్యమాల వేదికగా పీడియాట్రీషియన్లు వాళ్ల అనుభవాల్ని కేస్ స్టడీస్లో సహా పంచు కుంటున్నారు. పిల్లలకు వీటిని చూపించొద్దంటూ సూచనలూ చేస్తున్నారు. అందుకే కార్టూన్లు, రైమ్స్ చూసే పిల్లల స్క్రీన్ సమయం తగ్గించండి. రోజుకి 20- 30 నిమిషాలకి మించకుండా జాగ్రత్త పడండి. ఆరుబయట ఆడుకోవడం, చదవడం, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, ఇంటి పనుల్లో యం చేయడం లాంటివి ప్రోత్సహించండి. నెలల పిల్లలు తినడం లేదనో, మీకేదో పనుందనో వాళ్లను ఫోన్లకూ, టివిలకూ బానిసల్ని చేయకండి. ❐

కివీతో ప్రయోజనాలెన్నో..

ఇది విదేశీ పండు అయినా ఇప్పుడు మనదగ్గరా ఎక్కువగానే పండిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్లూ, ఖనిజాలు ఆరోగ్యానికి ఎతో మేలు అంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దాం.

✦. కివీలోని ఉండే కాల్షియం, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-బి 6 పుష్కలంగా ఉన్నాయి. వీటిని రోజూ అరటి, స్ట్రాబెర్రీ వంటి పండ్లతో కలిపి ఉదయం లేదా సాయంత్రం తినడంవల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. పండ్లు అంటేనే పిల్లలు తినడానికి ఇష్టపడరు. అందుకే వీటిని అనినన రకాల ఫ్రూట్స్‌తో కలిపి సలాడ్స్‌గా లేదా ఐస్‌క్రీమ్‌గా మార్చి వాళ్లకి ఇవ్వండి. ఇష్టపడి తింటారు. ఇది మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

✦ వయసు పైబడే కొద్దీ కొందరిలో ఎముకల పనితీరు, కంటి చూపు మందగిస్తుంది. కివీని రోజూ తీసుకోవడం వల్ల దీనిలో ఫాస్ఫరస్ ఎముకలను బలపరుస్తాయి. విటమిన్-ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది. ✦. కొంతమందిలో అలసట లేదా ఒత్తిడి కారణంగా నిద్రలేమి కనిపిస్తుంటుంది. కివీ తింటే సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి ప్రశాంతమైన నిద్ర పడుతుంది. ✦. కివీలోని విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లూ ఆస్తమా ఉన్నవారిలో శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ఇందులోని పొటాషియం రక్తపోటు స్థాయులను తగ్గించడంలో సాయపడుతుంది. ❐

చావల్ మురియా

సాధారణంగా అన్నంతో ఈసారి కాస్త ప్రత్యేకంగా ఖిచావల్ మురియాఖి ప్రయత్నించి చూడండి ఇంట్లో అందరూ వారేనా అనడం తథ్యం

బియ్యం కప్పు, పపిండి అర కప్పు అల్లం మిర్చి పేస్టు చెంచా, కరివేపాకు దెబ్బలు, ఉప్పు రుచికి తగినంత, పసుపు చిటికెడు, ఎండుమిర్చి2, నూనె ముంచేందుకు సరిపడ, జీలకర్ర అర చెంచా, నువ్వులు ఒకటిన్నర చెంచా, పచ్చిమిర్చి మొక్కలు చెంచా ఉల్లి తరుగు పావు కప్పు బియ్యం కడిగి నానబెట్టి అర గంట తర్వాత ఉడికించాలి. అందులో శనగపిండి, అల్లం మిర్చి పేస్టు తప్ప, పసుపు, ఎండు మిర్చి, కరివేపాకు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ముద్దలు చేసి కుక్కర్లో సుమారుగా 20 నిమిషాలు ఉడికించాలి. కుక్కర్కు వెయిట్ పెట్టడాచను. చల్లారిన తర్వాత వాటిని చిన్న ముక్కలు గా కట్ చేసుకోవాలి. నాన్ స్టిక్ ప్యాన్‌లో నూనె వేడయ్యాక నువ్వులు, జీలకర్ర వేయాలి. అవి వేగాక ఉల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు రెండు నిమిషాలు వేగ నివ్వాలి అందులో మురియా వేసి.. బంగారు రంగు వచ్చే వరకు మేస్తే సరి పోతుంది. ఈ చావల్ మురియా ఏదైనా చట్నీ లేదా కూరతో సర్వ్ చేయొచ్చు. ❐

సమయాన్ని ట్రాక్ చేస్తున్నారా?

ఇంటి నుంచి ఎవరైనా బయటకెళ్ళిన ప్పుడు వాళ్లెక్కిన వాహనం సరైన మార్గంలో వెళుతుందో లేదో బ్రాక్ చేస్తాం. కొరియర్ చేసిన వస్తువు గమ్యాన్ని చేరిందో లేదో చెక్ చేస్తాం. ప్రతిదాన్నీ పరిశీలించే టప్పుడు, మరి మన సమయాన్ని ఎప్పుడైనా ట్రాక్ చేస్తున్నామా? రచయిత, క్రియేటర్ అంటార్ వారికి వంటి వాళ్లకు తను సమయాన్ని ట్రాక్ చేసే అలవాటు ఉంది. అదెలాగో చూద్దాం. ఆఫీసులో టార్గెట్ చేరలేకపోయినా, అంతెందుకు ఇంటి పని అనుకున్నట్లుగా పూర్తికాకపోయినా... మన సమయం ఎక్కడో వృథా అవుతుందని అర్థం చేసుకోవాలి. దాన్ని మనం లెక్కించాలంటే వారం రోజులపాటు మన పూర్తి సమయాన్ని రికార్డు చేయాలి. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి ప్రతి గంటను ఎలా గడుపుతున్నాం. ఏం చేస్తున్నామన్నది ఒక పుస్తకంలో పొందుపరచాలి. ఆ తర్వాత ఆ వారంలో గంటల రాత్రి క్రోడీకరించాలి. వాటిలో అనుకున్న పని పూర్తికావడానికి ఎంత సమయం వెచ్చించాం. ఇతర ప్రయోజనాల కోసం వినియోగించినవీ లేదా వృదాగా గడిచినవీ అంటూ ఆయా గంటలను విడివిడిగా రాయాలి. ఆపై ఈ మూడింటిలో దేనికోసం ఎక్కువ సమయాన్ని వినియోగించామో గుర్తించాలి. ఇలా మన సమయాన్ని మనమే ట్రాక్ చేయొచ్చు. దీనికోసం పలురకాల యాప్స్ కూడా వస్తున్నాయి. వీటిద్వారానూ మన సమయం ఎలా గడుస్తుందో గుర్తించొచ్చు. దీనితో దేనికెంత సమయాన్ని వెచ్చించాలనేదానిపై అవగాహనతోపాటు సమయపాలనా వస్తుంది.

విద్యా దాత్రి సరస్వతి ॐ

విద్యా దాత్రి సరస్వతి
దోర్భిర్యుక్తా చతుర్భిః
స్ఫటికమణిని
భైరక్షమాలాందధానా హస్తేనైకేన
పద్మం. అన్నారు వీణాపాటణి నాలుగు చేతుల్లో ధరించే వీణ, పుస్తకం, అక్షమాల, పద్మం సైతం మనకు జ్ఞానబోధ చేయగలవు. సరస్వతి వీణ పేరు కచ్ఛపి. అది సృజనాత్మకత, కళలు భావాలు భావోద్వేగాలకు ప్రతీక పుస్తకాలు, నాలుగు వేదాలకు సంకేతం. అవి సార్వతిక, దైవిక, శాశ్వత, అనువర్తనీయ జాడాలను సూచిస్తూ అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తాయి. అక్షమాల లేదా స్ఫటికమాల ధ్యానాన్ని సూచిస్తుంది. స్వీయ అంతర్దర్శనానికి దారితీసి తద్వారా విచక్షణ కలిగిస్తుంది. అమ్మ చేతిలోని పద్మం దైవత్వాన్ని సూచిస్తుంది. సమస్త విద్యలూ ప్రాప్తింపచేస్తుంది. అమ్మ హంసవాహిని, స్వభావరీత్యా హంస నీటిని వేరుచేసి స్వచ్ఛమైన పాలను గ్రహిస్తుంది. అలాగే బుద్ధిమంతులు చుట్టూ ఉన్న విషయాల్లోంచి మంచిని మాత్రమే గ్రహించాలి. పవినరత మాఘ మాసంలో శుద్ధపంచమిన అమ్మ అవతరించిందని వేదోక్తి. అందుకే ఆ రోజు తెలుపు లేదా పసుపు దుస్తులు ధరించి పూజపీఠంపై పుస్తకాలనుంచాలి. వాటిని అమ్మగా భావించి జ్ఞానప్రాప్తికై షోడశోపచార పూజ చేయాలి. తెల్లటి పూలు, శ్రీగంధంతో అర్చించి క్షీరాన్నం, రేగుపళ్లు, చెరుకురసాలను నివేదించాలి. మేధ, ఆలోచన, ప్రతిభ ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే వాగ్దేవి. అందుకే అమ్మ సన్నధిలో అక్షరాభ్యాసం చేయిస్తారు. బెంగాల్లో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహిస్తారు. ❐

ఆధ్యాత్మికం

మొటిమలా.. ఇవొద్దు !

అందమైన ముఖానికి చిన్న మొటిమ చాలదూ.. కళతప్పడానికి? పైగా నొప్పి. పోనీ వచ్చింది వచ్చినట్టు పోతుందా అంటే అదీ ఉండదు. మచ్చను మిగులుస్తుంది. వచ్చాక క్రీములు రాయడం కంటే రాకుండా చూసుకుంటే మంచిది. డెయిరీ ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. వీటిల్లోని ప్రొటీన్స్, ఫ్యాట్ యాక్నేకి కారణమవుతాయి.పాటు లేకుండా ఉండేలమనిపిస్తే సోయా, బాదం, ఓట్ మిల్క్, యోగర్ట్ వంటివి ప్రయత్నిస్తే మేలు.

❖ అమ్మాయిలు, తీపి పదార్థాలను విడదీయలేం కదూ! కానీ స్వీట్లు, పేస్ట్రీలతో అదనపు కొవ్వులు వచ్చి చేరతాయి. అంతేనా.. వీటిల్లో చక్కెర ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమై మరిన్ని మొటిమలు వచ్చేలా చేయగలదు. కాబట్టి, తీపికి కళ్లెం వేయాలి. బదులుగా బెల్లంతో చేసినవి తీసుకోండి. కొద్ది మొత్తంలో డార్క్ చాక్లెట్ వరకూ తినొచ్చు.

❖ మాంసప్రియులా? దాన్నీ వీలైనంత తక్కువ తినాల్సిందే! మాంసంలో అమైనో యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవీ మొటిమలకు కారణమయ్యేవే. కావాలంటే మష్రూమ్, చేపలు ఎక్కువ తీసుకోవచ్చు. ఇంకా ఎ,సి,ఇ విటమిన్లు ఎక్కువగా లభించే యాపిల్, బొప్పాయి, సిట్రస్ ఫలాలకు అధికా ప్రాధాన్యమివ్వాలి. అలాగని జ్యూసులు కాదు, నేరుగా పండ్లనే తింటే మేలు. అలాగే స్ట్రాబెర్రీ, ఎండిన బెర్రీ ఫలాలను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే చర్మానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ❐

రోజంతా తాజాగా..

బడ్డూల తయారీలో పచ్చ కర్పూరాన్ని వాడటం మంచిది. దీనివల్ల ఆహార పదార్థాల రుచి, వాసన పెరుగుతుంది. ఇది సువాసనను మాత్రమే కాకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. కీళ్లు, కండరాల నొప్పుల నివారణకు తోడ్పడుతుంది. కొబ్బరి నూనెను వేడిచేసి పచ్చ కర్పూరం కలిపి నొప్పి ఉన్నచోట రాస్తే ఉపశమనం లభిస్తుంది.!! స్నానం చేసే నీటిలో కాస్త పచ్చ కర్పూరం కలపడం వల్ల చర్మం తాజాగా ఉండటంతోపాటు సువాసనలు వెదజల్లుతుంది. !! పంటి నొప్పిని కూడా తగ్గించుకోవచ్చు. కొబ్బరినూనెలో కర్పూరాన్ని కరిగించి.. దూది ముంచి పంటినొప్పి ఉన్నచోట పెడితే ఫలితం ఉంటుందంటారు.!! గంధంలో పచ్చ కర్పూరం, కొన్ని నీళ్లూ కలిపి ఆ మిశ్రమాన్ని నుదిటికి రాస్తే జ్వర తీవ్రత తగ్గుతుంది. .. దీని వాసనను పీల్చడం వల్ల శ్వాస సంబంధిత సమస్యల నుంచీ ఉపశమనం పొందొచ్చు. జీర్ణసంబంధిత ఇబ్బందులనూ ఇది నియంత్రిస్తుంది.

5-3-25 TERA PAGE 8.qxd:5-3-25 TERA PAGE 8.qxd 1/1/02 6:16 AM Page 1

'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సక్సెస్ మీట్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీద ప్రదీప్ రంగనాథన్ హీరోగా అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఫిబ్రవరి 21న వచ్చిన ఈ చిత్రం వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయింది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో యూనిట్ అంతా కలిసి సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. నిర్వహించిన ఈ సక్సెస్ మీట్‌లో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ, 'ఓ ఫ్రెండ్‌కు మంచి సినిమా ఇవ్వాలని అశ్వత్ ఈ కథను మొదలు పెట్టారు. ప్రయత్నిస్తే కచ్చితంగా జరుగుతుంది అనే పాయింట్‌తో ఈ సినిమాను స్టార్ట్ చేశాం. మంచి సినిమాను చేయాలనే ఉద్దేశంతోనే మా నిర్మాత అర్చనా మేడం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్‌ను థియేటర్లో చూసి అశ్వత్ ఎమోషనల్ అయ్యారు. తెలుగు ఆడియెన్స్ చూపించిన ప్రేమకు మేం ముగ్ధులం అయ్యాం. లియోన్ జేమ్స్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ఆడియెన్స్‌కు థాంక్స్. అనుపమ పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అడాప్టెడ్ సన్ అంటూ నా మీద మీమ్స్ వేస్తున్నారు. నన్ను మీలో ఒకడిగా చేర్చుకున్నందుకు థాంక్స్. తెలుగు ఆడియెన్స్‌కి ఎప్పుడూ రుణపడి ఉంటాను' అని అన్నారు. అశ్వత్ మారిముత్తు మాట్లాడుతూ, 'రాజమౌళి నాకు స్ఫూర్తి. సినిమాలో ఎమోషన్ కనెక్ట్ అయితే అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అవుతుందని ఆయన నిరూపించారు. ప్రేమ, స్నేహం, తల్లిదండ్రులు అనేది యూనివర్సల్ కాన్సెప్ట్. ఈ మూడు కూడా మా సినిమాలో ఉన్నాయి. అందుకే మా చిత్రాన్ని ఆడియెన్స్ ఇంత పెద్ద హిట్ చేశారు. నా టీం, హీరోతో ఉన్న స్నేహం వల్లే మా చిత్రం ఇంత బాగా వచ్చింది. మహేష్ బాబు ఓ మై కడవలే సినిమా గురించి ట్వీట్ వేయడంతో బాగా రీచ్ వచ్చింది. తెలుగు ఆడియెన్స్ అంతా ఆ సినిమాను చూశారు.

నా కెరీర్‌లో గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగానటించింది. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశంలో రాబిన్‌హుడ్ విశేషాలు పంచుకున్నారు.

రాబిన్‌హుడ్ జర్నీ ఎలా అనిపించింది? సినిమా ఇండస్ట్రీకి వచ్చి 48 ఏళ్ళు అయ్యింది. రాబిన్‌హుడ్ చేశాక యాక్టర్‌గా నామీద నాకు కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. రాబిన్‌హుడ్ చూసాక నేను హీరోగా చేసిన ఎంటర్ టైనింగ్ సినిమాలు, ఆనాటి రోజులు ఆడియన్స్‌కి గుర్తుకు వస్తాయి. నేను హీరోగా నటించిన పాత రోజులు మళ్ళీ గుర్తుకు వచ్చాయి. ఈ సినిమా, క్యారెక్టర్ పట్ల చాలా హ్యాపీగా వుంది.

రాబిన్‌హుడ్‌లో మీకు, నితిన్‌కి మధ్య కెమిస్ట్రీ ఎలా వుంటుంది? ఇందులో ఇండియాలోనే హయ్యస్ట్ సెక్యురిటీ ఏజెన్సీ నాది. నా ఏజెన్సీలో పని చేయడానికి హీరో వస్తాడు. ఇంతకంటే కథ చెప్పకూడదు (నవ్వుతూ) ఈ కాంబినేషన్‌లో చాలా అద్భుతంగా వుంటుంది. **డైరెక్టర్ వెంకీ కుడుముల గురించి?** వెంకీ కుడుముల చాలా బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ మధ్య కాలంలో వన్ ఆఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ రాబిన్‌హుడ్‌లో చేశాను. డైరెక్టర్ వెంకీ స్పెషల్‌గా ఈ క్యారెక్టర్‌ని నా గురించి రాసుకున్నారు. వర్క్ చేస్తున్నప్పుడే చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇది. వెంకీ, త్రివిక్రమ్ దగ్గర అసిస్టెంట్‌గా చేశారు. ఆయన లక్షణాలు అన్నీ వచ్చాయి. డైలాగ్‌లో మంచి పంచ్ వుంటుంది. తను కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.

రాబిన్‌హుడ్‌లో శ్రీలీల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది? శ్రీలీల చాలా మంచి సినిమాలు చేస్తోంది. చాలా మెచ్యూర్ యాక్టర్‌గా కనిపించింది. ఇందులో ఆమె బిహేవియర్ నాకు చాలా నచ్చింది. ఇందులో ఫారిన్ నుంచి వచ్చిన తనకి సెక్యురిటీ ఇచ్చే బాధ్యత మాది. చాలా సరదాగా వుంటుంది. **మైత్రి మూవీ మేకర్స్ గురించి?** శ్రీమంతుడు సినిమా నుంచి వారితో నాకు మంచి అనుబంధం వుంది. సినిమా అంటే చాలా పాషన్ వున్న నిర్మాతలు. **కొత్త దర్శకులకు మీతో వర్క్ చేయడం ఎలా వుంటుంది?** నాకు కొత్త పాత అని వుండవు, కొత్త దర్శకులు నాతో వర్క్ చేయడానికి చాలా ఇష్టపడతారు. అందరికంటేముందు నేనేసెట్స్‌లో అల్లరి చేస్తాను.

సాక్షి మాలిక్ నయా లుక్

'కింగ్‌స్టన్' ప్రి రిలీజ్ ఈవెంట్

కోలీవుడ్ ఇండస్ట్రీలో మ్యూజిక్ డైరెక్టర్‌గా, నటుడిగా, నిర్మాతగా రాణిస్తున్న యంగ్ హీరో జీవీ ప్రకాష్ కుమార్. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన తాజాగా కింగ్‌స్టన్ మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో బ్యాచిలర్ తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జీ స్టూడియోస్ తో పాటు జీవీ ప్రకాష్ కుమార్ తన సొంత బ్యానర్ ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్‌పై ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్ సినిమా అంచనాలను అమాంతం పెంచింది. తమిళ, తెలుగు భాషల్లో మార్చ్ 7న రిలీజ్ చేయబోతున్నారు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో కింగ్‌స్టన్ ప్రి రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల, మరో డైరెక్టర్ వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్

రవిశంకర్ గెస్ట్‌లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ, కింగ్‌స్టన్ ట్రైలర్ స్టన్నింగ్‌గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి. ఇలాంటి స్పెక్టాకులర్ విజువల్స్ అందించినందుకు డైరెక్టర్ కమల్‌కు అభినందనలు. ట్రైలరే ఇలా ఉంటే, ఇంకా సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది. నేను ఈ మూవీ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. కింగ్‌స్టన్ మూవీ మార్చ్ 7న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఇది ఫస్ట్ సీ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. సినిమా ఖచ్చితంగా బాగుండాలని, బాగా ఆడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దివ్య మీరు తెలుగు చాలా బాగా మాట్లాడారు. అందులో బ్లాక్ బస్టర్ సాంగ్స్, అవార్డులు వస్తూ ఉంటాయి. నువ్వు ఎలా మేనేజ్ చేస్తున్నావు? నీ సీక్రెట్ ఏంటి నాకు చెప్తే, నేను వెంకీ నేర్చుకుంటాము అన్నారు నితిన్. జీవీ ప్రకాష్ కుమార్ స్పందిస్తూ ఎలాంటి సీక్రెట్స్ లేవు సార్. నేను రోజు పని చేస్తాను అని చెప్పుకొచ్చాడు. అంటే మేము పని చేయమా అని సెటైర్ వేశారు నితిన్. మీరు యాక్టింగ్ ప్రిఫర్ చేస్తారా లేదంటే మ్యూజిక్ నా? అనే నితిన్ ప్రశ్నకు, మీరు నన్ను ప్రిఫర్ చేసినప్పుడు మ్యూజిక్, షూటింగ్ ఉన్నప్పుడు యాక్టింగ్ అన్నారు జీవీ ప్రకాష్ కుమార్. రాబిన్ హుడ్ బాగుందా? కింగ్‌స్టన్ బాగుందా? అనే ప్రశ్నకు, మీరంతా ఉన్నప్పుడు రాబిన్ హుడ్ బావుంది. మీరు వెళ్లిపోయాక కింగ్‌స్టన్ బాగుంది అని సరదాగా సమాధానం చెప్పారు. రాబిన్ హుడ్ మూవీకి మ్యూజిక్ బాగుందా? కింగ్‌స్టన్‌కు బాగుందా? నీ మూవీకి బాగా కొట్టుకున్నావా? అని నితిన్ అడగ్గా, రాబిన్ హుడ్ మూవీ మ్యూజిక్కే స్పెషల్. కామెడీ యాక్షన్ పోర్షన్ అద్భుతంగా ఉంది. నేను ఇప్పటికే సినిమా చూశాను.

'పెళ్లి కాని ప్రసాద్' హిలేరియస్ టీజర్

సప్తగిరి అప్ కమింగ్ అవుట్‌అండ్‌అవుట్ ఎంటర్టైనర్ పెళ్లి కాని ప్రసాద్. ఈ చిత్రానికి అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహిస్తున్నారు. విజన్ గ్రూప్‌కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 21న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్‌విసి) విడుదల చేస్తుంది. ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు.

"ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు గౌరవం ఇస్తూ తరతరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా" అంటూ సప్తగిరి చెప్పే డైలాగ్స్‌తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది. శాసనాల గ్రంథం ప్రకారం అతను పెళ్లి చేసుకోవ డానికి కనీసం 2 కోట్ల రూపాయలు కట్నం తీసుకోవాలి. అంతకన్నా తక్కువ అయితే కుదరదు. మరో సవాల్ ఏమిటంటే, కట్నం నగదు రూపంలో చెల్లించాలి. ఇంత కఠినమైన పరిస్థితులలో సప్తగిరి పెళ్లి కాని ప్రసాద్ (శాశ్వత బ్రహ్మచారి)గా ఎప్పటికీ ఉంటాడా? పెళ్లి అవుతుందా? అనేది చాలా హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారు. సప్తగిరి తన అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. ప్రియాంక శర్మ హీరోయిన్ పాత్రలో నటిస్తుండగా, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ కీలక పాత్రల్లో అలరించారు. సుజాత సిద్దార్థ్ సినిమాటోగ్రఫీ రిచ్‌గా వుంది. శేఖర్ చంద్ర నేపథ్య సంగీతం ఫన్‌ని మరింత ఎలివేట్ చేసింది. మధు ఎడిటర్. హ్యూమర్, సోషల్ కామెంటరీతో అలరించిన ఈ టీజర్ సినిమాపై అంచనాలని పెంచింది. తారాగణం: సప్తగిరి, ప్రియాంక శర్మ, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్, అన్నపూర్ణమ్మ, ప్రమోదిని, బాషా, శ్రీనివాస్, ప్రభావతి, రోహిణి, రాంప్రసాద్, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: అభిలాష్ రెడ్డి గోపిడి, నిర్మాతలు: కెవై.బాబు (విజన్ గ్రూప్), భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల.

'8 వసంతాలు' లవ్ మెలోడీ సాంగ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్‌సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ అందమా అందమాను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. సోల్ ఫుల్ నెంబర్స్‌కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక అందమైన లవ్ మెలోడీని స్వరపరిచారు, ఇది ఒక యువకుడి మనసుని దోచుకున్న అమ్మాయి పట్ల అతని అనురాగాన్ని ప్రజెంట్ చేస్తోంది. విన్నవెంటనే కనెక్ట్ అయ్యే ఈ పాట ఆడియన్స్‌ని కట్టిపడేసింది. మెలోడిక్ అకౌస్టిక్ గిటార్ సోల్ ఫుల్ టచ్ తీసుకొచ్చింది. ప్రతి వాయిద్యం లవ్ ఎమోషన్ డెప్త్ ప్రజెంట్ చేస్తోంది. వనమాలి రాసిన సాహిత్యం కవితాత్మకంగా వుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్, ఆవాని మల్హార్‌తో కలసి మెస్మరైజింగ్‌గా ఈ పాటని ఆలపించారు. హను రెడ్డి, అనంతిక బ్యుటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. విజువల్స్ పాటలానే ఆకట్టుకున్నాయి. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది. నిర్మాతలు త్వరలో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేస్తారు. తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఇఒ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్, ఎడిటర్: శశాంక్ మాలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్

7న 'రా రాజు'

మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ, 'నిర్మాతగా సినిమాలు చేస్తున్న టైంలో నా మైండ్‌లోకి వచ్చిన పాయింట్‌ను కథగా మార్చాను. అలా అనుకోకుండానే నేను దర్శకుడిగా మారిపోయాను. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పటి వరకు చూసిన వారంతా మెచ్చుకున్నారు. ఈ చిత్రం మార్చి 7న రాబోతోంది.అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ, 'రా రాజా చిత్రానికి మంచి మ్యూజిక్ ఇచ్చే స్కోప్ దక్కింది. శివ ప్రసాద్ నాకు నిర్మాతగా ఎప్పటి నుంచో తెలుసు. రా రాజా కథ గురించి ఆయన చెప్పారు. కానీ అప్పుడు నిర్మాతగా చెబుతున్నారని అనుకున్నా.. కానీ దర్శకుడిగా కథ చెబుతున్నారని తరువాత అర్థమైంది. కథ చాలా బాగుంది. సినిమా బాగా వచ్చింది. మీడియా, ఆడి యెన్స్ అందరూ సినిమాకు సపోర్ట్ అందిం చాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. కెమెరామెన్ రాహుల్ శ్రీ వాత్సవ్ మాట్లా డుతూ, 'రా రాజా సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాత లకు థాంక్స్. ఈ చిత్రం చాలా బాగా వచ్చింది. అందరూ చూసిసక్సెస్ చేయండి' అని అన్నారు.

'టుక్ టుక్' టీజర్ లాంచ్

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్ లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం టుక్ టుక్. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ, పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలాసర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి అన్నారు. రోషన్ మాట్లాడుతూ టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువ కుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది అన్నారు. కార్తికేయ మాట్లాడుతూ, చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉన్నాయి. అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారు. మంచి కిక్ ఇస్తుంది అన్నారు. దర్శకుడు సుప్రీత్ కృష్ణ మాట్లాడుతూ, థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇది. డిఫరెంట్ కాన్సెప్ట్. త్వరలో ఈ సినిమా గురించి ఓ బిగ్గెస్ట్ సర్‌ప్రైజ్ రాబోతుంది.

'మహారాణి' సీజన్ 4 టీజర్ విడుదల

మన ఓటీటీ మాధ్యమాల్లో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన వెబ్ సిరీస్‌ల్లో ఒకటి 'మహారాణి'. అందరి మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న ఈ సిరీస్ నుంచి నాలుగో సీజన్ త్వరలోనే స్ట్రీమింగ్ కానుంది. ప్రముఖ నటి హ్యూమా ఖురేషి ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్ సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండటం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ 'మహారాణి' సీజన్ 4కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. చదువు రాని ఓ గృహిణి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి (హ్యూమా ఖురేషి) జీవిత ప్రయాణాన్ని తెలియజేసే సిరీస్ ఇది. ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు, అధికారంలో ఉన్న ఇబ్బందులు, కుట్రలు, రాజకీయ వైరుధ్యాలు ఇందులో మనం చూడొచ్చు. ప్రేక్షకాదరణ పొందిన గత మూడు సీజన్స్ తరహాలోనే నాలుగో సీజన్ కూడా మరింత గ్రిప్పింగ్ ప్రేక్షకులను మెప్పించనుంది.

టీజర్‌ను గమనిస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంది. ఎలాంటి భయం లేకుండా ఉండే ముఖ్యమంత్రి రాణి భారతిగా హ్యూమా ఖురేషి తన రాష్ట్ర ప్రజలను కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్లే పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతున్నారు. టీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటూ రానున్న సీజన్ 4పై అంచనాలను మరింతగా పెంచుతోంది. త్వరలో సోనీ లివ్‌లో ప్రసారం కానున్న 'మహారాణి' సీజన్ 4లో పవర్‌ఫుల్ రాణి భారతిని వీక్షించడానికి సిద్ధం కండి.

5-3pg10exV.qxd:5-3pg10exV.qxd 1/1/02 7:27 AM Page 1

రిషబ్‌కు వరల్డ్ స్పోర్ట్స్ అవార్డు

న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు వికెట్ కీపర్‌బ్యాటర్ రిషబ్ పంత్ జీవితాన్ని మార్చిన ఘోర ప్రమాదం నుంచి తిరిగి నిలిచి మైదానంలో తన మునుపటి జోరును ప్రదర్శిస్తున్నాడు. రిషబ్ పంత్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శనతో లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్‌లో కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్ విభాగానికి నామినేట్ అయ్యాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో జరగనుంది. కాగా 2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుండి తన స్వస్థలం రూర్కీకి కారులో వెళ్తూ రిషబ్ పంత్ ప్రమాదానికిగురైయాడు. భారత్ క్రికెట్ బోర్డు ప్రత్యేక ఏర్పాట్లతో ముంబైకి తరలించి, స్పెషలిస్ట్ కన్సల్టెంట్ల సహాయంతో చికిత్స అందించారు. కోలుకునే క్రమంలో ఫిజియోథెరపిస్టులు, ట్రైనింగ్ నిపుణులు, బిసిసిఐ వైద్య బృందం అతనికి అద్భుతమైన సహాయాన్ని అందించారు. ఫలితంగా సుదీర్ఘ విరామం అనంతరం రిషబ్ పంత్ ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మైదానంలోకి అడుగుపెట్టాడు. ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శిం చాడు. ఐపీఎల్ విజయవంతంగా పూర్తి చేసిన పంత్, తొలి అంతర్జాతీయ మ్యాచ్‌గా బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. తన మానసిక స్థిరత్వాన్నిరుజువుచేస్తూ ఆ మ్యాచ్ లో సెంచరీ సాధించాడు. భారతజట్టు 280 పరుగుల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా భావించే లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డులలో కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్ విభాగానికి ఎంపిక కావడం అతని శ్రమకు, పట్టుదలకూ ప్రతిఫలంగా నిలిచింది.

మాస్టర్ లీగ్‌లో దక్షిణాఫ్రికా బోణి

7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 టోర్నీలో దక్షిణాఫ్రికా మాస్టర్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. వడోదర వేదికగా ఇంగ్లండ్ మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో టి అంబ్రోస్ (53) టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ (36), స్కోఫీల్డ్ (20) రాణించారు. ఓపెనర్లు మస్టర్డ్ (0), ఇయాన్ బెల్ నిరాశపరిచనప్పటికి మోర్గాన్, అంబ్రోస్ కీలక ఇన్నింగ్స్‌తో ఇంగ్లీష్ జట్టును అదుకున్నారు. ఆఖరిలో ట్రిమ్‌లెట్ (4 బంతుల్లో 19 పరుగులు) హ్యాట్రిక్ సిక్స్‌లు బాది జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ప్రోటీస్ బౌలర్లలో ఫిలాండర్, హెన్రీ డేవిడ్స్, సబాలాల, కుర్గర్ తలా వికెట్ సాధించారు. ఇక 158 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 18.1 ఓవర్లలో చేధించింది. సఫారీల కెప్టెన్ హషీమ్ ఆమ్లా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊతికారేశాడు. కేవలం 55 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్సర్‌తో 82 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు, పీటర్సన్ (56) హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్టువర్ట్ మీకర్ రెండు, ర్యాన్ సైడ్‌బాటమ్ ఓ వికెట్ సాధించారు. సౌతాఫ్రికా జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగవ స్థానంలో ఉంది.

మహిళల ప్రీమియర్ లీగ్‌లో.. గుజరాత్ జెయింట్స్ విక్టరీ

81 పరుగుల తేడాతో యుపి వారియర్స్ ఓటమి

న్యూఢిల్లీ: ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జెయింట్స్ కీలక విజయాన్ని అందుకుంది. దీంతో గుజరాత్ ప్లే ఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. లక్నో వేదికగా యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 81 పరుగుల తేడాతో జెయింట్స్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన యూపీ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. బెత్ మూనీ యూపీ బౌలర్లను భయాందోళనకు గురిచేసింది. ముందుగా గుజరాత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు సాధించింది. ఓపెనర్ బెత్ మూనీ (59 బంతుల్లో 96 నాటౌట్; 17 ఫోర్లు) త్రుటిలో సెంచరీ అవకాశం కోల్పోగా, హర్లీన్ డియోల్ (32 బంతుల్లో 45; 6 ఫోర్లు) రాణించింది. అనంతరం వారియర్స్ 17.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. షినెల్ హెన్రీ (14 బంతుల్లో 28; 3 ఫోర్లు, 2 సిక్సు),

గ్రేస్ హారిస్ (30 బంతుల్లో 25; 3 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు. గుజరాత్ బౌలర్లలో కాశ్వీ, తనూజ చెరో 3 వికెట్లు తీశారు. వాజ్పేయి ఇకానా స్టేడియంలో ఇదే తొలి డబ్ల్యూపీఎల్ మ్యాచ్ కాగా సొంత మైదానంలో యూపీ చిత్తుగా ఓడింది. తొలి ఓవర్లోనే హేమలత (2) వికెట్ కోల్పోయినా మూనీ, హర్లీన్ రెండో వికెట్‌కు68 బంతుల్లోనే101 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. యూపీ బౌలర్లంతా సమష్టిగా విఫలం కాగా, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడే అవకాశం దక్కించుకున్న హైదరాబాదీ లెఫ్టార్మ్ స్పిన్నర్ గౌహర్ సుల్తానాకు ఒక్క ఓవర్ కూడా వేసే అవకాశం రాలేదు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రెండు వికెట్లు తీసి డాటిన్ దెబ్బ కొట్టగా, పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 4 వికెట్ల నష్టానికి 29 పరుగులకు చేరింది. ఆ తర్వాత ఏ దశలోనూ యూపీ కోలుకోలేకపోయింది. కాగా రెండు రోజుల విశ్రాంతి అనంతరం ఈ నెల 6వ తేదీన జరిగే మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో యూపీ వారియర్స్ తలపడనుంది.

ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కో రన్‌కు రూ.3 లక్షలు రాబడి

మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్‌గా ఉల్‌హాక్

రోహిత్, కోహ్లీ రూ.వేలకే పరిమితం

న్యూఢిల్లీ: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఊహించని ట్విస్టులు, అదిరిపోయే పర్ఫామెన్స్‌లతో క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ ఇస్తోంది. ఈ టోర్నీలో మరిన్ని విషయాలు హాట్‌టాపిక్‌గా మారుతున్నాయి. వాటిలో అత్యంత ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే, మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్ అని చెప్పవచ్చు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ కాకుండా మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్‌గా పాకిస్థాన్ క్రికెటర్ ఇమామ్ ఉల్‌హక్ రికార్డు సృష్టించాడు. అతని ఒక్కో రన్ సంపాదన అక్షరాలా రూ.3 లక్షలు. ఒక్క మ్యాచ్ ఆడినా, టాప్ ప్లేయర్లందరినీ దాటేసి మరీ సంపాదించడం విశేషం. కాస్ట్ పర్ రన్ చార్ట్‌లో టాప్‌లో ఉన్నాడు. ఒక్కో పరుగుకు రూ.3 లక్షలు సంపాదిస్తున్నాడు. గాయపడిన ఫఖర్ జమాన్ స్థానంలో జట్టులోకి వచ్చాడు, కానీ ఇండియాపై కేవలం 10 పరుగులే చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆ ఒక్క మ్యాచ్‌కే అతనికి రూ.30 లక్షలు చెల్లించింది. దాంతో టోర్నీలోనే మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ ప్లేయర్ పర్ రన్‌గా నిలిచాడు. ఇక పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ రెండు మ్యాచ్‌ల్లో 87 రన్స్ చేశాడు. అతని ఒక్కో పరుగు సంపాదన రూ.1 లక్షకు పైనే ఉంది. పాక్ క్రికెట్ బోర్డు కాంట్రాక్ట్ ప్రకారం వన్డేలకు అతనికి 45 లక్షల పాకిస్తానీ రూపాయలు (పీకేఆర్) అందుతుంది. దాంతో పాకిస్థాన్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే క్రికెటర్లలో ఒకడిగా ఉన్నాడు. కాగా ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్కో పరుగుకు రూ.19,672 సంపాదించాడు. సెమీ ఫైనల్స్ కాకుండా రెండు మ్యాచ్‌ల్లో మొత్తం 61 రన్స్ చేశాడు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక్కో వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు ఫీజు ఇస్తుంది. దాంతో టోర్నీలో ఇప్పటివరకు మంగళవారం జరిగిన మ్యాచ్‌తో సహా అతని మొత్తం సంపాదన రూ.18 లక్షలు. అయితే తొడ కండరాల గాయం కారణంగా రోహిత్ న్యూజిలాండ్‌తో జరిగే తర్వాతి మ్యాచ్‌కు దూరం కావచ్చు అని రిపోర్ట్స్ చెప్తున్నాయి. అలాగే విరాట్ కోహ్లీ ఇండియా టాప్ పర్ఫార్మర్స్‌లో ఒకడు. రెండు మ్యాచ్‌ల్లో 122 రన్స్ చేశాడు. కానీ అతని ఒక్కో పరుగు సంపాదన రూ. 9,806 మాత్రమే. ఇది ఇమామ్ ఉల్ హక్‌తో పోలిస్తే చాలా తక్కువ. రోహిత్ లాగే కోహ్లీ కూడా ఒక్కో మ్యాచ్‌కు రూ.6 లక్షలు సంపాదిస్తాడు. దాంతో టోర్నీలో అతని మొత్తం సంపాదన రూ.12 లక్షలు. మంగళవారం జరిగిన మ్యాచ్‌తో రూ.18 లక్షలకు చేరింది

కెరీర్ బెస్ట్ ర్యాంకర్లుగా రిత్విక్, యూకీ

న్యూఢిల్లీ: అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) డబుల్స్ ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్ ప్లేయర్, భారత డేవిస్ కప్ జట్టు సభ్యుడు బొల్లిపల్లి రిత్విక్ తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో 24 ఏళ్ల రిత్విక్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 65వ

ర్యాంక్‌కు చేరుకున్నాడు. సాంటియాగోలో జరిగిన చిలీ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో కొలంబియాకు చెందిన నికోలస్ బరియెంతోస్‌తో కలిసి ఆడిన రిత్విక్ డబుల్స్ టైటిల్ గెలిచాడు. దాంతో అతని ర్యాంక్ మెరుగైంది. మరోవైపు భారత్‌కే చెందిన యూకీ బాంబ్రీకూడా తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకున్నాడు. అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)తో కలిసి దుబాయ్ ఓపెన్ ఏటీపీ-500 టోర్నీలో యూకీ డబుల్స్ టైటిల్ గెలిచాడు. ఫలితంగా తాజా ర్యాంకింగ్స్‌లో యూకీ ఐదు స్థానాలు పురోగతి సాధించి 39వ ర్యాంక్లో నిలిచాడు. అలాగే భారత దిగ్గజం రోహన్ బోపన్న ఒక స్థానం మెరుగు పర్చుకొని 21వ ర్యాంక్‌లో ఉన్నాడు. మెక్సికోలో జరిగిన అకాపుల్కో ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో సెమీఫైనల్ చేరుకున్న భారత ప్లేయర్ శ్రీరామ్ బాలాజీ మరోసారికెరీర్ బెస్ట్ 61వ స్థానానికిచేరుకున్నాడు. భారత ఇతర ప్లేయర్లు అర్జున్ ఖడే87వ స్థానంలో, జీవన్ నెడుంజెళియన్ 93వ స్థానంలో ఉన్నారు.

సెబి మాజీ చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నిలుపుదల

ముంబై, మార్చి 4: సెబి మాజీ చీఫ్ మాధవి పురి బచ్‌కు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ప్రత్యేక న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులపై మాధవి పురి బచ్‌తో పాటు మరో అయిదుగురు ఉన్నతాధికారులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. నాలుగు వారాల పాటు కింది కోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తూ తాజాగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 'పూర్తి స్థాయి పరిశీలన లేకుండా కింది కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇరు వర్గాల వాదనలు పరిశీలించిన తర్వాత వాటిని నిలిపి వేస్తున్నాం' అని ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కంపెనీలను లిస్ట్ చేయడంలో పెద్ద ఎత్తున ఆర్థిక మోసం, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకుచెందిన జర్నలిస్ట్ సపన్ శ్రీవాస్తవ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రత్యేక న్యాయ మూర్తి ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. మాధవి పురి బచ్‌తో సహా ఐదుగురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా మాధవి పురి బచ్‌లు పలు వివాదాల్లో చిక్కుకున్నారు. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధవి పెట్టుబడులు పెట్టారని గతేడాది ఆగస్టులో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన విషయం విదితమే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. ఇందులో తన భర్త ధావల్

బచ్‌కు కూడా పెట్టుబడులు ఉన్నాయని పేర్కొనడం చర్చకు దారి తీసింది. అవన్నీ తప్పుడు ఆరోపణలే అంటూ బచ్ దంపతులు వివరణ ఇచ్చిన విషయం విదితమే.

మస్క్‌కు హెవీ లాస్..రూ.7లక్షల కోట్లు నష్టం

వాషింగ్టన్, మార్చి 4: చైనా ఎఐ స్టార్టప్ డీప్ సీక్ కారణంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఒక్క నెలలో తన సంపదలో ఏకంగా 90 బిలియన్ డాలర్లను కోల్పోయారు. టెక్ దిగ్గజాలకు 94 బిలియన్ డాలర్లు అంటే రూ.7.8లక్షల కోట్లు నష్టం కలిగించింది. చైనాకు చెందిన ఎఐ స్టార్టప్ డీప్‌సీక్ వేగంగా అభివృద్ధి చెందడం వల్ల టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్, ఎన్విడియా సిఇఒ జెన్సెన్ హువాంగ్, మెటా సిఇఒ

మార్క్ జుకర్‌బర్గ్ వంటి టెక్ ప్రపంచంలోని ప్రముఖులు భారీగా సంపదను కోల్పోయారు. డీప్ సీక్ ఊహించని విజయం టెక్ పరిశ్రమను దెబ్బతీయడమే కాకుండా ఈ ప్రభావవంతమైన టెక్ నాయకుల నికర విలువ నుంచి బిలియన్ల డాలర్లు అదృశ్యం కావడానికి దారితీసింది. ఫార్చ్యూన్ నివేదిక ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద ఈ సంవత్సరం 90 బిలియన్ డాలర్లు అంటే రూ.7.46 లక్షల కోట్లు తగ్గింది. ఫిబ్రవరి ప్రారంభంలో బ్లూమ్‌బెర్గ్ మస్క్ నికర విలువ దాదాపు యుఎస్‌డి 433 బిలియన్లు అంటే దాదాపు రూ.35.9 లక్షల కోట్లుగా అంచనావేసింది. కానీ నెలాఖరు నాటికి, అతని సంపద యుఎస్‌డి 349 బిలియన్లకు పడిపోయింది. ఈ నాటకీయ క్షీణత డీప్ సీక్ బ్రేక్‌అవుట్ ద్వారా దెబ్బతిన్న టెక్ బిలియనీర్ల జాబితాలో అతన్ని అగ్రస్థానంలో నిలిపింది. ఎన్విడియా సిఇఒ జెన్సెన్ హువాంగ్, మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ కూడా గణనీయమైన నష్టాలను చవిచూశారు. హువాంగ్ నికర విలువ 20 బిలియన్ డాలర్లు తగ్గగా, జుకర్ బర్గ్ నికర విలువ 11 బిలియన్ డాలర్లు తగ్గింది. ఫిబ్రవరి ప్రారంభంలో జుకర్ బర్గ్ సంపద 243 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. కానీ నెలాఖరు నాటికి అది 232 బిలియన్ డాలర్లకు తగ్గింది. డీప్‌సీక్ ప్రభావం ప్రముఖ ఎఐ చిప్ తయారీ సంస్థ అయిన ఎన్విడియాపై తీవ్రంగా పడింది. ఈ చైనీస్ స్టార్టప్ విజయం ఎన్విడియా షేర్లలో గణనీయమైన అమ్మకాలకు దారితీసింది. దీని వల్ల కంపెనీ మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లు పడిపోయింది. ఇది అమెరికా స్టాక్ మార్కెట్ల చరిత్రలో అతిపెద్ద పతనాలలో ఒకటి అని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది.

మెగా ఐపిఒకు టాటా గ్రూప్ రెడీ!

ముంబై, మార్చి 4: దేశంలో మరో పెద్ద ఐపిఒ సిద్ధమవుతోంది. టాటా గ్రూప్‌నకు చెందిన టాటా కేపిటల్ పబ్లిక్ ఇష్యూ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఇటీవల ఐపిఒ కోసం బోర్డు నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో కంపెనీ మార్కెట్ విలువ 11 బిలియన్ డాలర్లుగా లెక్క గట్టింది. టాటా కేపిటల్ పబ్లిక్ ఇష్యూ ద్వారా దాదాపు 2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ కథనాలు వస్తున్నాయి. ఐపిఒలో భాగంగా 23 కోట్ల తాజా షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మరికొన్ని షేర్లు జారీ చేయనుంది. ఐపిఒకు సంబంధించిన పూర్తి వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న నేపథ్యంలో త్వరలోనే పూర్తి వివరాల్ని ప్రకటించే అవకాశం ఉంది.

టాటా టెక్నాలజీస్ బంపర్ లిస్టింగ్ తర్వాత ఈగ్రూప్ నుంచి రానున్న మరో అతిపెద్ద ఐపిఒ కావడంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. టాటా కేపిటల్‌ను నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థగా రిజర్వ్ బ్యాంకు

ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం, ఎన్‌బిఎఫ్‌సిలుగా ఉన్న సంస్థ షేర్లు మూడేళ్లలోపు లిస్ట్ చేయడం తప్పనిసరి. అంటే 2025 సెప్టెంబరులోపు కంపెనీ షేర్లు మార్కెట్లో లిస్ట్ కావాల్సి ఉంది. దీంతో టాటా కేపిటల్ సంస్థ, ఐపిఒకు సన్నాహాలు మొదలుపెట్టింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి 2023లో టాటా టెక్నాలజీస్ ఐపిఒకు వచ్చింది. తర్వాత ఆ గ్రూప్ నుంచి వస్తున్న మరో సంస్థ ఇదే.

ఎఐండి, సిస్కో, నోకియాతో జియో టైఅప్

ముంబై, మార్చి 4: రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ జియో ప్లాట్‌ఫామ్ కోసం ప్రముఖ టెక్ కంపెనీలైన ఎఎండి, సిస్కో, నోకియాతో జట్టు కట్టింది. నెట్‌వర్క్ సెక్యూరిటీని, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు టెక్నాలజీ ఖర్చును తగ్గించేందుకు టెలికం ఎఐ ప్లాట్‌ఫామ్ ను రూపొందించేందుకు భాగస్వామ్యం కుదుర్చుకుంది. బార్సిలోనా వేదికగా జరుగుతున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ వేదికగా ఈ ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఆయా సంస్థల సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. నెట్‌వర్క్ ఆపరేషన్స్‌లోని ప్రతీ విభాగంలోనూ ఎఐ, ఆటోమేషన్‌ను జోడించడం ఈ ఎఐ ప్లాట్‌ఫామ్ ముఖ్య ఉద్దేశమని రిలయన్స్ పేర్కొంది. ఓపెన్ టెలికం ఎఐ ప్లాట్‌ఫామ్ ను రూపొందించడం వల్ల యుజర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగవుతుందని, డిజిటల్ ఎకోసిస్టమ్‌లో కొత్త రెవెన్యూ అవకాశాలు అందిపుచ్చుకోవడం సాధ్యమవుతుందని రిలయన్స్ జియో సిఇఒ మాథ్యూ వూమెన్ తెలిపారు. ఎఐ ప్లాట్‌ఫామ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

వాణిజ్యం

ముంబై, మార్చి 4: అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతి కూల సంకేతాల మధ్య స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటున్నాయి. దీంతో ఇన్వెస్టర్లలో భయందోళనలు నెలకొన్నాయి. మరోవైపు మార్కెట్ ట్రెండ్‌పై నిపుణులు తమ అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడిస్తున్నారు. అనేక చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో నిఫ్టీని బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్‌తో పోల్చారు ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సిఇఒ, ఎండీ రాధికా గుప్తా. 'అబ్ ఇండియా కరేగా గ్రో' పేరిట తాజాగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఇన్వెస్టర్లకు కొన్ని సూచనలు చేశారు. నిఫ్టీ బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్ లాంటిది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తిరిగి పుంజుకుంటుంది. ఎదురుదెబ్బలు తిని కోలుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి' అని రాధికాగుప్తా అన్నారు. మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనైన సమయంలో ఇన్వెస్టర్లు ఓపికగా ఉండాలని సూచించారు. మార్కెట్ క్రాష్‌లకు భయపడకుండా, దాన్ని పెట్టుబడి అవకాశాలుగా చూడాలన్నారు. దీర్ఘకాల వృద్ధికి అవకాశాలుగా మార్చుకొని పోర్ట్‌ఫోలియోనా సర్దుబాటు చేసుకోవాలన్నారు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్)లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్తా అన్నారు. సిప్‌లు ఆపొద్దని, వాటిని వాయిదా వేయడం దీర్ఘకాలిక సంపద వృద్ధిని దెబ్బతీస్తుందన్నారు. పెట్టుబడిలో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాలని రాధికా అన్నారు. దీర్ఘకాలిక సంపదను పెంచుకోవడానికి బంగారం ఇటిఎఫ్‌లు, బాండ్లు, డిజిటల్ బంగారం లాంటి ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టాలని ఆమె ప్రోత్సహించారు. గతేడాది సెప్టెంబరులో 85,478.25 వద్ద గరిష్ట స్థాయికి చేరుకున్న సెన్సెక్స్, ఇప్పటివరకు దాదాపు 12 శాతంపైగా కుంగింది. సెప్టెంబరులో గరిష్ట స్థాయికి

షారుక్ ఖాన్ లాంటిదే నిఫ్టీ..రాధికా గుప్తా

చేరినప్పటి నుంచి నిఫ్టీ గత 29 సంవత్సరాల్లో అత్యధిక నష్టాలను నమోదు చేసింది. దాదాపు రూ.90 లక్షల కోట్ల పెట్టుబడిదారుల సంపద తుడిచిపెట్టుకుపోయింది. విదేశీ పెట్టుబడిదారులు క్రమంగా తమ నిధుల్ని మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లడం, డొనాల్డ్ ట్రంప్‌సుంకాలపై తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రపంచ ఆర్థిక ఆందోళనలు వంటి అంశాలు స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయి.

ఈక్విటీలకు నష్టాల ఊగిసలాట

ముంబై, మార్చి 4: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాల నేపథ్యంలో మనమార్కెట్లూ అదేధోరణిలో కదలాడాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 73వేల దిగువకు చేరింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ మాత్రం స్వల్పంగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 96 పాయింట్లు నష్టపోయి 72,989.93 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 36.65 పాయింట్ల నష్టంతో 22,082.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 5 పైసలు మేర బలపడి రూ.87.27 గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, భారతీఎయిర్ టెల్ వంటి షేర్లు నష్టపోయాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జొమాటో, టిసిఎస్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70.58 డాలర్ల వద్ద ట్రేడయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.